28 . 2. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శనివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 263 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## లొంగిన మావోయిస్టులకు అండ

- రివార్డులు త్వరగా అందచేస్తాం
- లొంగిన నేతలతో సిఎం రేవంత్ భేటీ

**హైదారాబాద్,ఫిబ్రవరి27 వెలుతురు:**
మావోయిస్టుల అగ్రనేతలతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ క్రమంలో

## దోమల నివారణ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి

- కేటాయించిన స్థలంలోనే చెత్త వేసేలా అవగాహన
- అవసరమైతే కిచన్‌లలో సిసి కెమెరాల ఏర్పాటుతో పరిశీలన
- మున్సిపల్ శాఖపై సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు

### హోటల్స్‌లో ఫుడ్ సేఫ్టీకి ప్రత్యేక చర్యలు

**హైదారాబాద్,ఫిబ్రవరి27( వెలుతురు):**
శానిటేషన్, దోమల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు దిశానిర్దేశంచేశారు. మున్సిపల్ అధికారులు మార్క్ చేసిన చోటనే చెత్త వేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేసేందుకు అవసరమైతే



## సౌందర్ రాజన్ మృతికి సిఎం రేవంత్ సంతాపం

- సంతాపం ప్రకటించిన మాజీ సిఎం జగన్





**హైదారాబాద్,ఫిబ్రవరి27 వెలుతురు:**
ప్రముఖ పుణ్యక్షేత్రం చిలుకూరు శ్రీ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సౌందర రాజన్ మరణించారన్న వార్త తెలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం



## మోడీ, అమిత్ షాల కుట్రకు బలయ్యా

- కన్నీరు పెట్టుకున్న కేజ్రీవాల్, • నేను నిర్దోషినని కోర్టు నిరూపించింది
- నన్ను దొంగగా చిత్రీకరించి ప్రచారం చేశారు, • కోర్టు తీర్పుతో ఉద్వేగానికి లోనైన కేజ్రీవాల్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి27 వెలుతురు:**
ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న తనను ఆరు నెలలపాటు జైల్లో పెట్టారు. ఇదంతా మోడీ అమిత్ షాల కుట్ర అని, కోర్టు తీర్పు అనంతరం కేజీవ్రాల్ మీడియాతో మాట్లాడుతూ.. కన్నీరు పెట్టుకున్నారు. రాజకీయంగా తనను దెబ్బతీయడంతో పాటు

## బిఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు అబద్ధం




- జీఐ ఆన్ వీల్స్.. టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం
- బస్సులపై జీఐ వారసత్వ ప్రదర్శన
- జీఐ హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులు
- జెండా ఊపి ప్రారంభించిన గవర్నర్ , మంత్రి పొన్నం

**హైదరాబాద్,ఫిబ్రవరి27 వెలుతురు:**
దేశంలోనే తొలిసారిగా 'జీఐ ఆన్ వీల్స్' కార్యక్రమాన్ని శుక్రవారం హైదరాబాద్‌లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ వద్ద తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , టీజీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ / మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి , హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి పాల్గొన్నారు.సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, జీఐ గుర్తింపు పొందిన కళారూపాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, వాటిని ప్రాచుర్యంలోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. తెలంగాణ యువ రాష్ట్రంగా సాంస్కృతిక గుర్తింపును బలోపేతం చేసుకోవడం అవసరమని తెలిపారు. సంస్కృతి సమాజానికి ఆత్మస్వరూపమని, సాంస్కృతిక అవగాహన లేకుండా సమాజం అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. ఈ తరహా కార్యక్రమాలు యువతలో సంప్రదాయ కళలపై ఆసక్తిని పెంచుతాయని, కళాకారులకు గౌరవాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం గవర్నర్ గారి దూరదృష్టి ఫలితమని తెలిపారు. జీఐ ఉత్పత్తుల ప్రాచుర్యం, మార్కెటింగ్ మరియు విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని



## న్యాయవ్యవస్థపై పెట్టుకున్న నమ్మకం నిలబడింది

- కడిగిన ముత్యంలా బయటకు వస్తానని ఆనాడే చెప్పా
- కష్టకాలంలో అండగా నిలిచి వారిందరికీ కృతజ్ఞతలు
- ఢిల్లీ కోర్టు తీర్పుపై కవిత హర్షం



**హైదరాబాద్, ఫిబ్రవరి27 వెలుతురు:**
న్యాయవ్యవస్థపై తాను పెట్టుకున్న నమ్మకం నిలబడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత అన్నారు. తను నిందితురాలిగా ఉన్న దిల్లీ మద్యం కేసును కోర్టు కొట్టివేసిన నేపథ్యంలో హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. నేను కడిగిన ముత్యంలా బయటికి వస్తానని తెలంగాణ ప్రజలకు మొదట్నుంచి చెబుతున్నాను. అలాగే వచ్చాను. ఇది కేవలం రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని ఎన్నోసార్లు చెప్పాను. అదే నిజమైంది. దీంతో నేను, నా కుటుంబం కొన్ని నెలలపాటు క్షోభ అనుభవించాం. విపక్షాలను



## దోమల నివారణ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి

- గ్రామాల అభివృద్ధి కోసం కృషి
- 72 ఏళ్లలో లేని అభివృద్ధిని రెండేళ్లకే సాధించాం
- గతంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా నిధులు తెచ్చా
- విద్యుత్ సబ్‌స్టేషన్ శంకుస్థాపనలో మంత్రి వాకిటి

## రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా..నడిగడ్డ బిఆర్ఎస్ వెనకే



- పాలమూరులో గెలిచిన కౌన్సిలర్లకు సన్మానం
- రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందన్న కెటిఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి27 వెలుతురు:**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డలో మాత్రం ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్ పైనే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం వ్యాపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లకు తెలంగాణ భవన్‌లో సన్మానించారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. ఆలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు అందించిన మద్దతు విశేషమని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన

## 12వ రోజుకు చేరుకున్న ఎపి అసెంబ్లీ సమావేశాలు

- వాట్సాప్ ద్వారా 943 రకాల సేవలు అందిస్తున్నాం
- యూనివర్సిటీలను భ్రష్టు పట్టించిన గత ప్రభుత్వం
- ప్రశ్నోత్తరాల సమయంలో సభలో లోకేశ్ వెల్లడి




**అమరావతి,ఫిబ్రవరి27 వెలుతురు:**
ఏపీ అసెంబ్లీ సమావేశాలు 12వ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం ప్రశ్నోత్తరాలతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు సభ కార్యకలాపాలను ప్రారంభించారు. ప్రస్తుతం 943 రకాల సేవలను వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు. ఇప్పటి వరకు కోటి 40 లక్షల మంది ప్రజలు ఈ సేవలను పొందారని వివరించారుఏపీ శాసనసభలో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలపై

## అగ్రిటెక్ ద్వారా వ్యవసాయాభివృద్ధి

- సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహం
- డిమాండ్ ఉన్న పంటలపై రైతులకు అవగాహన
- ఉద్యానపంటలతో రాయలసీమకు ఆదాయాభివృద్ధి
- గత ఐదేళ్ల వైకాపా పాలనలో వ్యవసాయరంగం నష్టం
- వ్యవసాయ బడ్జెట్‌పై చర్చలో సిఎం చంద్రబాబు

**అమరావతి,ఫిబ్రవరి27 వెలుతురు:**
జగన్ హయాంలో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవర ఆరోపణలు చేశారు. వ్యవసాయంలో జాతీయ జీడీపీలో ఏపీకి పదిశాతం వాటా ఉందని ప్రస్తావించారు. శుక్రవారం వ్యవసాయ రంగం బడ్జెట్‌పై



అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడారు. పంచసూత్రాలు, అగ్రిటెక్ ద్వారా వ్యవసాయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని తెలిపారు. డిమాండ్ ఉన్న పంటలను పండించేలా రైతులకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. ఉద్యాన పంటల్లో రాయలసీమను ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాయలసీమలో ఉద్యానపంటల దిగుబడుల్ని నాలుగు వందల మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి వెయ్యి మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచుతామన్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంచసూత్రాల ద్వారా వ్యవసాయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నామని,



## ఎపి కొత్త సిఎస్‌గా సాయిప్రసాద్

- నేడు బాధ్యతలు స్వీకరించనున్నట్లు వెల్లడి

**అమరావతి,ఫిబ్రవరి27 వెలుతురు:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి జి.సాయి ప్రసాద్ పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్ పదవీ కాలం ఫిబ్రవరి 28తో ముగియనుంది. ఆయన స్థానంలో సాయి

వెలుతురు

## దోమల నివారణ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి

టెక్నాలజీని ఉపయోగించాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో ఉన్న అన్ని స్ట్రీట్‌లైట్స్‌కు ప్రత్యేక నెంబర్ ఇచ్చి డ్యాష్ బోర్డుకు కనెక్ట్ చేయాలని సూచించారు. టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగర పరిధిలో ఫుడ్ సేఫ్టీకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. హోటల్స్‌లోని కిచెన్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని దిశానిర్దేశం చేశారు. తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. హోటల్స్‌కి రేటింగ్, సర్టిఫికేట్ ఇచ్చే విధానాన్ని పరిశీలించాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ విషయంలో అడ్వాన్స్‌డ్ ఎక్విప్‌మెంట్ వినియోగించాలని మార్గనిర్దేశం చేశారు. నగరంలోని సిగ్నల్ జంక్షన్స్, సర్కిల్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేసి వర్షపు నీటిని ఒడిసి పట్టాలని సూచించారు. ఇందుకు ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలిని సీఎం రేవంత్‌రెడ్డిసూచన చేశారు. టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. హోటల్స్ లోని కిచెన్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించాలి తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలన్నారు.

## ఎపి కొత్త సిఎస్‌గా సాయిప్రసాద్

ప్రసాద్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఇప్పటికే అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం ఉదయం ఆయన ఏపీ సచివాలయంలో నూతన సీఎస్‌గా పదవీ బాధ్యతలు చేపడతారు. 1991 ఐఏఎస్ బ్యాచ్ ఏపీ క్యాడర్‌కు చెందిన జి.సాయి ప్రసాద్ ఎంటెక్ పూర్తిచేశారు. 1991 ఐఏఎస్‌కు ఎంపికై 1992 నుంచి 1993 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వరంగల్ అసిస్టెంట్ కలెక్టర్‌గా పనిచేశారు. అనంతరం 1993 నుంచి 1995 వరకు పాడేరు అసిస్టెంట్ కలెక్టర్‌గా పనిచేశారు. 1995 నుంచి 1997 వరకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా విధులు నిర్వహించారు. 1997 నుంచి 1998 వరకు కడప జాయింట్ కలెక్టర్‌గా పనిచేశారు. 2000 నుంచి 2003 వరకూ కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా పనిచేశారు. 2010 నుంచి 2011 వరకు ఏపీ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్‌గా విధులు నిర్వహించారు. 2024 జూన్ నుంచి 2025 జనవరి వరకు జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న సాయి ప్రసాద్ శనివారం నూతన సీఎస్‌గా పదవీ బాధ్యతలు చేపట్టబోతున్నారు.

## లొంగిన మావోయిస్టులకు అండ

మావోయిస్టుల లొంగుబాటు పాలసీపై సీఎం చర్చించారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరిని పలకరించారాయన. మావోయిస్టుల పునరావాసంపై హామీ ఇచ్చారు. లొంగిపోయిన మావో నేతలపై ఉన్న రివార్డును వెంటనే అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అనుమతిస్తే జైల్లో ఉన్న మావోయిస్టులను కలుస్తామని మావోయిస్టు నేతలు పేర్కొన్నారు. అలాగే , లొంగిపోయిన మావోయిస్టుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. లొంగిపోవ టానికి చొరవ చూపిన ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌కి మావోయిస్ట్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. చట్టప్రకారం పునరావాసం, రక్షణ పరమైన సహకారం తమ ప్రభుత్వం అందిస్తుందని భరోసా కల్పించారు. మావోయిస్టుల లొంగుబాటుపై తెలంగాణ అసెంబ్లీలో ప్రకటన చేస్తానని తెలిపారు. మావోయిస్టులతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు బాగున్నాయని మావోయిస్టులు అన్నారు. ఈ ప్రభుత్వ లొంగుబాటు పాలసీ బాగుందని సీఎంకు మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ తెలిపారు. తమ భవిష్యత్ ప్రణాళికలపై సీఎం రేవంత్‌రెడ్డికి మావోయిస్టు అగ్రనాయకులు వివరించారు.

## సౌందర్ రాజన్ మృతికి సిఎం రేవంత్ సంతాపం

అధ్యాపకుడిగా, రిజిస్ట్రార్‌గా ఎంతో మంచి పేరు గడించిన సౌందర రాజన్ ఆధ్యాత్మిక చైతన్యం విస్తరింపజేయడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. చిలుకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. సౌందర రాజన్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని భగవంతుడిని ప్రార్థించారు. సౌందర రాజన్ మృతిపట్ల ముఖ్యమంత్రి వారి కుటుంబానికి, శ్రేయోభిలాషులకు సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. చిలుకూరు ఆలయ ప్రధాన అర్చకులు సౌందరరాజన్ మృతిపై మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. దశాబ్దాలపాటు చిలుకూరు బాలాజీ స్వామి సేవలో అంకితభావంతో పనిచేశారని తెలిపారు. గొప్ప అధ్యాత్మికవేత్తగా గుర్తింపు పొందారని వివరించారు. ఆయన మరణం ఆధ్యాత్మిక రంగానికి తీరనిలోటని తెలిపారు.

## 12వ రోజుకు చేరుకున్న ఎపి అసెంబ్లీ సమావేశాలు

ఎమ్మెల్యే వాల్మీకి పార్థసారథి అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు. . వాట్సాప్ గవర్నెన్స్‌కు కృత్రిమ మేధస్సును జోడించి యూజర్ ఫ్రెండ్లీగా మార్చామని చెప్పారు. ఉన్న సౌకర్యాలను ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగించుకునేలా చేశామని తెలిపారు. ఈ వ్యవస్థను మరింత ఆధునీకరించాలని ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు. వేగంగా స్పందించడం, రసీదులు తక్షణమే అందించడం వంటి అంశాలపై దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. సభ్యులు క్షేత్రస్థాయి పరిస్థితులపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలన్నారు. మనమిత్ర 2.0ను త్వరలో ప్రారంభించాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని మంత్రి లోకేశ్ సభలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆంధ్రా విశ్వవిద్యాలయం వసతి గృహాల్లో రోజువారీ వేతనాలు, ఎన్ఎంఆర్ ఉద్యోగుల వేతనాలపై ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రశ్నలేవనెత్తారు. వైసీపీ హయాంలో ఉద్యోగుల కేటగిరి మారుస్తామని చెప్పి మోసం చేశారని తెలిపారు. చిన్నస్థాయి ఉద్యోగులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే సభలో కోరారు. మరో ఎమ్మెల్యే వంశీ కృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో ఆంధ్రా యూనివర్సిటీని అప్పటి వీసీ ప్రసాద్ రెడ్డి.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా మార్చారని, యూనివర్సిటీని భ్రష్టు పట్టించారని ఆరోపించారు. దీనిపై మంత్రి లోకేశ్ సమాధానం ఇస్తూ.. వైసీపీ హయాంలో ఆంధ్రా విశ్వవిద్యాలయం దేశ స్థాయి ర్యాంకింగ్స్‌లో 72వ స్థానానికి పడిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టాప్ 10 స్థాయికి తీసుకొచ్చామని చెప్పారు. యూనివర్సిటీ వందేళ్ల వేడుకలను ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వైసీపీ పాలనలో రాష్ట్ర విశ్వవిద్యాలయాలన్నింటినీ భ్రష్టు పట్టించారని మంత్రి ఆరోపించారు. యూనివర్సిటీలలో అన్ని రకాల ఉద్యోగులపై ఆడిట్ జరుగుతోందని లోకేశ్ వెల్లడించారు. ఆడిట్ పూర్తి చేసిన తర్వాత పదోన్నతులు, నియామకాలు, పర్మినెంట్ చేయడంపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. మాజీ వీసీ ప్రసాద్ రెడ్డి అక్రమాలపై విజిలెన్స్ విచారణ ముమ్మరం చేస్తామని మంత్రి లోకేశ్ తెలియజేశారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా..నడిగడ్డ బిఆర్ఎస్ వెనకే

నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాగర్‌కర్నూల్‌లో రెండు నెలల పాప మరణ ఘటన, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ వంటి ఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఖమ్మం వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు ప్రజలను రోడ్డున పడేసిన దారుణ చర్యలని ఆక్షేపించారు. కేసీఆర్ నాయకత్వంలో గతంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెడ్లలా ముందుకు సాగాయని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అరాచకం జోడెడ్లుగా మారాయని విమర్శించారు. చెక్ డ్యామ్‌లు పేల్చడం, పల్లె ప్రకృతి వనాల్లో చెట్ల నరుకులు వంటి చర్యలు రాష్ట్రాన్ని వెనక్కి నెడుతున్నాయని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, రైతు బంధు, ఎరువుల సరఫరా వంటి అంశాల్లో రైతులను తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పుడు కాంగ్రెస్ నిజ స్వరూపం అర్థమైందన్నారు.ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామి రెడ్డి ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే నాయకుడని, ఎమ్మెల్యే విజయుడు కూడా అదే తత్వాన్ని కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు చేస్తుందని ముందుగానే హెచ్చరించిన కేటీఆర్, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోసారి కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# దోమల నివారణ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి

**మహబూబ్‌నగర్,ఫిబ్రవరి27( వెలుతురు):** మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలనీ వాడ్వాట్ గ్రామం, ఉట్కూర్ మండలం పులి మామిడి గ్రామాల్లో 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ల నిర్మాణం కోసం రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి భూమి పూజ చేశారు. అవమానాలు పడినందుకే రాజకీయాల్లో వచ్చానని, ఈ ప్రాంతం గురించి ఆలోచన చేసి ఉన్నతస్థాయిలో నిలిపేందుకు కృషి చేయాలన్నదే సంకల్పమని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల కోసం పనిచేసుకుంటూ, మక్తల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పాడుపడుతున్నానని అన్నారు.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా అనేక అభాండాలు నా మీద వేశారు.ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన మక్తల్ మున్సిపల్‌లో ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారు.ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం పనిచేస్తాను. 72 సంవత్సరాల్లు14 మంది ఎమ్మెల్యేలు మక్తల్ నియోజకవర్గానికి తెచ్చింది రూ.296 కోట్లు మాత్రమే. రెండేళ్లలో మాత్రం రూ. 1035 కోట్లు తెచ్చాను అని అన్నారు.ప్రశ్నించడం మంచిదే కానీ ప్రాంతం అభివృద్ధి కోసం పనిచేసేవాళ్లను అవమానించవద్దన్నారు. ఖచ్చితంగా మార్పు రావాలి. అందరికీ విద్య కావాలి, చదువు మాత్రమే అన్నింటికీ పరిష్కారం అని మంత్రి అన్నారు.మన తరాలు అభివృద్ధి తెలువకుండా బతికిన్నాయి.మనకన్నా వెనుకబడిన నియోజకవర్గాలు అభివృద్ధిలో ముందుకు పరుగులు పెడుతున్నాయి. అడిగే అవకాశం ఉన్న అడగక పోవడంతో వెనుకబడిపోయాం.మన ముందు తరాలు బానిసలుగా కాకుండా, వారి భవిష్యత్ కోసం కృషిచేయాల్సిన బాధ్యత మనది అని మంత్రి అన్నారు.ఈ సబ్‌స్టేషన్ ఎప్పుడో పూర్తికావాలి..అభివృద్ధికి అడ్డుపడుతున్నవారిని దాటుకొని ముందుకుపోవాలి.

అభివృద్ధి చెందకుండా అడ్డుకున్నారు, అయినా ముందుకు పోతున్నాం.అనేక రకాలుగా అవమానాలకు గురిచేస్తున్నారు.ఎన్ని అవమానాలు చేసినా నేను భయపడను, బెదరను, అభివృద్ధి కోసమే పనిచేస్తా.చంపాలని కూడా ప్రయత్నం చేశారు..మరణాన్ని దేవుడు నిర్ణయిస్తేనే జరుగుతుంది.చావులకు భయపడను ఈ ప్రాంతం అనేక రంగాల్లో ఆర్థికంగా ఎదగలేని పరిస్థితి నుంచి అభివృద్ధి వైపు ఈ ప్రాంతాన్ని నడిపిస్తా.ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌లో అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తా.పులిమామిడి గ్రామ అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నా. ఈగ్రామ యువత భవిష్యత్ కోసం పనిచేస్తా-మంత్రి వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు.

# బిఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు అబద్ధం

పేర్కొన్నారు. ఈ చర్యల ద్వారా గ్రామీణ కళాకారులకు ఉపాధి అవకాశాలు పెరిగి, ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని చెప్పారు. టీజీఎస్‌ఆర్టీసీ ద్వారా ఈ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో అమలు చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పోచంపల్లి ఇక్కత్ వరంగల్ , వరంగల్ తివాచీలు (కార్పెట్లు), కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ, నారాయణపేట్ చీరలు, చెరియల్ స్క్రోల్ పెయింటింగ్స్, నిర్మల్ పెయింటింగ్స్ వంటి తెలంగాణకు చెందిన ఆరు ప్రముఖ జీఐ హస్తకళలను బస్సులపై ప్రత్యేకంగా ప్రతిష్టించారు. ఈ కళారూపాలు తెలంగాణ కళాకారుల నైపుణ్యానికి ప్రతీకలుగా నిలుస్తూ, ప్రజా రవాణా ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం పొందనున్నాయి. ప్రజా రవాణా వ్యవస్థను సృజనాత్మక వేదికగా మలచి, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రజలకు చేరవేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా చేపట్టటం జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. మేనేజింగ్ డైరెక్టర్ నాగి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే ఈ కార్యక్రమం గవర్నర్ గారి ఆలోచనల ఫలితమని తెలిపారు. బస్సులపై జీఐ కళారూపాలను ప్రదర్శించడం ద్వారా సంస్కృతిని ప్రజలకు చేరువ చేయడంతో పాటు కళాకారులకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యమని చెప్పారు.

బస్సులపై ప్రదర్శించిన డిజైన్లను జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థులు రూపొందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నగదు బహుమతులు మెమొంటోలు అందజేశారు. జీఐ గుర్తింపుల సాధనలో సేవలందించిన సుభజిత్ సహా ప్రత్యేకంగా సన్మానించారు. ఆరు జీఐ కళారూపాలకు చెందిన కళాకారులను కూడా ఘనంగా సత్కరించారు.తదనంతరం గవర్నర్ , మంత్రి , జిల్లా కలెక్టర్ టీజీఎస్‌ఆర్టీసీ అధికారులు కలిసి జీఐ హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ÷బిగోళిక సూచిక (జీఐ) అనేది ఒక ప్రాంతానికి ప్రత్యేకమైన ఉత్పత్తి లక్షణాలు, నైపుణ్యం, సంప్రదాయాన్ని ప్రతిబింబించే సమిష్టి మేధో సంపత్తి హక్కు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి 18 జీఐ గుర్తింపు పొందిన ఉత్పత్తులు ఉన్నాయి. జీఐ గుర్తింపు ద్వారా సంప్రదాయ కళలు, వారసత్వాన్ని సంరక్షించడం, నకిలీలను నివారించడం, కళాకారులకు గుర్తింపు కల్పించడం, వారి జీవనోపాధిని స్థిరంగా నిలుపుటకు దోహదపడుతుంది. కార్యక్రమంలో టీజీఎస్‌ఆర్టీసీ ఉన్నతాధికారులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు రాజశేఖర్ , శ్రీ ఖుస్రో షా ఖాన్, రీజినల్ మేనేజర్లు శ్రీలత , సుధ పరిమళ , జేఎన్ఏఎఫ్ఏయూ ప్రతినిధులు, కళాకారులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అగ్రిటెక్ ద్వారా వ్యవసాయాభివృద్ధి

కృత్రిమమేధ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని తెలిపారు. రైతు ఆత్మహత్యలు జరగకుండా.. చర్యలు చేపట్టామని ప్రకటించారు. ప్రకృతి సేద్యం వైపు 40 లక్షల మందిని మళ్లించాలనేది మా లక్ష్యం. ప్రస్తుతం ఉద్యాన పంటల కేంద్రంగా రాయలసీమ ఉంది. రాయలసీమలోని 20 లక్షల హెక్టార్ల ఉద్యానపంటల్ని 40లక్షల హెక్టార్లకు పెంచుతాం. దిగుబడులను వెయ్యి మిలియన్ టన్నులకు పెంచుతాం. రూ.30వేల కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టు ప్రారంభిస్తాం. మౌలిక వసతులకు రూ.70వేల కోట్లు ఖర్చు చేస్తాం. రూ.లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్ అభివృద్ధి చేస్తాం. భూగర్భ జలాలు పెంచి నీటి నిర్వహణ సమర్థంగా చేపట్టాలి. రైతులు కూడా ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకోవాలి. అందరికీ ఇళ్లు ఇవ్వాలనేదే ప్రభుత్వ ఆలోచన. ఈ ఏడాది ఉగాదికి ముందే 3 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు చేయిస్తాం. ఈ ఏడాది చివరినాటికి 10.6 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు చేయిస్తాం అన్నారు. వైకాపా హయాంలో జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోంది. హౌసింగ్‌లో అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవు. ఇళ్ల నిర్మాణాలకు కేంద్రం కూడా నిధులు ఇస్తోంది. ఇళ్ల లబ్దిదారుల ఎంపికకు వివరాలు సేకరించాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఇళ్ల నిర్మాణానికి అదనపు ఆర్థిక సాయం చేస్తాం. ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు భద్రత, భరోసా కల్పిస్తాం. 2019కి ముందు కట్టిన ఇళ్లను గత ప్రభుత్వం కక్షగట్టి ఆపేసింది. గత ప్రభుత్వం ఆపేసిన ఇళ్లనూ త్వరలోనే పూర్తి చేసి ఇస్తాం. 2029లోగా అందరికీ ఇంటి స్థలాలూ, ఇళ్లు ఇస్తామని హామీ ఇస్తున్నా' అని చంద్రబాబు అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహించటం ద్వారా పంటలకు మంచి ధర లభిస్తుందని సీఎం చంద్రబాబు వివరించారు. ప్రతి ఏడాది రూ.13,722కోట్లను వ్యవసాయంలో ఉచిత విద్యుత్‌కు ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. భూసారం పెంచేందుకు సూక్ష్మ పోషకాలను రైతన్నలకు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. వైసీపీ హయాంలో అన్నదాత సుఖీభవం కింద రూ.7వేలు ఇస్తే... కూటమి ప్రభుత్వంలో రూ.14వేలు ఇస్తున్నామని స్పష్టం చేశారు. రైతు భరోసా పేరు చెప్పి జగన్ హయాంలో ప్రభుత్వం నుంచి వచ్చే మిగతా ప్రోత్సాహకాలూ కూడా ఆపివేసిందని ఆగ్రహించారు. ధాన్యం కొనుగోళ్లకు రూ.10వేల కోట్లకు పైగా అన్నదాతలకు ఇచ్చామని చెప్పుకొచ్చారు. రూ.1,670 కోట్ల ధాన్యం బకాయిలు తాము చెల్లించామని స్పష్టం చేశారు. రైతన్నలు ఆత్మహత్యలు చేసుకోకుండా చర్యలు చేపట్టామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అన్నదాతల ఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకుని సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. కృత్తిమ మేథ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని వివరించారు. కృత్తిమ మేథ అందించే వ్యవసాయ శాస్త్రవేత్తలను రైతుల కోసం నియమిస్తామని తెలిపారు. 8వేలకు పైగా గ్రామాల్లో 15లక్షల మంది రైతన్నలు ప్రకృతి సేద్యం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. 40లక్షల మంది అన్నదాతలను ప్రకృతి సేద్యం వైపు మళ్లించాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. రాయలసీమ ఉద్యాన పంటలకు కేంద్రంగా ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రస్తుతం ఉన్న 20లక్షల హెక్టార్లనూ.. 40లక్షల హెక్టార్లకు పెంచుతామని వివరించారు. ఉద్యాన పంటల దిగుబడులను 400మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి 1000 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచుతామని తెలిపారు. రూ.30వేల కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టు ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. మౌలిక వసతుల కోసం రూ.70వేల కోట్లు ఖర్చు చేస్తామని, లక్ష కోట్ల రూపాయలతో హార్టికల్చర్ హబ్ అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# మోడీ, అమిత్ షాల కుట్రకు బలయ్యా

'ఆప్‌కు చెందిన ఐదుగురు నేతలను జైల్లో పెట్టారు. నా జీవితంలో ఎన్నడూ తప్పు చేయలేదు. కేవలం విపక్షాలపైనే ప్రధాని మోదీ దృష్టి పెట్టారు. ప్రజా సమస్యలను మోదీ పట్టించుకోరు. నాపై ఎన్నో తప్పుడు కేసులు పెట్టారు. ఆమ్‌ఆద్మీ పార్టీని నాశనం చేసేందుకు ప్రయత్నించారు. నేను అసలుసిసలైన నిజాయితీపరుడిని. నేను కేవలం ప్రజల కోసమే పనిచేశాను. నిజం ఎప్పటికైనా గెలుస్తుంది' అంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. లిక్కర్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యలు చేసింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. భారీ ఛార్జ్‌షీట్‌లో అనేక లోపాలు ఉన్నాయని, వాటికి సాక్షులు లేదా స్టేట్‌మెంట్ల మద్దతు లేదని స్పష్టం చేసింది. సిసోడియాపై ప్రాథమికంగా కేసు కూడా నిలబడలేదని కోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా లను కోర్టు డిశ్చార్జ్ చేసింది. కేజ్రీవాల్‌ను సరైన ఆధారాలు లేకుండా ఇరికించారని జడ్జి వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. కవితకు క్లీన్ చిట్ ఇచ్చింది రౌస్ అవెన్యూ కోర్టు కవితపై సీబీఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసింది. ఈ మేరకు సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. కవితతో పాటు ఈ కేసులో ఉన్న 23 మంది నిందితులు తప్పు చేశారన్న సాక్ష్యా దారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యానించింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది.కేసులో నిర్దోషిగా విడుదలైన తర్వాత అరవింద్ కేజ్రీవాల్ భావోద్వేగానికి గురయ్యారు. మీడియా ముందు కన్నీరు పెట్టుకున్నారు. తీర్పు తర్వాత, తనపై ఉన్న కేసు పూర్తిగా కల్పితమని మరోసారి పునరుద్ఘాటించారు. ఆమ్ ఆద్మీ పార్టీని నాశనం చేయడానికి స్వతంత్ర భారతదేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా కలిసి కుట్ర పన్నారని ఆరోపించారు. ఆమ్ ఆద్మీ పార్టీలోని ఐదుగురు ప్రముఖ నాయకులను జైలులో పెట్టారని గుర్తు చేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అరెస్టు చేసి జైలుకు పంపారని, ఇది భారత చరిత్రలో ఇంతకు ముందెన్నడూ జరగలేదని అన్నారు. తాను ఆరు నెలలు జైలులో ఉన్నానని, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా దాదాపు రెండు సంవత్సరాలు జైలులో గడిపారని తెలిపారు. ఈ లిక్కర్ వ్యవహారం కల్పితమని, తన ప్రతిష్టను దిగజార్చడమే లక్ష్యంగా దుష్ప్రచారం చేస్తున్నారని కేజ్రీవాల్ అన్నారు. టీవీ ఛానెళ్లలో తనను పదే పదే అవినీతిపరుడిగా చిత్రీకరించారని కన్నీరుమున్నీరుగా విలపించారు.

# న్యాయవ్యవస్థపై పెట్టుకున్న నమ్మకం నిలబడింది

వేధించేందుకు దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారు. కోర్టు తీర్పు రాకుండానే నాపై కొందరు అనుచితంగా మాట్లాడారు. కష్ట సమయంలో అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు. మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తాను అని కవిత అన్నారు. కోర్టు తీర్పు వెలువడిన అనంతరం 'సత్యమేవ జయతే' అని 'ఎక్స్'లో ఆమె పోస్ట్ చేశారు. ఢిల్లీ లిక్కర్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యలు చేసింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది.

భారీ ఛార్జ్‌షీట్‌లో అనేక లోపాలు ఉన్నాయని, వాటికి సాక్షులు లేదా స్టేట్‌మెంట్ల మద్దతు లేదని స్పష్టం చేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. కవితకు క్లీన్ చీట్ ఇచ్చింది రౌస్ అవెన్యూ కోర్టు కవితపై



సీబీఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్. అరవింద్ కేజ్రీవాల్, సిసోడియాతో పాటు కవితకు క్లీన్ చిట్ ఇచ్చింది. లిక్కర్ కేసులో ఐదు నెలల పాటు కవిత జైల్లో ఉన్నారు.

లిక్కర్ కేసులో కోర్టు తీర్పుపై కవిత స్పందించారు. కవిత మాట్లాడుతూ.. నిజం గెలిచింది.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు నుంచి కడిగిన ముత్యంలా బయటకు వచ్చా.. నా తల్లిదండ్రులు, అత్తామామలు మాకు అండగా నిలిచారు.. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని టా÷-గ్గ్‌÷ట్ చేయడానికే ఈ కేసు పెట్టారు.. నన్ను మూడేళ్ల పాటు నానా మాటలు అన్నారు.. సోషల్ మీడియాలో ట్రోల్స్ చేశారు.. రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని నిరూపితమైంది.. నాకు అండగా నిలిచిన వారిని మరిచిపోను అంటూ కవిత భావోద్వేగానికి గురైంది.

## "బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత"

**- ఎం. రఘునందన్ రావు, ఎం.పి , మెదక్**




మెదక్ వెలుతురు ఫిబ్రవరి 27:
స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంగారెడ్డి, జనగాం , యాదాద్రి భువనగిరి జిల్లాలలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సహకారంతో బాల్య వివాహాల విముక్త భారత్ రథాన్ని మన మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు శుక్రవారం రోజున ఉదయము ప్రారంభోత్సవం చేశారు . రఘునందన్ రావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ కూడా బాల్య వివాహాలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. మనందరం కూడా ఈ కార్యక్రమానికి సహకరించి బాల్య వివాహాలు జరుగకుండా చూడాలని సూచించారు. ఇందులో స్కోప్ చైర్మన్ డాక్టర్ బండి సాయన్న పాల్గొని మన సంగారెడ్డి జిల్లాలలో బాల్య విముక్తా భారత్ అన్న కార్యక్రమాన్ని అన్ని మండల కేంద్రాలలో గ్రామాలలో ఈ ప్రచార రథము చేత అవగాహన కార్యక్రమాలు కల్పించడం జరుగుతున్నది ముఖ్యంగా బాల్యవివాహాలు నిర్వహించే వారందరూ చట్టప్రకారంగా శిక్షావించబడతారు అని తెలిపారు. 1) ఆడపిల్లలకు 18 ఏళ్లలోపు మరియు మగ పిల్లలకు 21 ఏళ్లలోపు పెళ్లి చేస్తే చట్టప్రకారం వారికి తీవ్రంగా శిక్షించబడతారు 2)తల్లిదండ్రులతో సహా బాల్య వివాహాలు నిర్వహిస్తే లక్ష రూపాయల జరిమానా, రెండు సంవత్సరాల జైలు శిక్ష తప్పదు 3) బాల్య వివాహాల నిర్వహణలో పాల్గొన్న వారందరికీ ఇవే శిక్షలు, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 గాని పోలీసు వారి నెంబరు 112 గాని జేరిసి హెల్ప్ లైన్ నెంబర్ 18001027222 నెంబర్ కు కాల్ చేయవచ్చును, ఈ కార్యక్రమములో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ ఉప్పలయ్య, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ మనయ్య , కౌన్సిలర్ సబిత, కమ్యూనిటీ మొబిలైజర్లు రామా గౌడ్ సావిత్రి, లా అసోసియేషన్ మెంబర్ జగన్ , గోపా కార్యవర్గ సభ్యులు మీరయ్య మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చయ్య, సంతోష్ గౌడ్ మొదలైన వారు పాల్గొన్నారు.

## మార్చు ఒకటవ తేదీ నాడు జరగనున్న పూర్వ విద్యార్థుల మరియు పూర్వ ఆచార్యుల ఆత్మీయ సమ్మేళనం

**- సమయం ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు**

**- సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు మరియు పూర్వ విద్యార్థి కనకాల శ్యామ్ కురుమ**



హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 27:
మార్చి ఫస్ట్ ఆదివారం నాడు సైదాబాద్ లోని సరస్వతి నగర్ లో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ప్రాంగణంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని జరగనున్న పూర్వ విద్యార్థుల మరియు పూర్వ ఆచార్యుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలిస్తున్న బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు మరియు పూర్వ విద్యార్థి కనకాల శ్యామ్ కురుమ... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1983 నుండి 2025 వ సంవత్సరం వరకు పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అందరూ మార్చి 1వ తేదీ ఆదివారం నాడు పాఠశాలకు విచ్చేసి అంగరంగ వైభవంగా జరగనున్న పూర్వ విద్యార్థుల పూర్వ ఆచార్యుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.... ఈ కార్యక్రమంలో సంయోజక్ నరేందర్ రెడ్డి ,అశ్విన్ కుమార్ ,మిగతా కమిటీ సభ్యులు హరీష్ ,శ్రీనివాస్ రెడ్డి ,సురేందర్ రెడ్డి ,రాజేంద్ర ప్రసాద ,ప్రవీణ్ కుమార్ దయానంద ,హరి కృష్ణ ,విద్యాన్ రెడ్డి పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ

- రైతు భరోసా ఇవ్వకుండా రైతాంగాన్ని మోసం చేస్తున్నారని ఆవేదన
- యాసంగి మొదలై 2 నెలలైనా రైతు భరోసా పథకం వేయకపోవడం ఏమిటి?
- మున్సిపల్ ఎన్నికలైపోయిన వెంటనే రైతు భరోసా పైసలు వేస్తామని ఫిబ్రవరి 4న మిర్యాలగూడ సభలో మీరే ప్రకటించారు కదా?
- మీరిచ్చిన మాటను మీరే విస్మరిస్తే ఎలా?
- ఎన్నికల ముందు హామీలివ్వడం... తరువాత మాట తప్పడం మీకు వెన్నతో పెట్టిన విద్య
- రాష్ట్ర వ్యాప్తంగా 67 లక్షలమందికి పైగా రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్నారు
- తక్షణమే రెండు విడతల రైతు భరోసా సొమ్ము చెల్లించాలి...
- మూడో విడతతో కలిపి రూ.27 వేల కోట్లు బకాయిలివ్వాలి
- 9 రోజుల్లో రూ.9వేల కోట్లు వేశామని గత 9 నెలలుగా ప్రగల్బాలు చెప్పుకోవడం తప్ప రైతులకు ఒరగబెట్టిందేమిటి?
- తక్షణమే రైతు భరోసా సొమ్మును రైతుల ఖాతాల్లో జమ చేయాలి
- లేనిపక్షంలో బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం
- సీఎంకు రాసిన లేఖలో హెచ్చరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 27:

# ఇండ్లు కట్టడంలో మోదీ పోటీ పడుతుంటే.... పేదల ఇండ్లను కూల్చడంలో రేవంత్ రెడ్డి పోటీ పడుతున్నారు




- కూల్చివేతలు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిందేమిటి?
- రేవంత్ తీరు మారకపోతే రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలే కూల్చేస్తారు
- ఎన్నికల ముందు హామీలిచ్చి వాటిని ఎగ్గొట్టడంలో కేసీఆర్ ను మించి పోయారు
- మున్సిపల్ ఎన్నికలైపోగానే 'రైతు భరోసా' వేస్తామన్నారు కదా?
- ఇంతవరకు రైతుల ఖాతాలో ఎందుకు జమ చేయలేదు
- రైతు భరోసా మూడు వాయిదాల పేరుతో రైతులకు రూ.27 వేల కోట్లు బాకీ పడ్డారు
- ఇచ్చిన హామీలు అమలు చేయకపోయినా కాంగ్రెస్ కు ఓట్లేసి ప్రజలు పొరపాటు చేశారు
- రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కు కర్రుకాల్చి వాతపెడితేనే బుద్ధి వస్తుంది
- కాంగ్రెస్, మజ్లిస్ ఒక్కటే...పైకి డ్రామాలాడుతున్నయి
- ముస్లిం అంటే కాంగ్రెస్... కాంగ్రెస్ అంటే ముస్లిం అని సీఎం చెప్పారు కదా
- మరి ఒవైసీ, రేవంత్ రెడ్డిలకు ఎక్కడ చెడిందో చెప్పాలి
- కాళేశ్వరం అవినీతిపై విచారణ జరిపించే దమ్ము కాంగ్రెస్ కు లేదని లేఖ రాయండి
- అప్పుడు కాళేశ్వరం అంశాన్ని కేంద్రం చూసుకుంటుంది
- కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్...
- 51వ డివిజన్ లో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించిన కేంద్ర మంత్రి

కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 27:
"ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా 4 కోట్ల ఇండ్లు నిర్మించింది. మోదీ గారు పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇచ్చే విషయంలో పోటీ పడుతుంటే... కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లను కూల్చే విషయంలో పోటీ పడుతోంది."అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. నానా కష్టాలు పేదలు అప్పోసప్పో చేసి బతకడానికి ఇండ్లు కట్టుకుంటే వాటిని కూల్చడం దుర్మార్గమని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పనితీరు మారకపోతే...రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలే కూల్చివేస్తారని చెప్పారు. తక్షణమే పేదల ఇళ్ల కూల్చివేతను ఆపాలని, లేనిపక్షంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. శుక్రవారం రోజున కరీంనగర్ లోని 51వ డివిజన్ లో రూ.16 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను ప్రారంభించారు. మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ భండారి వేణుసహా పలువురు నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే....

కరీంనగర్ లోని 51వ డివిజన్ లో రూ.16 లక్షల నిధులతో అభివృద్ధి పనులను చేపట్టాం. ఈ డివిజన్ లో వర్షం వస్తే ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఆ నిధులతో డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్నం. స్థానిక కార్పొరేటర్ భండారి వేణును భారీ మెజారిటీ గెలిపించి నమ్మకం ఉంచి ప్రజలకు ధన్యవాదాలు చెబుతున్నా. ఇచ్చిన మాట ప్రకారం కేంద్రం నుండి పెద్ద ఎత్తు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తా. అట్లాగే రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులను కాంగ్రెస్ పెద్దలపై ఒత్తిడి తెచ్చి తీసుకొస్తా. రాజకీయాలకు తావివ్వకుండా అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా. ఇతర పార్టీల నేతలకు కూడా విజప్తి చేస్తున్నా. కలిసి కట్టుగా పనిచేస్తూ నిధులు తీసుకొచ్చి కరీంనగర్ ను ఆదర్శంగా అభివృద్ధి చేస్తాం. ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారే తప్ప రాజకీయ విమర్శలను పట్టించుకోరని విషయాన్ని గుర్తు చేసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం "రైతు భరోసా" ఇవ్వడం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట తప్పారు. మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే రైతు భరోసా వేస్తామని ఫిబ్రవరి 4న మిర్యాలగూడలో రేవంత్ రెడ్డే ప్రకటించారు. ఇట్లాంటి హామీలు చాలా ఇచ్చారు. మాట తప్పారు. వాస్తవానికి ముఖ్యమంత్రి నోటి నుండి ఏ మాట వచ్చినా శాసనం కావాలి. కానీ రేవంత్ రెడ్డి, ఆయన మంత్రులు కేసీఆర్ దగ్గర ట్రైనింగ్ తీసుకుంటున్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయరు. నమ్మించి ఓట్లేయించుకుని మోసం చేస్తారు. రైతు భరోసా ఇస్తామని చెప్పి, రూ.9 వేల కోట్లు రడీగా ఉన్నాయని పదేపదే చెబుతూ వార్తలు రాయించుకున్నారు. కానీ ఇంతవరకు ఆ ఊసే లేదు. అధికారంలోకి వచ్చాక రైతు భరోసా ఒక దఫా ఎగ్గొట్టారు. ఎన్నికలొస్తే ఏదో ఒక హామీని తూతూ మంత్రంగా అమలు చేసినట్లు నటించి వార్తలు రాయించుకోవడం... ఆ ఎన్నికలైపోగానే వాటిని మర్చిపోవడం వాళ్లకు అలవాటైంది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలొచ్చే టైంలో మళ్లీ ఏదో ఒక డ్రామాలాడతారు. రాష్ట్ర ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో 6 గ్యారంటీలను అమలు చేయకపోయినా, డీఏలు, ఫీజు రీయంబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోయినా ఓట్లేశారు. దీంతో కాంగ్రెస్ నేతల్లో అహంకారం పెరిగిపోయింది. ఏ హామీని అమలు చేయకపోయినా ఓట్లేస్తున్నారని చెబుతున్నారు. అందుకే ఈసారి ప్రజలంతా కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెట్టాలి. రైతు భరోసా గురించి కేబినెట్ లో ఎందుకు చర్చించలేదు. ఆ పైసలు రైతుల ఖాతాల్లో



వేసే ఆలోచన సీఎంకు లేదు. మూడు రైతు భరోసా వాయిదాలు కలిపితే రూ.27 వేల కోట్లు ఇవ్వాలి. కానీ ఇవ్వరు. మహా అంటే ఒక రైతు భరోసా వాయిదాను చెల్లించి మిగితావి చెల్లించకుండా మోసం చేయాలని చూస్తున్నారు. ప్రజలు తెలివైన వాళ్లు. తక్షణమే రైతు భరోసాను చెల్లించాలని కోరుతూ ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాసిన. తక్షణమే రైతు భరోసా చెల్లించకపోతే బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరిస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వం కూల్చివేతలు తప్ప సాధించింది ఏముంది? నానా కష్టాలుపడి పేదలు ఇండ్లు కట్టుకున్నరు. పోనీ ఇల్లు కట్టేటప్పుడు అధికారులు ఎందుకు అభ్యంతరం చెప్పలేదు? అప్పోసప్పో చేసి బతకడానికి చిన్ని ఇల్లు కట్టుకుంటే ఆ పేదల ఇండ్లను కూల్చడానికి మీకు మనసెలా వచ్చింది? పేదలు ఇండ్లు కట్టుకోవద్దా? ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద దేశవ్యాప్తంగా 4 కోట్ల ఇండ్లు కట్టించినం. మోదీ ప్రభుత్వం పేదలకు ఇండ్లు కట్టడానికి ముందుకు వస్తుంటే.... కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పేదల ఇండ్లను కూల్చే విషయంలో పోటీ పడుతోంది. రేవంత్ రెడ్డి పనితీరు మారకపోతే... ప్రభుత్వాన్ని ప్రజలే కూల్చివేస్తారు. మేం వాస్తవాలు మాట్లాడితే కేంద్రం ఏమిచ్చిందని ఎదురుదాడి చేయడం సీఎం, మంత్రులకు అలవాటైంది. కేంద్రం ఇచ్చిన నిధుల వివరాలన్నీ ఆధారాలతోసహా ప్రజల ముందుంచాం. మరి మీరు 6 గ్యారంటీల పేరుతో హామీలిచ్చారు. కేంద్రానికి చెప్పి ఆ హామీలను మేనిఫెస్టోలో పెట్టారా? హామీలు ఇచ్చింది మీరు... అమలు చేయాల్సింది మీరే... ఇండ్ల కూల్చివేతపై బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం. కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు రెండూ ఒక్కటే. మున్సిపల్ ఎన్నికల్లోనూ కలిసే పోటీ చేశాయి. కలిసే పదవులు పంచుకున్నాయి. ఇప్పుడు ఒకరికి ఒకరు పడనట్లు డ్రామాలాడుతున్నారు. మరి వాళ్లిద్దరికి ఎక్కడ చెడిందో వాళ్లే చెప్పాలి. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు గత ఎన్నికల్లో మాట్లాడారు. మేం కూడా అదే చెప్పాం. ఈ అంశంపై విచారణ జరిపే దమ్ము రాష్ట్ర ప్రభుత్వానికి లేదని రేవంత్ రెడ్డి ఒప్పుకుంటే మేం విచారణ చేపట్టేందుకు సిద్ధం. ఆ మేరకు లేఖ రాయాలని సీఎంను కోరుతున్నా.

# బంజారాల అభ్యున్నతికి బిజెపి పాటుపడుతుంది

- సనాతన ధర్మ రక్షకుడు సేవాలాల్ మహారాజ్
- మతమార్పిడి ప్రయత్నాలను తిప్పి కొట్టాలి.
- లవ్ జిహాదీ చర్యలను హిందూ యువత అడ్డుకోవాలి
- సేవాలాల్ జయంతి వేడుకల్లో బండి సంజయ్ కుమార్



కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 27:
సనాతన ధర్మ రక్షకుడిగా.. హిందు సమాజానికి ఆరాధ్య దైవంగా.. శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అన్ని తరాలకు ఆదర్శనీయుడని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం కరీంనగర్లో నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని హాజరైన వారిని ఉద్దేశించి ప్రసంగించారు. బిజెపి సిద్ధాంతాలు సేవాలాల్ మహారాజ్ ఆలోచనలు ఒకే విధంగా ఉండేవని.. ఆయన సనాతన ధర్మాన్ని రక్షించిన తీరు ఆదర్శనీయమని సంజయ్ అన్నారు. తను పాదయాత్ర సమయంలో గిరిజన తండాల్లో ఎక్కువగా పర్యటించానని వారి కష్ట సుఖాలు తనకు తెలుసన్నారు. కేంద్రంలో మోడీ సర్కారు బంజారాల అభ్యున్నతికి పాటుపడుతుందని చెప్పారు. మహారాష్ట్రలో సేవాలాల్ మహారాజ్ దేవాలయాన్ని నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనూ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో పాటు బడ్జెట్ అందించిన ఘనత తమ ప్రభుత్వానిదని కొనియాడారు. ఎస్సీ కమిషన్ ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వ పథకాలను కూడా గిరిజనులకు అందిస్తున్నామన్నారు. గత బిఆర్ఎస్ హయంలో తండాలను పంచాయతీలుగా మాత్రమే చేసి వదిలి పెట్టారని మౌలిక వసతులను విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో గిరిజన తండాల్లో బోర్లు వేయిస్తూ తాగునీటి సమస్యను మౌలిక వసతుల్ని కల్పించాననే విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం బంజారా సమాజం జాగృతం కావలసిన సమయం ఆసన్నమైందని బండి సంజయ్ కోరారు. కొందరు మతమార్పిడి కి ప్రయత్నాలు చేస్తున్నారని వారి ప్రయత్నాన్ని ఎక్కడికక్కడ తిప్పి కొట్టాలని సూచించారు. ఏ మతంలో పుట్టాలనేది దైవ నిర్ణయం అని ఆ దైవ నిర్ణయాన్ని ధిక్కరించిన వారి కి దేవుడు తగిన శిక్ష వేస్తాడన్నారు. మతం మారే వాళ్లను దేవుడు సహించడన్నారు. లవ్ జిహాది కేసులు ఇటీవల చాలా పెరుగుతున్నాయని ఇదంతా ఒక వర్గం వాళ్ళ ప్రణాళిక ప్రకారం చేస్తున్న కుట్ర అని ఆరోపించారు. హిందూ సమాజంలోని అమ్మాయిలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. హిందూ యువత జాగ్రతమవ్వాలని.. ఎక్కడికక్కడ లవ్ జిహాదీ చర్యాలను తిప్పి కొట్టాలన్నారు.

కేంద్ర హోం శాఖ మంత్రిగా తాను ఈ మాట చెప్పకూడదని.. తనకు పదవి కన్నా హిందూ ధర్మ పరిరక్షణ గొప్పది అన్నారు. హిందువులు కేవలం చదువుకోవడంతోనే సరిపోదని చదువు సంస్కారంతో పాటు సమాజాన్ని కాపాడుకోవాలనే లక్ష్యం ఉండాలన్నారు. బీటెక్, ఎంటెక్ ఉన్నత విద్య చదివిన హిందూ అమ్మాయిలను.. ఆవారాగా రోడ్లపై తిరిగే వాళ్ళు లవ్ పేరిట వేధిస్తూ.. మతం మారుస్తున్న చర్యలను తిప్పికొట్టాలని హిందూ సమాజానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మహేశ్వర్ తో పాటు గుగులోతు తిరుపతి నాయక్, భూక్య తిరుపతి నాయక్, రాజు నాయక్, రాందాస్ నాయక్, భీమా సాహెబ్, లావుడియా కిషన్ నాయక్, రాజు నాయక్, శ్రావణ్ నాయక్, ధరావత్, తిరుపతి నాయక్, శ్రీకాంత్ నాయక్, లక్పతి నాయక్, సదానందం నాయక్, రాజన్న నాయక్, రైనా నాయక్, సంతోష్ నాయక్, దస్మి బాయ్, భాస్కర్ నాయక్, బిచ్చ నాయక్, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు..

# సంపాదకీయం.. చీప్ ....లిక్కర్ పాలసీ కేసు !






లిక్కర్ కేసు ఉత్తిదే అని తేలిపోయింది. అభియోగాలు కాదు..ఆధారాలు చూపండి అని కోర్టు వేసిన ప్రశ్నలకు సిబిఐ బిక్కచచ్చిందనే చెప్పాలి. అభియోగాలు సరే..ఆధారాలు ఉన్నాయా అని నిలదీసింది. ఆధారాలు లేకుండా ఎలా కేసు నమోదు చేశారని ప్రశ్నించింది. ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఢిల్లీ లిక్కర్ కేసును కొట్టివేసింది. ఈ వ్యవహారంతో ఢిల్లీ మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవిత సహా 23మంది నిర్దోషులగా కోర్టు తేల్చింది. ఇంతవరకు బాగానే ఉన్నా..సిబిఐ ఎందుకింత నిర్లక్ష్యంగా, నిస్తేజంగా తయారయ్యిందన్న అనుమానం కలుగుతోంది. సిబిఐ లాంటి సంస్థ లిక్కర్ పాలసీ కేసులో పక్కా ఆధారాలు లేకుండా ఎందుకింత డ్రామా నడిపిందన్నదే అనుమానం. ఇక్కడే ఆధారాలు లేవని కోర్టు తేల్చింది. అయినా హైకోర్టులో సవాల్ చేస్తామని చెబుతోంది. అక్కడా ఇలాగే ఎదురుదెబ్బలు తప్పవంటే...ఆధారాలు రెడీ చేసుకోవాలి. అలాంటి ఆధారాలు ఉన్నాయా అన్నది సిబిఐకే తెలియాలి. నిజానికి ఈ కేసులో ఆధారాలు ఉండివుంటే సిబిఐ బలంగా పోరాడి ఉండేది. కానీ ఆధారాలు లేకుండా కేసులు పెట్టడం వల్ల కేజ్రీవాల్ రాజకీయ జీవితం దెబ్బతింది. కవిత రాజకీయ జీవితం దెబ్బతింది. అంటే ఇదంతా ఓ పద్ధతి ప్రకారం, ఓ ప్లాన్ ప్రకారం జరిగిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఆయేషా మీరా కేసు, వైఎస్ వివేకానంద కేసు, ఇప్పుడు లిక్కర్ పాలసీ కేసు కూడా తుస్సుమంది. ఏ విషయంలోనూ సిబిఐ విజయం సాధించలేదు. అయితే రాజకీయంగా మోడీ, అమిత్ షాలు విజయం సాధించారు. ఈ కేసులతో వారు రాజకీయంగా లబ్ది పొందారనే చెప్పాలి. ఇకపోతే ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీ సిఎంను ఆరు నెలలపాటు జైలులో పెట్టారు. మనీష్ సిసోడియాను రెండేళ్లకు పైగానే జైల్లో పెట్టారు. కవితను కూడా ఓ ఆరు నెలలు జైల్లో పెట్టారు. ఇప్పుడు వారి జీవితాల్లో ఓ మచ్చ పడింది. వారు నిర్దోషుల ని కోర్టు తెలిపింది. అయితే ఈ జైలు జీవితం అనుభవించడానికి కారణమైన సిబిఐ ఏం సమాధానం చెబుతుందన్నదే ప్రశ్న. పలుకుబడి ఉన్నవారే ఇంతటి నరకానికి గురయితే ఇక, సామాన్యుల గతేం కాను. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌ను లిక్కర్ వ్యవహారంలో ఈడీ అధికారులు అరెస్టు వెనక.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తలపెట్టిన రాజకీయ యాగం ఉందని ఆనాడు నమ్మని వారికి ఇప్పుడు నిజమని తోస్తున్నది. ఈ ప్రశ్నకు అప్పుడే సమాధానం లభించినా ఎవ్వరూ నమ్మలేదు. లిక్కర్ పాలసీ కేసు నిజమే కాబోలని అంతా అనుకున్నారు. ఎందుకంటే కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కాషాయ ఏలుబడి లోకి రావాలన్న మోదీ సంకల్పంలో భాగంగానే కేసులని అర్థం అవుతోంది. యూపీఏ హయాంలో అన్నా హజారేతో కలసి అవినీతి వ్యతిరేక ఉద్యమం నడిపిన కేజీవ్రాల్... ఇప్పుడు అవే అవినీతి ఆరోపణలపై అరెస్టవడం మోదీ మహిమ కాక మరోటి కాదని ఇప్పుడు తేలిపోయింది. అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరక ముందు ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అధికారిగా పనిచేసిన కేజీవ్రాల్‌పై సర్వీస్‌లో ఉన్నప్పుడు అవినీతి ఆరోపణలు లేవు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత కూడా ఆయనపై అవినీతి ఆరోపణలు లేవు. ఆమ్ ఆద్మీ పార్టీని ఇతర రాష్ట్రాలకు విస్తరించాలనుకున్న తర్వాతే ఆయనకు కష్టాలు మొదలయ్యాయి. తనకు పోటీగా వస్తున్నాడని మోడీ భావించినందు వల్లనే పక్కాగా ఈ కేసు పథక రచన సాగిందని, తాజాగా ఢిల్లీ రౌస్ అవెన్యూ ఇచ్చిన తీర్పుతో స్పష్టం అయ్యింది. ఈలోగా కేజ్రీవాల్‌కు జరగాల్సిన డ్యామేజీ జరిగి పోయింది. మద్యం కేసులో స్వీకరించిన ముడుపుల మొత్తాన్ని పంజాబ్, గోవా ఎన్నికల్లో ఖర్చు చేశారని ఈడీ ఆరోపించడంతో పాటు, పెట్టిన కేసులతో ఆయన పరువు గంగలో కలిసింది.ఎంతగా అంటే ఆప్ పార్టీ అతః పాతాళానికి తొక్కివేయబడింది. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ కుమార్తె కవితను కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు లిక్కర్ కేసులో అరెస్టు చేసి ఢిల్లీ జైల్లో పడేశారు. ఆరు నెలలు ఆమె జైలులో మగ్గాల్లి వచ్చింది. కవిత అరెస్టు న్యాయమా? అన్యాయమా? అన్న చర్చ జరిగింది. ఈ దుస్థితికి ఆమె స్వయంకృతాపరాధమే కారణం అన్న ప్రచారం జరిగింది. పదేళ్లపాటు తండ్రి కేసీఆర్ ఏకఛత్రాధిపత్యంగా పాలించిన తెలంగాణ రాష్ట్రంలో సంపాదించుకున్నది చాలక లిక్కర్ కేసులో తలదూర్చారని అంతా న ఇందించారు. సంపాదించింది చాలదు అన్నట్టుగా ఆమె ఏకంగా దేశ రాజధాని ఢిల్లీలో లిక్కర్ వ్యాపారంలోకి కూడా చొరబడ్డారని దుమ్మెత్తి పోశారు. ఈడీ అధికారులు ఉద్దేశపూర్వకంగానే కవితకు న్యాయస్థానాలలో ఉపశమనం లభించకుండా అరెస్టు చేశారని కేటీఆర్ ఆరోపించారు. జార్ఖండ్ రాష్ట్రం కోసం పోరాడిన దివంగత శిబూ సోరెన్ జైలుకు కూడా వెళ్లారు. ముఖ్యమంత్రిగా ఉన్న ఆయన కుమారుడు హేమంత్ సోరెన్‌ను కూడా జైల్లో పెట్టారు. ఇదంతా కూడా మోడీ రాజకీయ చతురతలో భాగమా అన్న అనుమానాలు ఉన్నాయి. జైలుకు వెళ్లిన వారు ఔననే అంటున్నారు. రాజకీయంగా బిజెపిని విస్తరించే క్రమంలో తమకు అడ్డుగా ఉన్న పార్టీలను అడుసు లోకి తొక్కే ప్రయత్నంలో భాగంగానే కేసులతో జైల్లో కుక్కారన్నది ప్రధాన ఆరోపణ. ఈ ఆరోపణలు ఎలా ఉన్నా కోర్టు తీర్పుతో ఇప్పుడది నిజమని స్పష్టం అవుతోంది. అదను చూసి దెబ్బ కొట్టాలని అంటారు. కేజ్రీవాల్, కవితలను అరెస్టు చేయడం, కేసు వీగి పోవడం వంటి పరిణామాలు ఇప్పుడు బీజేపీకి కీడు చేసే అవకాశం ఎక్కువగా ఉంది. వీరంతా మరోమారు మోడీ లక్ష్యంగా గళం విప్పే అవకాశం ఉంది. ప్రధాని మోదీని ఎదిరించడం అసాధ్యమని గుర్తించిన నాయకులు తమ సొంత రాష్ట్రాలకే పరిమితమై సామంత రాజులుగా మారిపోయి అధికారంలో కొనసాగగలుగుతున్నారు. అరవింద్ కేజీవ్రాల్ ఢిల్లీకే పరిమితమై ఉన్నట్టయితే గోవా, పంజాబ్ ఎన్నికల్లో తలదూర్చేవారు కాదు. ఢిల్లీని ఏలుకోమని ప్రజలు ఆశీర్వదిస్తే దేశాన్ని ఏలుతానని బయలుదేరి ఇప్పుడు జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి కొనితెచ్చుకున్నారు. ఆమ్ ఆద్మీ పోటీ చేయడం వల్ల అనేక రాష్ట్రాలలో ప్రతిపక్ష ఓట్లు చీలి బీజేపీ లాభపడింది. ప్రతిపక్షాల అనైక్యత, రాజకీయ దురాశ వల్ల రాజకీయంగా పెనుభూతంగా మారిన ప్రధాని మోదీని ఇప్పుడు అందరూ ఏకమైనా కదిలించలేని పరిస్థితి. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిన్నటి వరకు ఎగిరెగిరి పడ్డారు. ప్రధానమంత్రి అయిపోదామని కలలుగన్నారు. స్వరాష్ట్రంలో ఎదురు ఉండకూడదని వామపక్ష కూటమిని దెబ్బతీశారు. అధికారంలో కొనసాగాలంటే నరేంద్ర మోదీ రాజకీయ చదరంగంలో ఆరితేరాలి.

## అహోబిలంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

### - మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామి



**నంద్యాల,ఫిబ్రవరి27( వెలుతురు):**
ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రం దిగువ అహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ప్రహ్లాద వరద స్వామి మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మోహిని అలంకృతుడైన స్వామి పల్లకిలో కొలువుదీరి ఆలయ తిరు వీధుల్లో ఊరేగుతూ అహోబిలం మఠానికి చేరుకున్నారు. పీఠాధిపతి రంగనాథ యతేంద్ర మహాదేశికన్ తొలి పూజ చేశారు. అనంతరం చత్రవట నరసింహస్వామి ఆలయానికి చేరుకోగా అర్చకులు వేదమంత్రాలతో పూజ చేశారు. భక్తుల కోరిక మేరకు ఇళ్ల చెంతకు స్వామి చేరుకోగా ప్రత్యేక పూజలు చేసి, స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఎగువ అహోబిలంలో జ్వాలా నరసింహస్వామి వేణుగోపాలస్వామి అలంకరణలో శ్రీదేవి, భూదేవి సమేతంగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఏవో రామానుజన్, ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

## మా పెళ్లి విందుకు రండి

### - మోడీ అమిత్‌షాలను ఆహ్వానించిన విరోషా జంట





**న్యూఢిల్లీ,ఫిబ్రవరి27( వెలుతురు):**
గురువారం పెళ్లి చేసుకున్న హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మిక మందన్న రిసిప్షన్ ఏర్పాట్లలో ఉన్నారు. గురువారం ఉదయం 10.10 గంటలకు మూడు ముళ్ల బంధంతో ఇద్దరూ ఒక్కటయ్యారు. ఉదయ్‌పూర్‌లోని ఐటీసీ మెమెంటోస్‌లో వీరి పెళ్లి జరిగింది. ఉదయం తెలుగు సంప్రదాయం ప్రకారం.. సాయంత్రం కొడవ సంప్రదాయం ప్రకారం పెళ్లి జరిగింది. ఈ పెళ్లికి అతి కొద్ది మంది బంధుమిత్రులను మాత్రమే ఆహ్వానించారు. మార్చి 4వ తేదీన హైదరాబాద్‌లో చాలా గ్రాండ్‌గా రిసెప్షన్ నిర్వహించనున్నారు. రిసెప్షన్‌కు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు. విజయ్, రష్మికలు శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. మార్చి 4వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న రిసెప్షన్‌కు రావాలని ప్రధానికి ప్రత్యేక ఆహ్వానం అందించారు. అనంతరం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను కలిశారు. పెళ్లి రిసెప్షన్‌కు రావాలని అహ్వానించారు. ఈ సందర్భంగా ఇన్విటేషన్‌తో పాటు వినాయకుడి విగ్రహాన్ని కూడా ఆయనకు అందించారు. విజయ్, రష్మికల జంట ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షాను కలిసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## ప్రజల్ని అర్థం చేసుకోలేని సిద్ధాంతం.. భారత వామపక్షాల భవిష్యత్తు ప్రశ్న..!



**మన్నారం నాగరాజు.**
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

**భారతదేశ రాజకీయాలను గత డెబ్బై ఏళ్లుగా గమనిస్తే, కొన్ని ఉద్యమాలు అధికారాన్ని కోల్పోయిన తర్వాత కూడా తమ సిద్ధాంత బలంతో నిలబడ్డాయి, మరికొన్ని మాత్రం తమ సిద్ధాంతాల స్వచ్ఛత పేరుతో ప్రజల నుంచి దూరమయ్యాయి. భారత వామపక్షాల ప్రయాణం రెండో కోవలోకి చేరిపోయిందా... అన్న ప్రశ్న ఈ రోజు తప్పనిసరిగా వేయాల్సిన ప్రశ్న. "మన దేశ రాజకీయాల్లో కులం పోషించే సంక్లిష్ట పాత్రను గుర్తించడంలో మేము విఫలమయ్యాం, ప్రజలపై మత ప్రభావాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేకపోయాం, పార్టీ చీలికల వల్ల ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయాం, గతితార్కిక భౌతికవాదం ప్రజల చైతన్యంలో భాగం కాలేదు" అని మరియం అలెగ్జాండర్ బేబీ చేసిన వ్యాఖ్యలు ఒక వ్యక్తి ఆవేదన మాత్రమే కాదు, ఒక ఉద్యమం తన పరాజయాన్ని తానే అంగీకరిస్తున్నట్లుగా కనిపిస్తున్నాయి. ఈ అంగీకారం నిజాయితీగా ఉన్నా, అది చాలా ఆలస్యంగా వచ్చిందన్న భావన మాత్రం తప్పించుకోలేనిది.**

భారత సమాజం అనేది యూరోపియన్ సమాజాల్లా కేవలం ఆర్థిక విభేదాలపై నిలబడిన సమాజం కాదు. ఇక్కడ పేదరికం ఉంది, దోపిడి ఉంది, వర్గ విభేదాలున్నాయి. కానీ వాటికన్నా లోతుగా కులం ఉంది, మతం ఉంది, ఆచారం ఉంది, విశ్వాసం ఉంది. ఇవన్నీ కలిసి ఒక సాధారణ భారతీయుడి చైతన్యాన్ని నిర్మిస్తాయి. ఈ వాస్తవాన్ని పక్కన పెట్టి, కేవలం తరగతి పోరాటం అనే ఏకైక కంటితో సమాజాన్ని చూడటం వామపక్షాల పెద్ద పరిమితి. తరగతి చైతన్యం స్వయంగా పుడుతుందన్న నమ్మకం భారతదేశంలో నిజం కాలేదు. ఎందుకంటే ఇక్కడ తరగతి అనేది కులం ద్వారా నిర్ణయించబడుతోంది. ఎవరు భూమి యజమానులు? ఎవరు కూలీలు? ఎవరికీ చదువు అందుబాటులో ఉంది? ఎవరికీ అధికారం చేరువలో ఉంది? అన్న ప్రశ్నలకు సమాధానం వెతికితే తరగతికన్నా ముందుగా కులమే ఎదురొస్తుంది. ఈ సత్యాన్ని వామపక్షాలు చాలా కాలం "తాత్కాలిక సమస్య"గా చూశాయి. కాలక్రమంలో అది కరిగిపోతుందని ఆశించాయి. కానీ కులం కరిగిపోలేదు, మరింత రాజకీయంగా చైతన్యవంతమైంది.

అంబేద్కర్ ఈ సత్యాన్ని చాలా ముందే గుర్తించారు. కులాన్ని ధ్వంసం చేయకుండా భారత సమాజంలో సమానత్వం సాధ్యం కాదని ఆయన హెచ్చరించారు. కానీ భారత వామపక్షాలు అంబేద్కర్‌ను పూర్తిగా స్వీకరించలేకపోయాయి. ఆయనను ఒక దళిత నాయకుడిగా, ఒక సామాజిక సంస్కరణకారుడిగా మాత్రమే పరిమితం చేశాయి. ఆయన రాజ్యాంగ దృష్టిని, ఆయన రాజకీయ విశ్లేషణను, ఆయన మార్క్సిజంపై చేసిన విమర్శలను సీరియస్‌గా తీసుకోలేదు. ఫలితంగా దళితులు, బీసీలు, అణగారిన వర్గాలు వామపక్షాలను తమ రాజకీయ ప్రతినిధులుగా భావించలేదు. ఈ ఖాళీని ఎవరు నింపారో ఈ దేశం చూసింది. సామాజిక గౌరవం, గుర్తింపు, ప్రతీకాత్మక గర్వం అనే భాషతో బీజేపీ ఆ ఖాళీలోకి అడుగుపెట్టింది. మతం విషయంలో వామపక్షాల వైఫల్యం మరింత తీవ్రమైనది. మతాన్ని పూర్తిగా తిరస్కరించాలి, అది మూఢనమ్మకాల సమాహారం, ప్రజల్ని మభ్యపెట్టే సాధనం అన్న దృక్పథం భారతదేశంలో ప్రజల్ని ఆకట్టుకోలేకపోయింది. మార్క్స్ చెప్పిన "మతం ప్రజల అఫీమ్" అనే వాక్యాన్ని యాంత్రికంగా, సందర్భం లేకుండా వర్తింపజేశారు. కానీ భారతదేశంలో మతం కేవలం ఆధ్యాత్మికత మాత్రమే కాదు, అది సామాజిక జీవితం. పేదవాడికి దేవాలయం ఒక ఆశ్రయం, ఒక ఓదార్పు. పండుగలు జీవన ఉత్సవాలు. శుభకార్యాలు, దుఃఖకార్యాలు అన్నీ మతంతో ముడిపడి ఉన్నాయి. ఈ వాస్తవాన్ని అర్థం చేసుకోకుండా మతాన్ని అవహేళన చేయడం అంటే ప్రజల జీవన విధానాన్నే అవహేళన చేయడమే. ప్రజలు దాన్ని క్షమించలేదు.

ఇదే సమయంలో బీజేపీ మతాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవడంలో ఏ మాత్రం సంకోచించలేదు. విశ్వాసాన్ని గౌరవిస్తున్నట్టు చూపింది, ఆచారాలను తన రాజకీయ వ్యూహంలో భాగం చేసుకుంది. వామపక్షాలు మతాన్ని పూర్తిగా పక్కన పెట్టమని చెప్పాయి; బీజేపీ మాత్రం మతాన్ని రాజకీయ శక్తిగా మార్చుకుంది. ఇక్కడే ప్రజల భావోద్వేగాలు ఎవరి వైపు మొగ్గు చూపాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇవన్నీ సరిపోనట్లు, కమ్యూనిస్టు పార్టీల అంతర్గత చీలికలు, సిద్ధాంత స్వచ్ఛత పేరుతో జరిగిన విభజనలు ప్రజల్లో ఒక ప్రతికూల అభిప్రాయాన్ని బలపరిచాయి. సీపీఐ, సీపీఐ(ఎం), తదుపరి ఉపచీలికలు ఇవన్నీ ప్రజలకు అర్థం కాని వాదాల్లా కనిపించాయి. ఎవరు నిజమైన మార్క్సిస్టులు? ఎవరు ద్రోహులు? ఎవరు రివిజనిస్టులు? అనే ప్రశ్నలు ప్రజలకు ముఖ్యం కాదు. ప్రజలకు కావాల్సింది వారి జీవితాల్లో మార్పు. స్థిరమైన రాజకీయ ప్రత్యామ్నాయం. కానీ వామపక్షాలు తమ అంతర్గత యుద్ధాల్లో మునిగిపోయాయి. దీని ఫలితంగా విశ్వసనీయత కోల్పోయాయి. గతితార్కిక భౌతికవాదం అనే సిద్ధాంతం పుస్తకాలకే పరిమితమైంది. అది ప్రజల అనుభవాలకు, వారి భాషకు, వారి రోజువారీ జీవితానికి అనుసంధానం కాలేదు. సెమినార్లు, సదస్సులు, పత్రికా వ్యాసాల్లో అది బతికింది. కానీ వీధిలో, పొలంలో, కర్మాగారంలో, గ్రామంలో అది ప్రజల ఆయుధంగా మారలేదు. మార్క్సిజం ఒక జీవంత సిద్ధాంతం కావాల్సిన చోట, ఒక అకడమిక్ భావజాలంగా మారిపోయింది. ఇది వామపక్షాల పరాజయంలో కీలక పాత్ర పోషించింది. ఈ అన్ని వైఫల్యాల ప్రతిబింబమే ఈ రోజు కేరళలో కనిపిస్తోంది. వామపక్షాల చివరి కోటగా భావించిన రాష్ట్రంలో కూడా పరిస్థితి మారుతోంది. అక్షరాస్యత, ఆరోగ్యం, భూసంస్కరణలు వంటి గొప్ప విజయాలు ఉన్నప్పటికీ, రాజకీయంగా వామపక్షాలు ఒత్తిడిలో ఉన్నాయి. మత సంస్థల ప్రభావం పెరుగుతోంది. బీజేపీ తన స్థావరాన్ని విస్తరిస్తోంది. కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశాలపై చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పార్టీ నేతలకు "మతపరమైన అంశాలపై ఆచితూచి మాట్లాడాలి" అని హితవు చెప్పాల్సి రావడం ఒక రాజకీయ సంకేతం. మతాన్ని నిర్లక్ష్యం చేయలేమన్న అంగీకారం అది. బీజేపీ ప్రభావాన్ని తక్కువ అంచనా వేయడం ప్రమాదమన్న హెచ్చరిక కూడా అది.

దేశవ్యాప్తంగా బీజేపీ విస్తరణకు వామపక్షాల వైఫల్యమే కారణమా అన్న ప్రశ్నకు సమాధానం సరళంగా "అవును" లేదా "కాదు" అని చెప్పలేం. కానీ వామపక్షాలు తమ రాజకీయ బాధ్యత నుంచి తప్పించుకోలేవు. కులాన్ని, మతాన్ని, ప్రజల భావోద్వేగాలను, సామాజిక గుర్తింపులను సీరియస్‌గా తీసుకోకపోవడం బీజేపీకి అవకాశం ఇచ్చింది. ప్రజల మధ్య ఉన్న అసంతృప్తిని, గౌరవాభిలాషను, భద్రతా భయాలను బీజేపీ తన రాజకీయంగా మలచుకుంది. వామపక్షాలు మాత్రం వాటిని "తప్పుడు చైతన్యం" అని పక్కన పెట్టాయి.

ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, ఈ ఆలస్యమైన ఆత్మపరిశీలన వామపక్షాలకు పునర్జన్మనిస్తుందా? లేక ఇది చరిత్రలో ఒక చివరి స్వీకారంగా మిగిలిపోతుందా? మార్గం లేకపోలేదు. కానీ ఆ మార్గం అహంకారాన్ని విడిచిపెట్టి, భారతీయ వాస్తవాలను సంపూర్ణంగా అంగీకరించినప్పుడే కనిపిస్తుంది. కులం ఉంది, మతం ఉంది, విశ్వాసం ఉంది ఈ వాస్తవాలను ఒప్పుకోకుండా సమానత్వం సాధ్యం కాదు. అంబేద్కర్‌ను పూర్తిగా స్వీకరించకుండా భారత సమాజాన్ని అర్థం చేసుకోవడం అసాధ్యం. మార్క్సిజాన్ని ప్రజల భాషలోకి తీసుకెళ్లకుండా అది ప్రజల సిద్ధాంతంగా మారదు.

భారత రాజకీయాలు సిద్ధాంతాల ప్రయోగశాలలు కావు. అవి ప్రజల జీవితాలతో ముడిపడి ఉంటాయి. ప్రజలను అర్థం చేసుకోలేని ఏ ఉద్యమమైనా, ఎంత గొప్ప చరిత్ర ఉన్నా, చివరికి ఒంటరిగా మిగిలిపోతుంది. మరియం అలెగ్జాండర్ బేబీ చేసిన వ్యాఖ్యలు ఒక హెచ్చరికగా మిగిలిపోతాయా, లేక ఒక కొత్త ఆరంభానికి నాందిగా మారతాయా అన్నది వామపక్షాల చేతుల్లోనే ఉంది. ప్రజలతో మళ్లీ అనుసంధానం సాధించగలిగితేనే భారత వామపక్షాలకు భవిష్యత్తు ఉంటుంది, లేదంటే అవి తమ గత గౌరవాల జ్ఞాపకాలతోనే సంతృప్తి పడాల్సి వస్తుంది.

## చిలకలగూడ డివిజన్ బరిలో రమేష్

**హైదరాబాద్, వెలుతురు ఫిబ్రవరి 27:**
రానున్న జిహెచఎంసి ఎన్నికల్లో చిలకలగూడ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా డి. రమేష్ పోటీ చేయనున్నట్లు సమాచారం. ఎన్నికల బరిలో నిలవడానికి ఆయన ఇప్పటికే సన్నాహాలు పూర్తి చేసినట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. సంఘ సేవకుడిగా, దేవాలయ కమిటీ ప్రతినిధిగా రమేష్‌కు స్థానికంగా మంచి పేరు ఉంది. చిలకలగూడ ప్రాంతంలో వ్యాపారవేత్తగా కొనసాగుతూ, అనేక నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ ప్రజల మనసులు గెలుచుకున్నారు. అవసరమైనప్పుడు "అన్నా అంటే నేనున్నాను" అంటూ ఆపన్నహస్తం అందించే వ్యక్తిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. రానున్న ఎన్నికల్లో రమేష్ పోటీ చేస్తే గెలుపు అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన అనుచరులు అభిప్రాయ పడుతున్నారు. సామాజిక నేపథ్యం, అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు ఆయనకు బలంగా నిలుస్తాయని చెబుతు న్నారు. చిలకలగూడ



డివిజన్ పునర్విభజనలో భాగంగా ఏర్పడిన కొత్త డివిజన్ కావడంతో రాజకీయంగా ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ అవకాశం కల్పిస్తే కార్పొరేటర్‌గా పోటీ చేసి విజయం సాధిస్తాననే నమ్మకం వ్యక్తం చేస్తున్నట్లు రమేష్ భీమా తెలిపారు. స్థానికంగా బలమైన పట్టుతో పాటు ప్రజాజీవితంలో ఎళ్ల తరబడి పనిచేసిన అనుభవం తనకు తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు.



మంచాలలో జేపీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రసంగిస్తున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం జేపీసీ అధ్యక్షుడు కంబాలపల్లి భాస్కర్

# మంచాలలో జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- ఇబ్రహీంపట్నం నియోజకవర్గ జేపీసీ అధ్యక్షుడు కంబాలపల్లి భాస్కర్**




మంచాల మండలం తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న జేపీసీ కుల సంఘాల నాయకులు

**మంచాల వెలుతురు ఫిబ్రవరి 27:**
మంచాల మండల కేంద్రంలో దండేటికార్ ఫంక్షన్ హాల్ లో ఇబ్రహీంపట్నం జేఏసీ అధ్యక్షులు కం బాలపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు ఈనెల18 తేదీ రోజు నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లికార్జున జాతర సందర్భంగా గణేష్ మౌనిక ను చాక లి వాడవు అని అహంకారంతో రెడ్డిలు కొంతమంది కాలుతో తన్ని పాప మరణానికి కారకులైన వారిపైన చట్టపరమైన చర్యతీసుకోవాలని కుల సంఘాలు పాల్గొని గణేష్ కుటుంబానికి తగు న్యాయం చేయాలని మంచాల తహసిల్దార్ గారికి మెమోరాండం అందజేశారు ప్రభుత్వం నింది తులపైన కఠినమైన చర్యతీసుకోవాలని ప్రజాసంఘాలు కుల సంఘనాయకులు ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నంమాజీ మార్కెట్ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య మా ర్కెట్ రజక సంఘం రాష్ట్ర నాయకులు అవుతపురంశ్రీరాములు బీఎస్పీ రాష్ట్రనాయకుడు ప ల్నాటి రాములు మంచాల మండలం జేఏసీ చైర్మన్ దంచుకో బిక్షపతి ఎమ్మార్పీఎస్ మండల అ ధ్యక్షుడు పల్నాటి సుధాకర్ బిఎస్పీ ఇబ్రహీంపట్నం అధ్యక్షుడు వంగల దుర్గాప్రసాద్ మంచాల మండలం రజక సంఘం అధ్యక్షుడు లొంగారి మల్లేష్ జేఏసీ మంచాల మండలం గౌరవ అధ్యక్షు డు సిహెచ్ గాలయ్య ఆకారం కృష్ణ నాయిని బ్రాహ్మణ సంఘం నాయకుడు అశ్వాల బాలరాజ్ లింగంపల్లి మాజీ సర్పంచ్ లు జంగయ్య రాచకొండ పరమేష్ బండలేమూర్ మాజీ ఉపసర్పంచ్ కిషన్ నాయక్ కాళ్ళ జంగయ్య జి యాదయ్య జి దేవేందర్ మొగిలి బాలరాజ్ బిక్షపతి రాములు తదితరులు పాల్గొన్నారు

# అందుబాటులోకి టెలిమానస్ సేవలు

**- విద్యార్థుల ఒత్తిడి, ఆందోళన, భయం లకు చెక్**

**- సేవలను వినియోగించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఉమా గౌరీ సూచన**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో కొనసాగుతున్న పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని టెలిమానస్ సేవలను విస్తృతంగా అందుబాటులో ఉంచామని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ప్రకటించింది. పరీక్షల ఒత్తిడి, ఆందోళన, భయం వంటి సమస్యలను ఎదుర్కొంటున్న విద్యార్థులు ఉచితంగా 14416 మరియు 1-800-891-4416 హెల్ప్‌లైన్ నంబర్లకు కాల్ చేసి నిపుణులైన కౌన్సిలర్ల సలహాలు పొందవచ్చని తెలిపారు. విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రతి పరీక్షా కేంద్రంలో టెలిమానస్ పోస్టర్లు ప్రదర్శించబడుతున్నాయి. అవసరమైతే ప్రత్యక్ష మానసిక ఆరోగ్య సేవలకు రిఫర్ చేసే సదుపాయం కూడా కల్పించబడింది. పరీక్షల అనంతరం ఫలితాల సమయంలో కూడా విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి పెరిగే అవకాశం ఉన్నందున టెలిమానస్ సేవలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ సేవలను వినియోగించుకోవాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని డాక్టర్ సి. ఉమా గౌరి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, మేడ్చల్‌మల్కాజ్గిరి జిల్లా సూచించారు.

# జెసిహెచ్ఎస్ఎల్ డైరీ ని ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్, వెలుతురు ఫిబ్రవరి 27:**
హైదరాబాద్‌లోని ది జర్నలిస్ట్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ (JCHSL) రూపొందించిన 2026 డైరీని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం రోజున తన చాంబర్‌లో ఆవిష్కరించారు. 1960లో స్థాపించబడిన ఈ చారిత్రాత్మక సొసైటీ తరఫున సభ్యుల వివరాలు, కాలనీల చరిత్ర, మీడియా సంబంధిత సమాచారంతో కూడిన డైరీని మొదటిసారిగా రూపొందించామని సొసైటీ అధ్యక్షుడు బ్రహ్మాండబేరి గోపరాజు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ కమిటీ సభ్యులు మంత్రిని శాలువాలతో సత్కరించగా, మంత్రి సొసైటీకి మరియు సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మిక్కిలినేని రవీంద్రబాబు, వైస్ ప్రెసిడెంట్ మసాదే లక్ష్మీనారాయణ, జాయింట్ సెక్రటరీ డా. చల్లా భాగ్యలక్ష్మి, ట్రెజరర్ భీమగాని మహేష్, డైరెక్టర్లు డి. కమలాకరాచార్య , ఎం.ఎస్.హెచ్. హాష్మీ పాల్గొన్నారు.

## సుమారు 2లక్షల50వేలతో సొంత నిధులతో సీసీ కెమెరాలు పెట్టించిన వైస్ చైర్మన్ గౌని




**హాలియా వెలుతురు ఫిబ్రవరి 27:**
ఇటీవల హాలియా మున్సిపాలిటీ లో 1వ వార్డు నుంచి గెలుపొందిన గౌని రాజా రమేష్ యాదవ్ (వైస్ చైర్మన్), తన సొంత నిధులతో సుమారు 2లక్షల50వేలతో 1వ వార్డ్ లో సీసీ కెమెరా లు ఏర్పాటు చేయించారు. ఈ సీసీ కెమెరాలను నల్గొండ జిల్లా ఎస్పీ, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందురు జైవీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజా రమేష్ యాదవ్ మాట్లాడుతూ ఈ సీసీ కెమెరాలు పెట్టంచడానికి ముఖ్య కారణం దొంగతనాలు జరగకుండా, మరియు మొన్న జరిగినటువంటి మర్డర్ సీసీ కెమెరాలు ఉండబట్టే పోలీస్ సిబ్బంది వాళ్ళు తొరగా పట్టుకోగలిగారు , ఇలాంటి సంఘటనలు పట్ల సీసీ కెమెరాలు చాలా పనికొస్తాయన్నారు. ఈ విషయంపై నల్లగొండఎస్పీ, సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ హాలియా సీఐ, ఎస్ఐ, పోలీస్ యంత్రంగం మొత్తం, నాయకులు, వార్డు ప్రజలు రాజా రమేష్ గారికి కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

# మంచాల ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యుల శిక్షణ పూర్తి

**- అధికారులను శాలువలతో ఘనంగా సన్మానించిన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు**



**మంచాల వెలుతురు ఫిబ్రవరి 27:**
మంచాల మండలం గ్రామ పంచాయతీ ఎన్నికలో నూతనంగా గెలుపొందిన వార్డు సభ్యులకు మంచాల మండలం ఎంపీడీవో కార్యాలయంలో 5 రోజులు శిక్షణ ఇవ్వటం పూర్తి అయ్యింది ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి వార్డు సభ్యుడు వార్డులో ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు రాకుండా చూసుకోవాలి ముఖ్యంగా త్రాగునీరు డ్రైనేజీ వీధిలైట్లు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందేలా చూడాలి అనిఅన్నారు వార్డు సభ్యులకు అధికా రులు సర్టిఫికెట్లు అందజేశారు అనంతరంశిక్షణ పొందిన వార్డు సభ్యులు అధికారులను శాలువా లతో ఘనంగా సన్మానించారు ఈకార్యక్రమంలో సూపర్డెంట్ అజీమ్ ఎంపీ ఓ ఉమాదేవి ఆరుట్ల గ్రామ కార్యదర్శి చిలుకల వెంకటేష్ వివిధ గ్రామాల కార్యదర్శులు ఆరుట్ల గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ నూకంరాజు ముదిరాజ్ వార్డు సభ్యులు పంది శేఖర్ కొండిగారి శ్రావణ్ అనంగళ్ళ జగన్నాథం మంకు మమత వినోద్ మంద మాధవి మోహన్ రెడ్డి పున్నం రాము రావుల జంగ య్య మానిపాటి భానుప్రసాద్ మాదుగుల బాలమని కృష్ణ గౌడ్ మొర్రి పద్మ ఐలయ్య మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ లాలగారి మన్నెమ్మ సాతిరిసత్యం వివిధ గ్రామాలవార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బజరంగ్ దళ్ శిక్షణ వర్గ ఏర్పాట్లపై సమీక్ష హిందువుల ఐక్యతే సమాజ బలం

**- జాతీయ అధ్యక్షుడు కిషన్ ప్రజాపతి పిలుపు**





**కుషాయిగూడ, ఫిబ్రవరి 27 వెలుతురు:**
మేడ్చల్‌మల్కాజ్గిరి జిల్లా సాయి దామంలో మార్చి 7 నుంచి 14 వరకు నిర్వహించనున్న అఖిలభారత బజరంగ్దళ్ శిక్షణ వర్గం (శిబిరం) ఏర్పాట్లపై శు క్రవారం సమీక్ష సమావేశం జరిగింది. ఉభయ తెలుగు రాష్ట్రాల పర్యటనలో భాగంగా బజరంగ్ దళ్ జాతీయ అధ్యక్షుడు కిషన్ ప్రజాపతి కుషాయిగూడకు విచ్చేసి స్థానిక నాయకులతో ఏర్పాట్ల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కుషాయిగూడ బస్ స్టాప్ సమీపంలో నిర్మాణంలో ఉన్న 54 అడుగుల హనుమాన్ విగ్రహాన్ని ఆయన సందర్శించారు. అనంతరం కుషాయిగూడ శివాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన కిషన్ ప్రజాపతి, నేటి యువత ధర్మ మార్గంలో నడవాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, హిందూ సమాజం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 'లవ్ జిహాద్' పేరుతో జరుగుతున్న ఘటనలపై జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. హిందువులను కులాల వారీగా విభజించి ఐక్యతను దెబ్బతీయడానికి జరుగుతున్న ప్రయత్నాలను అరికట్టేందుకు సంఘటితంగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దక్షిణ భారత్ బజరంగ్ దళ్ సంయోజక్ కుమారస్వామి, తెలంగాణ విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు రమేష్ బాబు, తెలంగాణ రాష్ట్ర బజరంగ్ దళ్ సంయోజక్ శ్రీకాంత్, భాగ్యనగర్ సంయోజక్ విశాల్, కుషాయిగూడ ప్రఖండ ప్రముఖ సాకేత్ అరుణ్, యశ్వంత్ సాగర్, రాగిరి వరుణ్ సాకేత్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన మహోన్నత గురువు లక్ష్మి నరసింహారెడ్డి.. - పురేందర్ రెడ్డి..



**కూకట్ పల్లి ఫిబ్రవరి 27 వెలుతురు:**
ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన మహనీయుడి గా లక్ష్మీ నరసింహ రెడ్డి పేరు ప్రతిష్ఠలు సంపాదించారని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనం పల్లి పురేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రగతి ధర్మారం గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు పెంటపర్తి లక్ష్మి నరసింహారెడ్డి పదవీ విరమణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, సహచర ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, విద్యార్థులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పురేందర్ రెడ్డి మాట్లాడుతూ, లక్ష్మి నరసింహారెడ్డి 34 సంవత్సరాల పాటు నిరంతరం. విద్యా సేవలో అంకితభావంతో పనిచేసి వేలాది మంది విద్యార్థులకు జ్ఞానం బోధించి, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. విద్యార్థులతో ఆటపాటలతో, సృజనాత్మక బోధన విధానాలతో విద్యను అందిస్తూ, సహచర సిబ్బందితో సమన్వయంతో ముందుకు సాగిన లక్ష్మి నరసింహారెడ్డి సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఆయన పదవీ విరమణ రోజును ఒక భావోద్వేగ క్షణంగా అభివర్ణిస్తూ, సమాజానికి చేసిన సేవలను ఎప్పటికీ మర్చిపోలేమని అన్నారు. లక్ష్మి నరసింహారెడ్డి దంపతులకు నిండా నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, వజ్ర శేఖర్ రెడ్డి, రమేష్, వెంకటేశ్వర్ రెడ్డి, జి. నర్సింగరావు, సుధాకర్ రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొని లక్ష్మి నరసింహారెడ్డి కి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎంపీ సురేష్ షెట్కర్‌కు కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక ధన్యవాదాలు

**- కామారెడ్డి జిల్లాలో జాతీయ రహదారి వంతెన నిర్మాణానికి నిధుల కోసం కృషి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఫిబ్రవరి 27**
కామారెడ్డి జిల్లాలో కొత్త జాతీయ రహదారులపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎంపీ సురేష్ షెట్కర్, కేంద్ర రహదారి రవాణా మంత్రిని నితిన్ గడ్కరీ కలిసి వినతిపత్రం సమర్పించిన నేపథ్యంలో దోమకొండ మండల కాంగ్రెస్ నాయకులు ఎంపీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ రహదారిలో భాగంగా కామారెడ్డి జిల్లాలోని బీటీఎస్ ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపాలని తమ తరఫున ఎంపీని కోరగా, ఆయన వెంటనే స్పందించి కేంద్ర మంత్రిని కలిసి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు నాయకులు వెల్లడించారు. ఈ విషయమై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ షెట్కర్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీకి కాంగ్రెస్ నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల్ గౌడ్, సర్పంచ్ ఐరేని నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అబ్రబోయిన స్వామి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు నల్లపు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి, మల్లారెడ్డి, మర్రి శేఖర్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.





# బాన్సువాడ,ఎల్లారెడ్డి, పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్ పి రాజేష్ చంద్ర






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఫిబ్రవరి 27**
జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఐపీఎస్ బాన్సువాడ పోలీస్ స్టేషన్ మరియు ఎల్లారెడ్డి డిఎస్పీ కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి, నేరాల నియంత్రణ, ప్రజల భద్రత మరియు పోలీస్ సేవల పనితీరుపై కీలక సూచనలు జారీ చేశారు. ఈ సందర్శనలో జిల్లా ఎస్పీ అధికారులు పోలీస్ స్టేషన్లలో తక్షణ చర్యలు, రాత్రి గస్తీ పెంపు, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన దర్యాప్తు, మరియు బాధితుల పట్ల మర్యాదా ప్రవర్తనకు అధికారులను ఆదేశించారు. అలాగే, టెక్నాలజీ వినియోగం ద్వారా నేర పరిశోధన వేగవంతం చేయడం, పోలీస్ సేవల నాణ్యతను మెరుగుపరచడం ముఖ్యంగా గుర్తుచేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డిఎస్పీ బి. విఠల్ రెడ్డి, ఎల్లారెడ్డి డిఎస్పీ ఎస్. శ్రీనివాస్ రావు, బాన్సువాడ ఎస్ హెచ్ ఓ శ్రీధర్, బాన్సువాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, బిచ్కుంద సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి, ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి మరియు ఇతర ఎస్ఐలు పాల్గొన్నారు.

## యాదాద్రి, జనగాం జిల్లాల కలెక్టర్ లను కలిసిన ఎంపీ చామల



**భువనగిరి, ఫిబ్రవరి 27 (వెలుతురు న్యూస్ ):**
యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,జనగాం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నీ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మార్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. జిల్లాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

# మైనారిటీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో నూతన జిల్లా కలెక్టర్ కు ఘన సన్మానం



**భువనగిరి,ఫిబ్రవరి 27 (వెలుతురు న్యూస్ ):**
యాదాద్రి భువనగిరి, జిల్లా నూతన కలెక్టర్ గా విచ్చేసిన అనురాగ్ జయంతి ని,తెలంగాణ మైనారిటీ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు కలిసి,పుష్ప గుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మైనారిటీ ఎంప్లాయిస్ యూనియన్ నేతలను ఉద్దేశించి మాట్లాడుతు,రంజాన్ మాసం లొ మైనారిటీ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పించిందని అన్నారు.అదే విధంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం లొ వివిధ శాఖలలో పని చేసె మైనారిటీ ఉద్యోగులు తనకు సహకారం అందజేసి నిజాయితీ గా,నిబద్ధత తో పని చేయాలనీ సూచించారు.అదే విధంగా,అందరం కలిసి ప్రజా ప్రభుత్వం లొ పేద ప్రజలకు సహాయ సహకారాలు అందజేయాలని కోరారు.అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా మైనారిటీ ఎంప్లాయిస్ యూని యన్,లాయక్ అలీ డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ అహ్మద్ జమాల్ షరీఫ్ ఫారోఖి మాట్లా డుతూ,జిల్లా కలెక్టర్ కి మా మైనారిటీ డిపార్ట్మెంట్, తరఫున పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు.జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో, ఎంప్లాయిస్ యూనియన్ ట్రెజరర్ సయ్యద్ సఫియోద్దీన్,కార్యదర్శి ఎండీ అఫ్జల్,ఎండీ ఫారూఖ్, నాయకులు ఎండీ ఖయ్యూమ్, మజీద్,జాఫర్,ఎండీ జానీ తదితరులు పాల్గొన్నారు.

## నార్కట్పల్లి పట్టణానికి చెందిన బోడ చంద్రశేఖర్ (ధోని) వారి చెల్లెలి వివాహ వేడుకల్లో బత్తుల ఉషయ్య



**నార్కట్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 27:**
నార్కట్ పల్లి పట్టణ కేంద్రానికి చెందిన బోడ యాదమ్మ శ్రీను దంపతుల కుమార్తె పరమేశ్వరి వివాహ వేడుకల్లో పాల్గొని ఆ నవదంపతులని ఆశీర్వదించిన. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య గౌడ్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సట్టు సత్తయ్య, సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్, ఎల్లారెడ్డిగూడ ఉపసర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి, 6వ వార్డు మెంబర్ బకరం జనార్ధన్, ప్రైమ్ న్యూస్ రిపోర్టర్ బండారు చందు, నార్కట్పల్లి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగాల దేవేందర్ తదితరులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుకలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య జరిగాయి.

## నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**నార్కట్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 27:**
నార్కట్ పల్లి పట్టణ కేంద్రానికి చెందిన చిట్యాల రవిచంద్ర నూతన గృహప్రవేశం కార్యక్రమానికి వెళ్ళి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. అశోక్ రెడ్డి దుబ్బ రవికుమార్ మంద మహేష్ ఎస్ కే జానీ అయితరాజు రాజేష్ బెల్లీ సందీప్ తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో పోరాడుతున్న సభ్యునికి టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) అండ

### -ఆర్థిక సహాయం అందించిన నాయకత్వం




**ఖమ్మం, వెలుతురు ఫిబ్రవరి 27:**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (హెచ్2843) ఖమ్మం జిల్లా కమిటీ తమ సభ్యుని సంక్షేమం విషయంలో మానవత్వాన్ని చాటుకుంది. తీవ్ర అనారోగ్యంతో ఖమ్మం నగరంలోని కార్తీక్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మర్కారపు (బస్టాండ్) రమేష్‌ను జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్ ఆధ్వర్యంలో నాయకులు పరామర్శించి సంఘం తరపున ఆర్థిక సహాయం అందజేశారు. సభ్యుల కష్టసుఖాల్లో తోడుగా నిలవడం తమ కర్తవ్యమని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రమేష్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, యూనియన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వైద్యుల నుంచి రమేష్ ఆరోగ్య పరిస్థితి వివరాలు తెలుసుకున్న నాయకులు, మెరుగైన చికిత్స అందించాలని ఆసుపత్రి యాజమాన్యాన్ని కోరారు. అవసరమైన పరీక్షలు, చికిత్సలు సమగ్రంగా చేపట్టి త్వరగా కోలుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జర్నలిస్టుల సంక్షేమమే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (హెచ్ – 2843) ధ్యేయమని, అత్యవసర సమయంలో సంఘం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కందరబోయిన నాగకృష్ణ, ఈసీ సభ్యులు ఓరుగంటి కిరణ్, లింగాల రామ్మూర్తి, కొణతాలపల్లి నాగేశ్వర రావు, టీబీజేఏ జిల్లా కోశాధికారి కాసోజు శ్రీధర్, నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్, పట్టణ కార్యదర్శి కప్పల మధు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ తదితరులు పాల్గొని ఐక్యతను చాటుకున్నారు.

## మరణ శాసనం రాస్తున్న నల్గొండ చౌరస్తా

### - మేడి క్రిష్ణ బిఆర్ఎస్ నాయకులు



**నార్కట్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 27:**
గత కేసీఆర్ గారి ప్రభుత్వంలో నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో డబుల్ రోడ్, సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభించి పనులు మొదలు పెడితే ఇప్పటి ప్రభుత్వం 25నెలల కాలం నుండి రోడ్ పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేయటం వల్ల ఒక నిండు ప్రాణం పోయింది. ఇదే ప్లేస్లో ఐదు సంఘటన. గతం లో 40 రోజుల కింద కూడా ఇదే మాదిరిగా జరిగిన ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. అయిన పాలకులకు కనువిప్పు కలగటం లేదు. అని ఎల్లారెడ్డి గూడెం కి చెందిన బి ఆర్ ఎస్ నాయకుడు మేడి కృష్ణ కొనియాడారు.

## చనిపోయిన కుటుంబాలకు న్యాయం చేయాలని నార్కట్పల్లి చౌరస్తాలో అఖిలపక్ష ధర్నా

- రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న అక్రమార్కులను రోడ్డు పైకి వచ్చి రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు కొనసాగించకుండా చూడాలి
- ఒక షాపు ఉంటే దాని ముందు ఇంకో షాప్‌కి కిరాయి ఇదే దందా నార్కట్ పల్లి లో



**నార్కట్పల్లి, వెలుతురు ఫిబ్రవరి 27:**
నార్కట్పల్లి నల్గొండ చౌరస్తా వద్ద ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో గురువారం రాత్రి భారీ ధర్నా నిర్వహించారు. దఅసంపూర్తిగా ఉన్న రోడ్డు పనుల కారణంగా లారీ అతివేగంగా వచ్చి రోడ్డుపక్కన ఉన్న షాపులపైకి దూసుకెళ్లిన ఘటనలో మేడి కృష్ణ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన అఖిలపక్ష నాయకులు పెద్ద ఎత్తున చౌరస్తాలో రోడ్డుపై కూర్చొని నిరసన తెలిపారు. ధర్నా సందర్భంగా పోలీసులు నాయకులను రోడ్డుపై నుంచి లేపే ప్రయత్నం చేయడంతో స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. నాయకులు మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా నార్కట్పల్లిలో రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోవడంతో వరుస ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రోడ్లు భవనాల శాఖ మంత్రికి చెందిన సొంత మండలంలోనే రోడ్లు సరిగా లేక ప్రమాదాలు జరగడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఘటనలో మృతి చెందిన కుటుంబాలను ఇప్పటివరకు ప్రభుత్వ ప్రతినిధులు ప రా మ ర్శిం చ క పో వ డ ం దురదృష్టకరమని అన్నారు. అఖిలపక్షం ప్రధాన డిమాండ్లు మృతి చెందిన కుటుంబాలకు రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి నార్కట్పల్లిలో అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి గ్రామాల కనెక్టివిటీ రోడ్లను అభివృద్ధి చేయాలి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీజేపీ మండల అధ్యక్షుడు మెడబోయిన శ్రీనివాస్ యాదవ్, నోముల నాగరాజు, వడ్డేపల్లి నాగరాజు, ఎడ్ల మహాలింగం, నడింపల్లి శ్రవణ్ కుమార్, నీళ్లకంటి శ్రీకాంత్, మహేందర్, వడ్డగోని రామలింగం, పాలకూర రమేష్, మాదాసు నరేష్, గోదాల వెంకట్ రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్పంచులకే నిధుల కేటాయింపుపై బీఆర్ఎస్ సర్పంచుల ఆగ్రహంధర్నా



**గుండాల ఫిబ్రవరి 27 (వెలుతురు):**
గుండాల మండలంలో గ్రామాల అభివృద్ధి విషయంలో రాజకీయ వివక్ష చూపుతున్నారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో వద్ద ధర్నా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు గెలుపొందినప్పటికీ, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులకు మాత్రమే నిధులు కేటాయిస్తూ,మిగతా గ్రామాలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచులు ఎంపీడీవో చండీరాణికి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఇటీవల విడుదలైన అభివృద్ధి నిధులను అన్ని గ్రామపంచాయతీలకు సమానంగా కేటాయించాలని డిమాండ్ చేశారు. రాజకీయాల కారణంగా గ్రామాల అభివృద్ధిని అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. మాజీ జెడ్పిటిసి మందాడి రామకృష్ణారెడ్డి, గడ్డమీద పాండరీ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావులేకుండా సమానత్వంతో వ్యవహరించాలని కోరారు. నిధుల కేటాయింపులో తేడాలు చూపడం సరైంది కాదని, ఇదే విధానం కొనసాగితే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అవసరమైతే కోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం నిధులు వస్తాయని ఆశతో ఎదురుచూస్తున్న సమయంలో ఈ విధమైన వివక్షాత్మక వైఖరి ప్రజల ఆశలను దెబ్బతీస్తోందని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్లు గడ్డమీద మహోదయ, బ్రాహ్మణపల్లి ఆలకుంట్ల సుధాకర్, పాచిల్ల సర్పంచ్ మహేష్, వెల్మజాల సర్పంచ్ కురిమిళ్ల కవిత శ్రీను, తురకల శాపురం సర్పంచ్ లిల్లీ గణేష్, నాయకులు నాగేష్, గోపాల్ దాస్, వెంకటయ్య, వట్టిపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నేషనల్ హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్మెంట్ ప్రోగ్రాము (NHDP) క్రింద కుమ్మర కులస్తులకు, చేతివృత్తిదారులకు ప్రోత్సాహం కల్పిస్తూ వృత్తి నైపుణ్యాభివృద్ధి, బ్యాంకు రుణాల సులభ లభ్యత, మరియు బహుళ ప్రయోజనాలు కలిగిన ఆర్టిసన్ కార్డు పొందుటపై అవగాహన కార్యక్రమం



**సూర్యాపేట ఫిబ్రవరి 27 వెలుతురు:**
తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (TRKS) ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా లోని స్థానిక పద్మశాలీ భవనంలో సుమారు 30-40 మంది సభ్యులను గ్రూపులుగా విభజించి వివిధ విభాగాలలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో అధికారుల చేత వృత్తి శిక్షణ అందించబడింది. ఈ సందర్భంగా హ్యాండీక్రాఫ్ట్స్ ఆర్టిసన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి దివ్య రావు మేడం గారి సూచనలతో అధికారులు వెంకటేశ్వర్లు, ప్రవీణ్ కుమార్ మరియు బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ శివ రుణాల పొందుట విధానం,ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు గురించి వివరించారు. అదేవిధంగా డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనేస్షన్ (DRDO) అధికారి సురేష్ కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (TRKS) రాష్ట్ర నాయకులు వై. వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం గారు, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు సలిగంటి నాగయ్య గారు,ఉపాధ్యక్షులు దరిపల్లి వెంకన్న, వావిలాల ప్రభాకర్, సలిగంటి మోహన్, సలిగంటి ఉప్పలయ్య, నీలకంఠం దయాకర్ మరియు కుండల వృత్తిదారులు,కుండల అమ్మకందారులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమాలను రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నిర్వహించాలని నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం ఇంచార్జి జమ్మిసెట్టి వేణుగోపాల్, జిల్లా కమిటీ సభ్యులు కమిశెట్టి శ్రీనివాస్, ఆరూరి బాలనర్సయ్య, నాయకులు కమిశెట్టి రామకృష్ణ, చండూర్ మండలం అధ్యక్షులు యర్రజల్లా రమేష్, చండూర్ మండలం ఎరుకొండ శేఖర్ మరియు కులస్థులు అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రము లో 33 జిల్లాలో కుమ్మరుల కు అవగహన సదస్సు లు ను ఏర్పాటు చేయాలి అని అధికారులకు విన్నవించడం జరిగింది.

## ఆపత్కాలంలో పేదలకు అండగా సీఎం సహాయనిధి

### - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా. సిద్ధం ఉజ్వల్ రెడ్డి...



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 27:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కును లబ్ధిదారుడికి అందజేశారు. మాణిక్ ప్రభు వీధికి చెందిన భాను ప్రకాష్‌కు రూ.50,000 విలువైన చెక్కును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా. సిద్ధం ఉజ్వల్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి అందించారు. ఈ సందర్భంగా డా. సిద్ధం ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని, అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న నిరుపేదలకు ఈ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని బలోపేతం చేసి మరిన్ని వ్యాధులకు ఉచిత చికిత్సను అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ , సెట్విన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి మరియు డా. సిద్ధం ఉజ్వల్ రెడ్డి లకు లబ్ధిదారుడు భాను ప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి, పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి, దశరథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వ ప్రత్యేక శిక్షణ

### - సంగారెడ్డిలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస్ కేంద్రంలో ఐదు రోజుల శిబిరం...



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 27:**
గ్రామాల అభివృద్ధి, పారదర్శక పాలన లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఎన్నికైన సర్పంచులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. గ్రామీణ స్థానిక సంస్థల బలోపేతానికి, సర్పంచులు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహించేందుకు అవసరమైన పరిపాలనా అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా అధికారులు తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో ఈ శిక్షణ కార్యక్రమం సంగారెడ్డిలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస్ కేంద్రంలో ఐదు రోజులపాటు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన నూతన సర్పంచులు ఈ శిబిరంలో పాల్గొంటున్నారు. గ్రామీణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సర్పంచుల అధికారాలు, విధులు, బాధ్యతలపై సమగ్రంగా అవగాహన కల్పిస్తున్నారు. శిక్షణలో భాగంగా ముందుగా మాస్టర్ ట్రైనర్లకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి, వారి ద్వారా సర్పంచులకు పాఠాలు బోధిస్తున్నారు. గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, వార్షిక బడ్జెట్ తయారీ, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు విధానం, నిధుల సమర్థ వినియోగం, లెక్కల నిర్వహణలో పారదర్శకత, గ్రామ సభల నిర్వహణ విధానం, ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై సవివరంగా మార్గనిర్దేశం చేస్తున్నారు. అలాగే గ్రామ స్థాయిలో తలెత్తే సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించే విధానం, శానిటేషన్, తాగునీరు, విద్యుత్, రహదారులు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాల్సిన విధానాలపై అధికారులు వివరించారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించడం, గ్రామస్థులతో సమన్వయం కలిగి పనిచేయడం అవసరమని సూచించారు. గ్రామాల సమగ్రాభివృద్ధి, పారదర్శక మరియు ప్రజాపాలన బలోపేతానికి ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందని సంబంధిత అధికారులు తెలిపారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాల అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ శాఖ అధికారులు, శిక్షకులు మరియు ఇతర సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ స్కీం(NMMSS) ఉపకార వేతనానికి ఎంపికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని

**మోత్కూర్, ఫిబ్రవరి 27,(వెలుతురు న్యూస్ ):**



ఎనిమిదవ తరగతి విద్యార్థులకు జాతీయస్థాయిలో ఇచ్చే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ ఉపకార వేతనానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోత్కూరు విద్యార్థిని తాటి శ్రీనిధి ఎంపికయ్యారు. ఈ పథకం కింద తొమ్మిదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు నాలుగు సంవత్సరాల పాటు సంవత్సరానికి 12 వేల రూపాయల ఉపకార వేతనం అందుకుంటారు. ఈ సందర్భంగా తాటి శ్రీనిధిని ప్రధానోపాధ్యాయులు అరవిందరాయుడు,ఉపాధ్యాయ బృందం అభినందించారు

## పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్





**మోత్కూర్, ఫిబ్రవరి27, (వెలుతురు న్యూస్ ):**
మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ భాస్కర్ రావు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన వెంట స్థానిక తహశీల్దార్ పి జ్యోతి,మున్సిపల్ కమిషనర్ కే సతీష్ కుమార్,పరీక్ష కేంద్రం చీఫ్ సూపర్ ఇండెంట్ పి విజయలక్ష్మి,డివో కవిత, సిట్టింగ్ స్క్వాడ్ స్థానిక డిప్యూటీ తహసిల్దార్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి లు ఉన్నారు.

## సైబర్ క్రమ్ నిందితుడి అరెస్ట్

**హైదారాబాద్,ఫిబ్రవరి27( వెలుతురు):**
అంతర్జాతీయ సైబర్ క్రైమ్ నిందితుడిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. కంబోడియా నుంచి వస్తుండగా చెన్నై విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని విశాఖకు చెందిన పెదపూడి ప్రసన్నకుమార్‌గా గుర్తించారు. ఇతడిని మ్యాట్రిమోనియల్, క్రిప్టో ఇన్వెస్ట్ మోసం కేసులో ప్రధాన సూత్రధారిగా గుర్తించారు. ఓ మ్యాట్రిమోనియల్ వెబ్‌సైట్‌లో నకిలీ ప్రొఫైల్ సృష్టించి, బాధితులతో పరిచయం ఏర్పరచుకొని, యువతిగా నటిస్తూ పెళ్లి చేసుకుంటానన్న హామీతో మోసాలకు పాల్పడినట్లు పోలీసులు విచారణలో తేల్చారు. నకిలీ క్రిప్టో ట్రేడింగ్ ద్వారా పెట్టుబడి పెట్టాలని ప్రలోభాలకు గురిచేసినట్లు గుర్తించారు. ఒకరి నుంచి రూ.11 లక్షలు కాజేసినట్లు విచారణలో తేలింది. దాదాపు 400 నుంచి 500 అక్రమ సిమ్ కార్డులు సేకరించి ఫేక్ అకౌంట్లు తెరిచినట్లు విచారణలో వెలుగులోకి వచ్చింది.

## రాష్ట్రంలో కేన్సర్ నివారణ దిశగా మరో ముందడుగు


**హైదరాబాద్,ఫిబ్రవరి27( వెలుతురు):**
సర్వైకల్ కేన్సర్ నివారణెలి లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ చేపట్టనున్నారు. కింగ్ కోఠి డిస్ట్రిక్ట్ హాస్పిటల్‌లో శనివారం ఉదయం 11 గంటలకు వ్యాక్సినేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4 లక్షల మంది బాలికలకు వ్యాక్సిన్ ఇవ్వనున్నట్లు ఆరోగ్యశాఖ తెలిపింది.

# గ్రేట్ జాబ్... ఈఓ సాబ్...

- అత్యద్భుతంగా , విజయవంతంగా యాదగిరిగుట్ట వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణ
- యాదగిరిగుట్ట ఈ ఓ గా భవాని శంకర్ బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకే స్వామివారి బ్రహ్మోత్సవాలు
- ఉత్సవాల నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యనిర్వాహణాధికారి
- అద్భుతంగా యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాల నిర్వహణ
- అన్ని శాఖలను సమన్వయం చేస్తూ అధికారులు, సిబ్బంది సహకారంతో అద్భుతంగా జరిగిన బ్రహ్మోత్సవాలు
- సామాన్య భక్తుల నుండి ప్రభుత్వ పెద్దలు ఉన్నతాధికారుల వరకు అందరి మెప్పు పొందేలా ఉత్సవాల నిర్వహణ.
- యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాల వైభవం నలు దిశల చాటేలా అద్భుతమైన ఏర్పాట్లు ...పకడ్బందీ గా నిర్వహణ
- ఈవో భవాని శంకర్ తో పాటు ఆలయ అధికారులు, సిబ్బందిపై ప్రశంసల జల్లు







*యాదగిరిగుట్ట దేవస్థానం ఈవోగా ఆయన బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకే వచ్చిన అత్యంత ప్రతిష్టాత్మకమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యద్భుతంగా నిర్వహించి తనదైన ముద్రవేశారు ఆ అధికారి ... దేవస్థానంలోని అన్ని శాఖలను సమన్వయం చేస్తూ, జిల్లాలోని ఉన్నతాధికారులు, ఇతర శాఖల సహకారంతో ఆలయ అధికారులను , సిబ్బందిని ఏకతాటిపై నడిపించి యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాల వైభవాన్ని నలు దిశలా చాటారు . ఆయన మరెవరో కాదు... ఆయనేయాదగిరిగుట్ట దేవస్థానం కార్యనిర్వహణాధికారి భవాని శంకర్....*

**యాదగిరిగుట్ట , వెలుతురు ( ఫిబ్రవరి 27 )**

### బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకే బ్రహ్మోత్సవాలు....

యాదగిరిగుట్ట ఆలయ ఈవో గా భవాని శంకర్ బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకే యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలు వచ్చాయి. దీంతో ఆయన స్వామివారి బ్రహ్మోత్సవాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఉత్సవాలను అద్భుతంగా నిర్వహించడంలో విజయవంతమయ్యారు. 11 రోజులపాటు జరిగే ఉత్సవాలను ఏ విధంగా నిర్వహించాలి ఏ ఏర్పాట్లు చేయాలి అనే అంశాలపై ఆలయ అధికారులతో చర్చించారు. గతంలో ఉత్సవాలు ఏలా జరిగాయి. ఉత్సవాల నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులు, సవాళ్లు ఏమిటి అనే అంశాలపై దృష్టి కేంద్రీకరించారు . ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆధ్యాత్మిక క్షేత్రం యాదగిరిగుట్ట వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యద్భుతంగా విజయవంతంగా నిర్వహించాలనే పట్టుదలతో ఈవో భవాని శంకర్ ఉత్సవాల ప్రారంభానికి ముందు నుండే ప్రత్యేకమైన కసరత్తును ప్రారంభించారు. ఇందుకోసం ఆయా శాఖల అధికారులతో ప్రత్యేక కమిటీలు వేసి వివిధ శాఖల అధికారులకు ప్రత్యేకమైన బాధ్యతలు అప్పగించారు. ఉత్సవాల నిర్వహణలో భాగంగా ఒక్కో అధికారికి ఒక్కో కీలకమైన బాధ్యత అప్పగిస్తూ అందర్నీ సమన్వయం చేస్తూ ముందుకు సాగారు.

### బ్రహ్మోత్సవాలకు భారీ ఏర్పాట్లు....

యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలకు కనివిని ఎరుగని రీతిలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. పూర్తిస్థాయిలో బ్రహ్మోత్సవాలపై ఈవో భవాని శంకర్ దృష్టి పెట్టారు. ముందుగా రెండు తెలుగు రాష్ట్రాల తో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలలో యాదగిరిగుట్ట వార్షిక బ్రహ్మోత్సవాల ప్రచారంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. కరపత్రాలు , ఆహ్వాన పత్రికలు, స్వాగత తోరణాలు, ఫ్లెక్సీలు తదితర అనేక మార్గాల ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేయించారు . గుట్టకు వచ్చే భక్తులు అందరికీ సరిపోను విధంగా స్వామివారి లడ్డూ పులిహోర ప్రసాదాల తయారీ, లైటింగ్, సౌండ్ సిస్టం ఏర్పాటు, పారిశుధ్యం , మంచినీటి వసతి, వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాదం అందించే ఏర్పాట్లు తదితర అంశాలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఎక్కడ ఏ ఇబ్బందులు లేకుండా ఈవో భవాని శంకర్ ప్రత్యేకంగా కృషి చేశారు. బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టాలైన ఎదుర్కోలు, స్వామి వారి కళ్యాణం , రథోత్సవ కార్యక్రమాలపై మరింతగా దృష్టి కేంద్రీకరించారు. ఎదుర్కోలు ఘట్టాన్ని అత్యంత వైభవంగా నిర్వహించిన అనంతరం మర్నాడు జరిగే స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. సామాన్య భక్తులు మొదలు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, మంత్రులు వి వి ఐ పి లు, వీఐపీలు, ఉన్నతాధికారులు అందరికీ ఎక్కడా ఏ లోటు రాకుండా తగిన ఏర్పాట్లు చేశారు. ప్రధానంగా సామాన్య భక్తులు ఎలాంటి ఇబ్బంది పడకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసి , తగిన సౌకర్యాలను కల్పించారు. దీంతో ఉత్సవాలలో ప్రధాన ఘట్టాలైన స్వామి వారి కళ్యాణ మహోత్సవం , రథోత్సవం కన్నుల పండుగగా అత్యద్భుతంగా ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా కొనసాగాయి.

### భక్తులందరికీ అన్న ప్రసాదం ...

యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలకు పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులందరికీ అన్నప్రసాద పంపిణీలో ఎక్కడ ఏ లోటు జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఇక్కడికి వచ్చే భక్తులు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించడానికి భక్తితో పెద్ద ఎత్తున అన్న ప్రసాద విభాగానికి తరలివస్తారు. ముఖ్యంగా వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజు పెద్ద ఎత్తున తరలివచ్చే భక్తుల కోసం, ఎంతమంది భక్తులు వచ్చినా సరిపోయే విధంగా అన్నప్రసాదాన్ని పెద్ద ఎత్తున పంపిణీ చేశారు. దీంతో పాటుగా భక్తులు ఎంతగానో ఇష్టపడే లడ్డు , పులిహోర ప్రసాదాలను భక్తుల రద్దీ మేరకు భారీ స్థాయిలో తయారు చేయించి భక్తులకు అందించారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకున్నారు .

### విద్యుత్ కాంతులతో దేదీప్యమానంగా వెలిగిపోయిన యాదగిరిగుట్ట మహా క్షేత్రం...

లైటింగ్, సౌండ్ సిస్టం పై ప్రత్యేక శ్రద్ధ వహించిన ఈవో భవాని శంకర్ ఆలయ అధికారులు విద్యుత్ కాంతులతో యాదగిరిగుట్ట క్షేత్రం దేదీప్యమానంగా వెలిగిపోయేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఎక్కడికక్కడ సౌండ్ పరంగా ఎక్కడ ఇబ్బంది రాకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. కొండపైన ప్రతిరోజు జరిగే స్వామివారి అలంకార సేవలు ఇతర కార్యక్రమాల సందర్భంగా అర్చక స్వాములు స్వామివారి మహత్యాన్ని, క్షేత్ర వైభవాన్ని వివరిస్తారు. ప్రతిరోజు స్వామి వారి కీర్తనలు భక్తి గీతాలు వినిపిస్తారు. ఇదంతా కొండపైకి వచ్చే భక్తులే కాకుండా కొండ కింద పట్టణంలో కొండ చుట్టుపక్కల ఉన్న భక్తులు స్థానికులకు వినిపించాలనే ఉద్దేశంతో ప్రత్యేకమైన నాణ్యమైన సౌండ్ సిస్టంను ఏర్పాటు చేశారు. యాదగిరిగుట్ట చుట్టుపక్కల ప్రతి ఒక్క భక్తుడు వినేలా తగిన సౌండ్ సిస్టంను ఏర్పాటు చేశారు కొండపైన జరిగే ధార్మిక, సాహిత్య , సంగీత మహాసభలకు నాణ్యమైన సౌండ్ సిస్టం ను సిద్ధం చేశారు. యాదగిరిగుట్ట చుట్టుపక్కల సుమారు పది పదిహేను కిలోమీటర్ల నుండి ఎటువైపు నుండి చూసినా యాదగిరిగుట్ట క్షేత్రం విద్యుత్ కాంతులతో దేదీప్యమానంగా కనిపించేలా ప్రత్యేకమైన లైటింగ్ సిస్టం ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. యాదగిరిగుట్ట కొండకు ఏర్పాటుచేసిన లైటింగ్ సిస్టం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది . పట్టణంలో పెద్ద ఎత్తున రంగురంగుల విద్యుత్ కాంతులు ప్రసరించేలా లైటింగ్ సిస్టం ను ఏర్పాటు చేశారు . కొండ చుట్టూ కొండపైన వివిధ రకాల రంగురంగుల విద్యుత్ కాంతులు ఏర్పాటు చేయడంతో యాదగిరి గుట్ట క్షేత్రం అబ్బురపరిచేలా దేదీప్యమానంగా వెలిగిపోయింది

### అద్భుతం అనిపించేలా స్వామివారి కళ్యాణ మహోత్సవం ...

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా భక్తులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసే స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అర్ధరాత్రి వరకు కొనసాగిన స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని కొండపైన ఉన్న భక్తులు ఏ ప్రదేశంలో ఉన్నా దగ్గరగా వీక్షించేలా పెద్దపెద్ద స్క్రీన్లను ఏర్పాటు చేశారు. స్వామివారి కల్యాణోత్సవం వేదిక ముందు హాజరైన వి వి ఐ పి లు, విఐపి లకు ఇతర భక్తులందరికీ తగిన విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేశారు. కల్యాణోత్సవం రోజున సాయంత్రం వేళలో వర్షం కురిసినప్పటికీ ఆ వెంటనే ఎక్కడా ఏలాంటి ఇబ్బందులు జరగకుండా వేగంగా తగు చర్యలు తీసుకొని కల్యాణోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడంలో ఈవో భవాని శంకర్ ఆయన అధికారుల బృందం విజయవంతం అయ్యారని చెప్పవచ్చు. ఆ మరుసటి రోజు నిర్వహించిన మరో ప్రధాన ఘట్టమైన స్వామి వారి దివ్య విమాన రథోత్సవం అద్భుతం అనిపించేలా నిర్వహించారు. స్వామి వారు దివ్య విమాన రథంపై ఊరేగుతుండగా భక్తులు అధికారులు వీఐపీలు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు స్వామివారి నామస్మరణలో నిమగ్నమై నృత్యాలు చేశారు. ఆద్యంతం రథోత్సవం ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగింది. ఉన్నతాధికారులు సైతం స్వామివారి రథం ముందు భక్తి భావంతో మైమరచిపోయి నృత్యాలు చేయడం భక్తులను ఉత్సాహపరిచింది. ప్రధానంగా స్వామివారి కల్యాణోత్సవం , రథోత్సవంలో ఎక్కడ ఏ చిన్న అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయడంలో ఆలయ ఈవో అధికారుల బృందం కృతకృత్యులయ్యారు.

### కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు....

శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 11 రోజులపాటు జరిగిన ఉత్సవాలలో ఎక్కడ ఏ చిన్న అవాంఛనీయ ఘటన జరగకుండా ప్రత్యేకమైన భద్రత ఏర్పాట్లు చేసి, కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఇందుకోసం ఎప్పటికప్పుడు ఆలయ ఈవో భవాని శంకర్ పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడడమే కాకుండా, కొండపైన ఉన్న ఎస్పీఎఫ్, ప్రత్యేక పోలీసు సిబ్బందితో పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేశారు. మహిళలు, వృద్ధులు , చిన్న పిల్లలు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు పడకుండా పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టారు. అదనపు సిబ్బందిని మోహరించి భద్రతను కట్టుదిట్టం చేశారు. వాహనాల పార్కింగ్ లో ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకున్నారు. ప్రధానంగా స్వామివారి కళ్యాణ మహోత్సవం, రథోత్సవంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టారు.

### అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ ముందుకు సాగిన ఈవో....

యాదగిరిగుట్ట దేవస్థానం ఈవో భవాని శంకర్ బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్ని శాఖల అధికారులను సమన్వయం చేస్తూ, ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించడంలో విజయవంతం అయ్యారు . దేవదాయ శాఖ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణకు తీసుకోవాల్సిన అన్ని రకాల చర్యలపై పూర్తిస్థాయిలో శ్రద్ధ వహించారు. ఇటు యాదాద్రి జిల్లా కలెక్టర్ , పోలీసు ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ఉత్సవాల నిర్వహణ , భద్రతాపరమైన చర్యలపై ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగారు. దీంతోపాటుగా ఆలయ పరిధిలోని అన్ని శాఖల అధికారులను, సిబ్బందిని సమన్వయం చేస్తూ ఎక్కడ ఏ శాఖ పరంగా ఇబ్బందులు తలెత్తకుండా తగిన విధంగా చర్యలు తీసుకున్నారు. ప్రధానంగా పారిశుధ్యం, ప్రసాదాల తయారీ పంపిణీ, విద్యుత్తు, మంచినీటి సరఫరా తదితర శాఖల అధికారులతో మాట్లాడుతూ భక్తులకు ఎక్కడ ఏ చిన్న ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఇక్కడికి వచ్చే దాతలకు ప్రత్యేకంగా సహకారం అందిస్తూ వారికి ఎక్కడ ఏ లోటు రాకుండా సహకరించారు.

### సామాన్య భక్తులకు పెద్దపీట...

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారు భక్తులందరికీ ఇంటి ఇలవేల్పు. ఆయనను దర్శించుకుని, తరించాలని అనేకమంది భక్తులు సుదూర ప్రాంతాల నుంచి అనేక రకాల వ్యయ, ప్రయాసలకు ఓరుస్తూ ఇక్కడికి వస్తుంటారు. ప్రధానంగా స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఇక్కడికి వచ్చే భక్తుల సంఖ్య అధికంగా ఉంటుంది . ఇందులో ప్రధానంగా సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం ఈవో భవాని శంకర్ ఆయన అధికారుల బృందం ప్రత్యేకమైన చర్యలు తీసుకున్నారు. ఏ ఒక్క సామాన్య భక్తుడు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా స్వామివారిని దర్శించుకొని, బ్రహ్మోత్సవాలలో పాల్గొని తృప్తి చెందాలి అనే ఉద్దేశంతో వారికి ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు . ఎప్పటికప్పుడు దర్శనం క్యూలైన్ల వెంట ఈవో ఇతర అధికారుల బృందం పర్యటిస్తూ ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నాయా ? ఏమైనా లోటుపాట్లు జరుగుతున్నాయా? ఏవైనా సమస్యలు తలెత్తుతున్నాయా ? అనే అంశాలపై దృష్టి కేంద్రీకరిస్తూ వాటిని పరిష్కరిస్తూ ముందుకు సాగారు . వి విఐపి, వీఐపీలతో పాటు ఇక్కడికి వచ్చే సామాన్య భక్తులకు స్వామివారిని దర్శించుకుని బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న తృప్తిని కలిగించేలా ఈవో భవాని శంకర్ ఆలయ అధికారుల బృందం ప్రత్యేక శ్రద్ధ వహించింది.

### ఆలయ ఈవో , అధికారులు , సిబ్బంది కృషికి ప్రశంసలు...

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా, విజయవంతంగా నిర్వహించిన ఆలయ ఈవో భవాని శంకర్ తో పాటు అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, డి ఈ ఓ భాస్కర్ శర్మ, ఏఈఓ గజ్వేల్లి రఘుబాబు, ఇన్స్పెక్టర్ శేషగిరిరావు తదితర దేవస్థానం అధికారుల బృందం, వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి భక్తులు, స్థానికుల నుండి ప్రశంసలు లభిస్తున్నాయి. బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో ఆలయ అధికారులు చేసిన కృషి , సిబ్బంది పడిన శ్రమకు అంతటా తగిన గుర్తింపు లభిస్తుంది. ముఖ్యంగా ఆలయంలోని వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని సమన్వయం చేస్తూ ప్రతిష్టాత్మకమైన యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలను అత్యద్భుతంగా , విజయవంతంగా నిర్వహించడంలో ఆలయ ఈవో భవాని శంకర్ తనదైన ముద్ర వేశారని పలువురు ప్రశంసిస్తున్నారు . స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడంలో ఈవో చేసిన కృషి, ఆయన పాలనా పటిమను పలువురు అభినందిస్తున్నారు.



**పుట్ట హనుమంత్**
( సీనియర్ జర్నలిస్ట్ )

## కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణి చేసిన స్థానిక ఎం ఎల్ ఎ. జైవీర్ రెడ్డి

**తిరుమలగిరి (సాగర్) వెలుతురు న్యూస్, ఫిబ్రవరి 27:**



తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో ని తిరుమలగిరి గ్రామ రైతు వేదిక నందుస్థానిక ఎం ఎల్ ఎ జైవీర్ రెడ్డి కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ 33 చెక్ లను పంపిణి చేయాడం జరిగింది ఈ కార్యక్రమం లో స్థానిక ఎం ఆర్ ఓ నవీన్ కుమార్,హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డిస్థానిక సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంగోతు భగవాన్, గడ్డం సాగర్ రెడ్డి,రంగుండ్ల సర్పంచ్ గోపాల్,దేవస్థానం కమిటీ చైర్మన్ శాగం నాగిరెడ్డి, శాగం రాఘవ రెడ్డి,వివిధ గ్రామాల మహిళలు, ఇతర గ్రామాల సర్పంచ్ లు, వార్డు సభ్యులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సంత్ రవిదాస్ ఉద్యమ కవి, ఆధ్యాత్మికవేత్త, సామాజిక సంస్కర్త...

**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 27:**

సమరసతామూర్తుల క్యాలెండర్, సంత్ రవిదాస్ పుస్తకావిష్కరణ సందర్భంగా సామాజిక సమరసత బాధ్యులు రమేష్ రెడ్డి ,పుల్లూరి రామారావు, సంత్ రవిదాస్ 15-16వ శతాబ్దపు గొప్ప భక్తి ఉద్యమ కవి, ఆధ్యాత్మికవేత్త, సామాజిక సంస్కర్త అని సామాజిక సమరసత తెలంగాణ ప్రాంత బాధ్యులు పుల్లూరి రామారావు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రమేష్ రెడ్డి కొనియాడారు.సంత్ రవిదాస్ 650వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సమరసతామూర్తుల క్యాలెండర్, సంత్ రవిదాస్ యొక్క పుస్తకావిష్కరణ కార్యక్రమం శుక్రవారం రోజున కరీంనగర్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ కాశీలో చర్మకారుల కుటుంబంలో జన్మించిన సంత్ రవిదాస్ ముఖ్యంగా కులం, మతం , లింగ బేధాలను వ్యతిరేకించారని,



మనుషులందరూ సమానమని, తన భక్తి గీతాలు, అద్వైత బోధనలతో , భగవంతుడు ఒక్కడే అని సమానాత్వాన్ని బోధించారన్నారు. సంత్ రవిదాస్ రాసిన భజనలు , శ్లోకాలు , సిక్కుల పవిత్ర గ్రంథం గురు గ్రంద్ సాహిబ్ లో చోటు చేసుకున్నాయన్నారు. భక్తితోనే దేవుణ్ణి చేరుకోవచ్చనీ సంత్ రవిదాస్ అనేక భక్తి గీతాలు , ఆధ్యాత్మిక కవిత్వం భక్తి ఉద్యమంలో కీలక పాత్ర పోషించాయని తెలిపారు. మనలోనే దేవుడు ఉన్నాడని ఆయన చాటి చెప్పారని, ఆయన బోధనలు నేటికీ ప్రజలను ప్రేరేపిస్తున్నాయన్నారు. రవితేజ జయంతిని మాఘ పౌర్ణమి రోజున ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు రమేష్ రెడ్డి తెలంగాణ ప్రాంత భాద్యులు పుల్లూరి రామారావు పురుషోత్తం దావు సంతోష్ కుమార్ , చంద్రగిరి సత్తయ్య, దొంతుల మల్లేశం, దొంతుల శ్రీనివాస్, దేవరకొండ సునీల్, సుందరగిరి సందీప్, దేవరకొండ నరేష్ బాబు,దేవరకొండ చంద్రమోహన్ అలిసేరి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్షం ఆధ్వర్యంలో చనిపోయిన కుటుంబాలకు న్యాయం చేయాలని నార్కట్ పల్లి చౌరస్తాలో ధర్నా



**నార్కట్ పల్లి వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 27:**
నల్గొండ జిల్లా గురువారం రాత్రి నార్కట్పల్లి నల్గొండ చౌరస్తా వద్ద అసంపూర్తిగా ఉన్న రోడ్డు నుండి లారీ అతివేగంతోటి వచ్చి షాపుల పైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు న్యాయం చేయాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాకు కూర్చున్నారు. రోడ్డు మీద ఉన్న నాయకులన పోలీసులు లేపడంతో తోపులాట జరిగింది అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా రోడ్డు వెడల్పు పనులు ఆగిపోవడంతో వరుస సంఘటనలు జరిగీ మృతి చెందుతున్న ఈ ప్రభుత్వానికి ఏమాత్రం పట్టింపు లేదు రోడ్లు భవనాల శాఖ మంత్రి సొంత మండలలో రోడ్లు సరిగా లేక ఘటనలు జరగడం సిగ్గుచేటు. ఈ ప్రభుత్వానికి కనీసం ఎమ్మెల్యే అయినా చొరవ చూపకపోవడం దుర్మార్గం మృతుల దగ్గరికి ప్రభుత్వ నుండి ఏ ఒక్కరు వచ్చి పరామర్శించకపోవడం దుర్మార్గం వెంటనే మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్రేషియా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని అలాగే నార్కట్పల్లిలో అసంపూర్తిగా ఉన్నటువంటి రోడ్డును వెంటనే పూర్తిచేసి గ్రామాలకు కనెక్టివిటీ ఉన్న రోడ్లును వెంటనే అభివృద్ధి చేయాలని ఇలాంటి వరుస ఘటనలు మళ్ల జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్,బిజెపి మండల అధ్యక్షులు మెడబోయిన శ్రీనివాస్ యాదవ్, నోముల నాగరాజు, వడ్డేపల్లి నాగరాజు, ఎడ్ల మహాలింగం, నడింపల్లి శ్రవణ్ కుమార్, నీళ్లకంటి శ్రీకాంత్, మహేందర్,వడ్డగోని రామలింగం, పాలకూర రమేష్, మాదాసు నరేష్, గోదాల వెంకట్ రెడ్డి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## అరుణోదయ క్లబ్ అధ్యక్షునిగా కాశెట్టి చంద్రమోహన్

**- సన్మానం చేసిన మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్**



**శంకర్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 27 :**
శంకర్ పల్లి అరుణోదయ క్లబ్ అధ్యక్షుడిగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శంకర్ పల్లి పట్టణంలోని 1983 లో స్థాపించిన అరుణోదయ యూత్ క్లబ్ అంటే శంకర్ పల్లి మున్సిపల్ తోపాటు శంకర్ పల్లి మండలం తో పాటు చుట్టపక్కల మండలలో కూడా మంచి పేరు ఉంది. ఈ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రీడాకారులు కూడా ఎంపికయ్యారు. పార్టీలకు అతీతంగా ఈ అరునోదయ క్లబ్ పని చేస్తోంది. ఈ సందర్భంగా శుక్రవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు అధ్యక్షులు గా కాశెట్టి చంద్రమోహన్, వైస్ ప్రెసిడెంట్ గా ఎల్ సంతోష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గా ప్రసాద్ రెడ్డి, కోశాధికారి గా సర్తజ్, సంయుక్త కార్యదర్శిగా వాజిద్, సంజీవ్ కుమార్, ప్రచార కార్యదర్శి గా శ్రీనివాస్, ప్రత్యేక సలహాదారులు గా వై ప్రకాష్, మోహన్ రెడ్డి, ఎండీ సలీం పాషా, జూలకంటి గోవర్ధన్ రెడ్డి, ప్రణీత్ కుమార్ చిన్న, నాగభూషణం గౌడ్, గౌస్ ఖురేషి, సట్టగళ్ళ శ్రీధర్ గౌడ్, ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేకూర్త గోపాల్ రెడ్డి, భూషణం, తదితరులు పాల్గొన్నారు.


## ఉపాధ్యాయ గౌరవానికి భంగం కలిగించేలా తెలంగాణ విద్యా విధానం నివేదిక రాష్ట్ర అధ్యక్షుడు వడ్నాల రాజశేఖర్




**భువనగిరి వెలుతురు ఫిబ్రవరి 27:**
ఉపాధ్యాయ గౌరవానికి భంగం కలిగించేలా తెలంగాణ విద్యా విధానం నివేదిక జిల్లా అధ్యక్షులు రేపాక ఉమా అధ్యక్షతన తపస్ యాదాద్రి జిల్లా సమావేశం భువనగిరి పట్టణం లోని వివేకానంద నిలయం లో జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి వొద్నాల రాజశేఖర్, తెల్కలపల్లి పెంటయ్య సమక్షంలో ఈ సమావేశం లో పూర్తి స్థాయిజిల్లా కమిటీని ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వొద్నాల రాజశేఖర్ మాట్లాడుతూ,విద్యా కమిషన్ చైర్మన్ సమర్పించిన నివేదికలో "టీచర్లకు జీతాలు ఎక్కువగా ఉన్నాయి" అనే అంశాన్ని పతాక శీర్షికగా ప్రచురించడం జరిగినదని ఈ అంశం అత్యంత ఆక్షేపణీయమైనది మరియు ఉపాధ్యాయుల గౌరవాన్ని దెబ్బతీయేదిగా భావిస్తున్నాము. ఇలాంటి ప్రకటనలు సమర్థనీయం కావు విద్యా కమిషన్ పరిధిలో లేని అంశాన్ని ఈ విధంగా ప్రస్తావించడం సముచితం కాదు. విద్యా కమిషన్ ప్రధాన ఉద్దేశ్యం తెలంగాణ రాష్ట్రంలోని విద్యా వ్యవస్థపై సమగ్రంగా అధ్యయనం చేసి, పాఠశాలల పరిస్థితులపై, విద్యార్థుల అభివృద్ధి మార్గాలపై, విద్యా ప్రమాణాల పెంపుపై, విద్యా రంగ పురోగతిపై సూచనలు మరియు సిఫార్సులు ఇవ్వడం కావాలి. కానీ ఉపాధ్యాయుల జీతభత్యాల అంశాన్ని ప్రతికూలంగా ఏ ఏ ఎస్ గురించి ప్రస్తావించడం అనవసరమైనదని అన్నారు అందువల్ల, నివేదిక నుండి వెంటనే తొలగించాలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడేందుకు తపస్ ప్రయత్నం కొనసాగుతుంది. ఉపాధ్యాయ గౌరవానికి భంగం కలిగే రీతిలో ఎవ్వరు ప్రయత్నం చేసిన ఉపేక్షించరాదు. ఇటీవల ప్రభుత్వం ఇస్తానన్న జునా కార్డుల విషయంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు ఉన్న అపోహలు తొలిగించాలని తపస్ కోరుతుంది. మేనిఫెస్టో లో పెట్టిన ఉపాధ్యాయ సమస్యలను పరిష్కారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు యాదగిరి తో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు సీవీ శ్రీనివాస్, రాష్ట్రకమిటీ సభ్యులు కే. శ్రీధర్, జీ. జ్యోతి, పి. శంకర్ రెడ్డి,కే. హర్ష వర్ధన్ రెడ్డి జిల్లా బాధ్యులు మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లాలో 100 రోజుల సమగ్ర ఆరోగ్య సేవల ప్రత్యేక కార్యక్రమం

## రంగారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె లలిత దేవి



**ఇబ్రహీంపట్నం వెలుతురు ఫిబ్రవరి 27:**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కొంగరకలాన్ రంగారెడ్డి జిల్లా కార్యాలయం ప్రభుత్వంప్రతిష్టాత్మ కంగా వందరోజుల సమగ్ర ఆరోగ్య సేవల ప్రత్యేక కార్యక్రమంమార్చి 4 నుండి చేపట్టడం జరుగు తున్నది రంగారెడ్డి జిల్లాలో ప్రజలకు మరింత సమగ్ర మరియు నాణ్యమైన ఆరోగ్యసేవలు అం దించేందుకు వందరోజుల ఆరోగ్య కార్యక్రమాన్ని మూడు దశలలో అమలు చేయనున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితాదేవి తెలిపారు మొదటి దశ మార్చి 4 తేదీ నుండి మార్చి31తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు స్పెషలిస్ట్ వైద్యులు నిర్ణయించిన తే దీలలో క్యాంపులు ఏర్పాటుచేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పరీక్షిస్తారు ఈకార్యక్రమాన్ని పక డ్బందీగా నిర్వహించడానికి సన్నాహక సమావేశము జిల్లా డిప్యూటీ జిల్లా వైద్యాధికారుల మరి యు ప్రోగ్రాం అధికారులతో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికా రులకు జూము మీటింగ్ ని ర్వహించడం జరిగింది మొదటి దశలో మాతృ మరియు మహిళా ఆరోగ్యము శిశు ఆరోగ్యంలో భాగంగా అనీమియా స్క్రీనింగ్ మరియు చికిత్స ఐఎఫ్ ఏ మాత్రల పంపిణీ హైరిస్క్ గర్భిణీల గు ర్తింపు మరియు పర్యవేక్షణ ప్రసవానంతరం 14 రోజులలోపు గృహ సందర్శనలు మెన్సెస్ పరిశు భ్రతపై అవగాహన కార్యక్రమాలు స్థన మరియు గర్భాశయ ముఖ క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం లో నిపుణులైన గైనకాలజిస్ట్ లచే పరీక్షించి గుర్తించిన వారికి చికిత్స అందజేయడం జరుగుతుం ది అదేవిధంగా పూర్తి టీకాల కార్యక్రమం బలోపేతం జీరో డోస్ పిల్లల గుర్తింపు మరియు ట్రాకింగ్ విటమిన్ ఎ పంపిణీ చిన్న పిల్లల డాక్టర్ లచే గుర్తించి చికిత్స అందజేస్తారు యువత కోసం అనీ మియా నివారణచర్యలు పరీక్షల ఒత్తిడి నివారణ చర్యలు పరీక్షల ఒత్తిడి నివారణ కౌన్సిలింగ్ మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు ప్రత్యేక జేరియాట్రిక్ క్యాంపులు నిర్వ హించి రక్తపోటు మధుమేహం మరియు ఇతర దీర్ఘకాలిక వ్యాధుల స్క్రీనింగ్ చేసి అవసరమైన వారికి రిఫరల్ సేవలు అందించడం జరుగుతుంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అంగన్వాడీలు సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు ప్రజాప్రతినిధులను భాగస్వామ్యంచేసి ఈకార్యక్రమాన్ని పకడ్బందీ గా అ మలు చేస్తున్నట్లు తెలిపారుగ్రామ పట్టణ స్థాయిలో విస్తృత స్క్రీనింగ్ మరియు అవగాహన కా ర్యక్రమాలు నిర్వహించబడతాయి ఆర్ బి ఎస్ కే వైద్యులద్వారా రెసిడెన్షియల్ పాఠశాలలో కం టి పరీక్షలు రక్తహీనత పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందించడం జరుగుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారులు డాక్టర్ గీతా డాక్టర్ రాధిక డాక్టర్ పాపారావు డాక్టర్ లక్ష్మీప్రసన్న మరియు ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శిభా హయత్ మరియు డెమో శ్రీనివాసులు మ రియు సూపర్వైజర్ లు తదితరులుపాల్గొన్నారు.

## స్పెషలిస్ట్ వైద్యుల లాటరల్ ఎంట్రీపై ఆరోగ్య శాఖా మంత్రిని కలిసిన టిపిహెచ్‌డిఎ అసోసియేషన్ ప్రతినిధులు

**- సానుకూలంగా స్పందించి సత్వరమే నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చిన మంత్రి**



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 27:**
తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ (TPHDA) ప్రతినిధులు శుక్రవారం రోజున గౌరవనీయ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ సార్ గారిని కలిసి, ఇన్ సర్వీస్ పీజీ అర్హత కలిగిన వైద్యులను లాటరల్ ఎంట్రీ విధానంలో డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (ఐవీజు) వైపు అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా నియమించాలని వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో స్పెషలిస్ట్ వైద్యుల కొరత తీవ్రంగా ఉన్న దృష్ట్యా , డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ వైపు పనిచేస్తున్న స్పెషలిస్ట్ వైద్యులను లాటరల్ ఎంట్రీ విదానం ద్వారా మెడికల్ కాలేజీ మరియు ఆస్పత్రులలో నియమించడం ద్వారా వైద్య అధ్యాపకుల కొరతను తీర్చడంతో పాటుగా పేద ప్రజలకు స్పెషాలిటీ వైద్య సేవలకు కూడా ఆటంకాలు తొలగిపోతాయని అసోసియేషన్ ప్రతినిధులు ఆరోగ్య శాఖ మంత్రి గారికి వివరించారు. అందుకు మంత్రి గారు వారు సానుకూలంగా స్పందిస్తూ, ఈ అంశంపై సోమవారం అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025 నుండి రెండుసార్లు ఇన్ సర్వీస్ పీజీ వైద్యులను లాటరల్ ఎంట్రీ ద్వారా ఎలా చేర్చగలిగిందో వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత జి.ఓలు మరియు సర్వీస్ రూల్స్‌ను అధ్యయనం చేసి, తెలంగాణలో కూడా అనుసరించగల విధానాలను వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. అర్హత కలిగిన ఇన్ సర్వీస్ పీజీ వైద్యుల లాటరల్ ఎంట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి గారు అధికారులకు సూచించినట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. తెలంగాణ పేద ప్రజలకు స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి తేవడం కొరకు అహర్నిశలు పనిచేస్తున్న ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సార్ గారు చేస్తున్న కృషిని తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ కొనియాడింది. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ కత్తి జనార్ధన్, డాక్టర్ రాంబాబు, డాక్టర్ అనిల్, డాక్టర్ అభిరామ్, డాక్టర్ శ్రీపతి, డాక్టర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు .

# భారతీయ హస్తకళలు ఎంతో గొప్పవి

**- సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థులకు "మిమి క్రాఫ్ట్స్" లో ఉచిత శిక్షణ**



**వెలుతురు దండు మల్కాపురం ( చౌటుప్పల్ మండలం) ఫిబ్రవరి 27:**
భారతీయ హస్తకళలు ఎంతో ప్రాచీనమైనవని, ఈ కలలకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ ఉన్నట్లు ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ కే కృష్ణమూర్తి తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం సామాజిక విజ్ఞాన కళాశాల లో దుస్తులు డిజైన్ల తయారీ కోర్సు చదువుతున్న విద్యార్థులకు చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం టెక్స్ టైల్ పార్కులోని మిమి క్రాఫ్ట్స్ లో గురువారం ఆయన ఉచితంగా స్క్రీన్ ప్రింటింగ్, బ్లాక్ ప్రింటింగ్, బాతిక్ ప్రింటింగ్ లలో శిక్షణ నిచ్చారు. భారతీయ హస్తకళలు ఎంతో గొప్పవని వివరించారు. పూర్వకాలం నాటి ప్రింటింగ్ పద్ధతులను నేటి తరానికి అనుగుణంగా మార్పులు చేసి ఫ్యాషన్ వస్త్రాలను రూపొందిస్తే ఉపాధి అవకాశాలు లభిస్తాయి అని తెలిపారు. వస్త్రాలు దుస్తుల తయారీలో నిత్య నూతనంగా వ్యవహరించాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా డిజైన్లను దుస్తులను మార్పులు చేయాలని సూచనలు ఇచ్చారు. సామాజిక విజ్ఞాన కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మీ పూజ మాట్లాడుతూ, తమ కళాశాలలో పాఠాలతో పాటు క్షేత్రస్థాయిలో కార్యశాలలు ప్రత్యక్ష శిక్షణ ఇప్పిస్తున్నామని చెప్పారు. నైపుణ్యాన్ని పెంచుకుంటే ఫ్యాషన్ డిజైనర్లుగా ఇంటర్ ప్రిన్యూర్లుగా టీచింగ్ ప్యాకెల్టీలుగా ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. మిమి క్రాఫ్ట్స్ నిర్వాహకురాలు పుష్పలత తదితరులు పాల్గొన్నారు.













శుక్రవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్ లోని స్ట్రీట్ నెంబర్ 2 లో నూతన పైప్ లైన్ పనులను మరియు కొత్త సిసి రోడ్ పండ్ల విషయంలో స్థానికులు కొన్ని విషయాలు చెప్పడంతో కాంట్రాక్టర్ ని తెచ్చి వాటిని దృష్టిలో పెట్టుకొని పని చేయాలని ఆదేశించడం జరిగింది.

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 27:**

## కక్కిరేణి గ్రామంలో 180 మందికి వైద్య పరీక్షలు.

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 27:**



మండలంలోని కక్కిరేణి గ్రామంలో రామన్నపేట లయిన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ యశోద ఆసుపత్రి సౌజన్యంతో శుక్రవారం కక్కిరేణి గ్రామంలో వైద్యులు 180 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 15 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా లయిన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్స్ గాలయ్య బోయ, కార్యదర్శి డాక్టర్ వనకంటి భాస్కర్ రావు మాట్లాడుతూ క్లబ్బు ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే కక్కిరేణి గ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించామని, 15 మంది యువకులు రక్తదానం చేశారన్నారు. క్లబ్బు సేవలను మరింత విస్తృతపరచడానికి సమయతమవుతున్నామని వారు తెలిపారు. నూల సిద్ధప్ప, సంజీవరెడ్డి, యాపాల కృష్ణారెడ్డి, అనువర్ణా దేవి, గుత్త నరసింహారెడ్డి, బొడ్డు సురేందర్, కక్కిరేణి గ్రామ సర్పంచ్ చిల్లా మధురవేణి సురేష్ , గ్రామపంచాయతీ కార్యదర్శి ఉమా శంకర్ , మాజీ సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి , పిట్ట రాంరెడ్డి , మదూరి సోమేశ్వరరావు వేముల దయాకర్ , సైదులు , నడిగోటి గణేష్ , పాపని జయప్రకాష్ ,జోగు కిషన్ , గ్రామీణ యువత తదితరులు పాల్గొన్నారు.

# గీతన్నలను పౌరులుగా కాకుండా ఓటు బ్యాంక్ గా చూస్తున్న ప్రభుత్వాలు



**బొంగు రఘు గౌడ్**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జాతీయ సంగం అధ్యక్షులు

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 27:**
రాష్ట్రంలో బీసీ కులంలో అత్యధిక జనాభా కలిగిన కులం గౌడ కులం. మా ప్రధాన వృత్తి, జీవనాధారం తాటి చెట్లు ఎక్కి కళ్ళు తీయడం, గీత వృతి కూడా అంటారు. మేము ఎక్కువగా వనాలతో, అడవితో జీవనం సాగిస్తుంటాము. మా వృత్తి అన్ని కులాల తో అనుబంధం కలిగివుంటాం, దాదాపు రాష్ట్రం లో 25 నుండి 30 లక్షల జనాభా కలిగిన ఉన్నాము. కల్లు గీత వృత్తి మీద ఆధారపడి 2 నుండి 3 లక్షల జనాభా ఉన్నట్లు ప్రభుత్వ సభ్యత్వం కలిగిన లెక్కల ప్రకారం ధృవీకరించబడింది. వివిధ కారణాల మూలంగా లెక్కల్లో లేని వారు కూడా రెండు లక్షల పైనే ఉంటారు. 12 లక్షల పైనే కల్లు వృత్తిని నమ్ముకుని జీవిస్తున్నాం, కల్లు గీత వృత్తి మీద ఆధారపడి కొన్ని బీసీ కులాలు కూడా ఉంటాయి, నైజాం కాలం నుండి ఏటా కోట్ల రూపాయలు ప్రభుత్వాలకు పన్నులు కట్టిన చరిత్ర గౌడన్నలది చెట్టు ఎక్కినందుకు పన్ను, కల్లు అమ్మినందుకు పన్ను , కల్లు అమ్ముకునే అడ్డాకు (రెంటల్) పన్ను. ప్రమాదమైన వృత్తి అని తెలిసి. బుక్కెడు బువ్వకోసం. మూడు రకాల పన్ను కట్టే వృతి ఏదైన ఉందంటే కల్లు గీత వృత్తి. పన్ను కట్టకపోతే అబ్కారీ వాళ్ళు వచ్చి మోకు, ముస్తాదు తీసుకెళ్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో లేదా అబ్కారీ కార్యాలయం లో నిల్చోబెట్టి కట్టే వరకు అవమానిస్తారు హైద్రాబాద్ లో కల్లు అమ్మాలంటే రహదారి పన్ను, రెంటల్ పన్ని ఇలా అడుగడుగున పన్ను కడుతున్న కులం గౌడ వృత్తి, పాలు ఎక్కడైనా అమ్మ వచ్చు, పండ్లు ఎక్కడైనా అమ్మవచ్చు. ఎన్నో రకాల వస్తువులు ఎక్కడైనా అమ్మవచ్చు .... కానీ కుటుంబ పోషణ కోసం సాగే కల్లు మాత్రం ఇన్ని రకాల పన్నులు కట్టినా గీతా వృత్తి పై ఇంతటి నిర్బంధం అయినా రక్షణ కరువు, బతికి ఉన్న వారికి ఉపాధి లేదు, చనిపోయినా వారికి ఎక్గ్రేషియా ఇస్తామంటూ ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తుంటారు . గీతా కార్పొరేషన్ లేదు ఉన్న నిధులు ఉండవు. ఎవరి మెప్పు కోసం ఎవరి ప్రయోజనాల కోసం పని చేస్తున్నాయి ఈ ప్రభుత్వాలు. మేము పన్నులు కట్టే క పోతే ప్రభుత్వాలు నడవలేని చరిత్ర ఈ పాలకులకు తెలియకపోవచ్చునా కానీ రాజులు మారినా ప్రభుత్వాలు మారినా గౌడన్నల తల రాతలు మారడం లేదు స్వాతంత్ర్యం పూర్వం నుండి తాతలు, ముత్తాతలు నుండి ఇదే వృత్తిని నమ్ముకుని జీవిస్తున్నాము. రోజు ఇంటికి వచ్చే వరకు నమ్మకం లేదు, రాత్రి, పగలు లేదు , వర్షం, ఎండ లేదు, వంద మీటర్ల చెట్టు ఎక్కుతూ పాములు, తేళు ,, తేనెటీగలు, కరెంటు తీగలతో ప్రమాదం, చస్తామని తెలిసి కూడా బుక్కెడు బువ్వ కోసం, కుటుంబ పోషణ కోసం నిత్యం ఆరాటం, పోరాటం చేసే వృత్తి ఇప్పటికీ ఉన్నదంటే గీత వృత్తి , ఇప్పటికీ అడవి మనుషుల మాదిరి విచిత్ర వేషధారణ, అయినా ఇప్పటికి తప్పని వృతి గీతన్నలకు, గాల్లో వేలాడుతూ లక్షణ ప్రాణాలు పోతున్న అదే వృత్తి నీ నమ్ముకుని. ఉన్న లక్షల జనాభా కు ఇప్పటికి ఎలాంటి మార్పు చేయలేక పోతున్న ప్రభుత్వం. అధికార పీఠం దక్కడానికి ఎన్నో హామీలు గుప్పిస్తుంటారు పీఠము ఎక్కిన తర్వాత బోడా మల్లన్న అన్నట్లుగా వ్యవహరిస్తుంటారు. స్వాతంత్ర్య పూర్వము దేవుడెరుగు స్వాతంత్ర్యం తరువాత ప్రభుత్వ లెక్కల ప్రకారం లక్షల ప్రాణాలు గాల్లో కలిసినవి. అయినా ప్రాణాలకు విలువ లేదు, మా వృత్తి కి భద్రత లేదు, ప్రాణాలకు, వృత్తి కి గ్యారంటీ లేదు, దీనికి పాలకుల



నిర్లక్ష్యం కాదా, ఇది ప్రభుత్వాల హత్యగానే భావించాల్సి ఉంటుంది ప్రపంచంలో ప్రతి క్షణం ఏమి జరుగుతుందో డేగ కన్నులతో పర్యవేక్షిస్తున్న ఈ రోజుల్లో రిమోట్ కంట్రోల్ ద్వారా ప్రపంచాన్ని శాసించ గలిగె టెక్నాలజీ ఉన్న, శత్రు దేశ స్థావరాలను నిల్చున్న చోటనుండే తుద ముట్టించే శక్తి సామర్థ్యాలు కలిగిన ఈ రోజుల్లో కూడా ఈ వృత్తి దుర్భర పరిస్థితి కి పూర్తిగా పాలకులే అని అనేది మరవకూడదు, గౌడన్న చావులకు విలువ లేదు, శవాలకు లెక్కలు లేవు చెట్ల మీది కెల్లి ముక్కలు ముక్కలుగా శరీర భాగాలు విడిపోయి చెట్ల పొదల్లో, ముల్లలో పడితే వానల నుండి శవాలను, శరీర భాగాలను విద్యుత్తు దీపాలు లేకున్న చీకట్లో కూడా గీతన్నలే తాళ్లు కట్టుకుని, నిచ్చెనలు వేసుకుని రోడ్లు లేకున్నా, వాహన సౌకర్యం లేకున్న. చీకట్లో కూడా ఒకరికొకరు తోడుగా మంచాల మీద తీసుకొచ్చి చికిత్స పొందుతూ కూడా ఆర్థిక స్థోమత లేక శవాలు గా మారిన జీవితాలు ఎన్నో.. దీనికి బాధ్యులు ఎవరు ప్రభుత్వాలు ఆదాయ వనరు చూపకున్న వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్న కులానికి ప్రభుత్వం ఇస్తున్న సౌకర్యాలు ఏవీ. శవాలుగా మారడానికి ప్రభుత్వాల బాధ్యత కాదా.... అదే అగ్రవర్ణాలకైతే అదే బడా బాబులకు, అదే వ్యాపారవేత్తలకైతే క్షణాల్లో రెడ్ కార్పెట్ పరుచు నూతన పాలసీ లు పుట్టుకొస్తాయి, ఎందుకింత నిర్లక్ష్యం గీతన్న ల పైన , ప్రభుత్వాలు అధికారం లోకి రావడానికి గీతన్నలు ఓట్లు వేయలేదా , గీతన్నల పాత్ర లేదా ... ప్రభుత్వ లెక్కల్లో లేరా....? వీరి భాగస్వామ్యంతో అధికారం లోకి వచ్చిన ప్రభుత్వాలు ఎందుకింత చిన్నచూపు , ఏటా వందల కోట్ల రూపాయల పన్ను కట్టేది ప్రభుత్వ ఖజానా నింపుకోవడానికేనా. ప్రజలకు సౌకర్యాలు కల్పించని ప్రభుత్వాలు ఎందుకు ఎవరికోసం, మమ్ములను ఓటు బ్యాంకు గానే చూస్తున్నారు. ప్రజలకు మేలు చేయని ప్రభుత్వాలను దోషులుగా నిలబెట్టి శిక్షించాలి.

## హయత్ నగర్ నారాయణ స్కూల్ లో ఘనంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్



**హయత్ నగర్ వెలుతురు ఫిబ్రవరి 27:**
హయత్ నగర్ నారాయణ స్కూల్లో గాజ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు, హిందీ, ఆంగ్లం, గణితం, కంప్యూటర్, సామాన్య, సాంఘిక, సాంకేతిక పరిజ్ఞానం తో చేస్తున్న పనులను, తదితర అంశాలపై ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ విద్య ప్రగతి ప్రాజెక్టులు నేర్చుకున్న విషయాలను తల్లితండ్రులకు ఉపాధ్యాయులకు స్వయంగా వివరించారు ధైర్యంగా మాట్లాడి తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థుల ప్రదర్శన చూసి తల్లి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా నారాయణ సంస్థల డైరెక్టర్ పొంగూరు రమా నారాయణ ఆన్లైన్ లో కార్యక్రమాన్ని వీక్షించి విద్యార్థులను అభినందించారు జీ.ఎం గోపాల్ రెడ్డి, ఏ.జీ.యం రవీంద్ర బాబు గారు మరియు బ్రాంచ్ ప్రిన్సిపల్ లావణ్య, మానస గార్లు ఏ.వో చంద్ర శేఖర్ గారు,వైస్ ప్రిన్సిపల్స్ కవిత ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహం పెడతానికి డబ్బులు ఉంటాయి కానీ విద్యార్థుల ఫీజుల బకాయిలకు డబ్బులు ఉండవా ??

**- గత ఐదు సంవత్సరాలుగా రావలసిన ఏడువేల కోట్ల ఫీజుల రీయంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలి**
**- సచివాలయంలో సిఎస్ ను కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ జేపీసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 27:**
తెలంగాణ రాష్ట్రంలో ఫీజుల రీయంబర్స్మెంట్ స్కాలర్ షిప్ లు రాక 22 లక్షల మంది పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, పీజుల రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయని ప్రభుత్వం, ఐదు వేల కోట్లతో గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడం తగదని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. సచివాలయంలో బిసి ప్రతినిధుల బృందం లింగంగౌడ్ అధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే రామకృష్ణారావు తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని సిఎస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, కనకాల శ్యాంకుర్మ,గౌడుగు మహేష్ యాదవ్,ఈడిగ శ్రీనివాస్ గౌడ్,బొల్లెపల్లి స్వామి

## పెళ్లి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 27:**
మండలం జనం పెల్లి గ్రామానికి చెందిన నక్క మల్లయ్య కుమారుడు నవీన్ వివాహము జరగగా అట్టి వివాహమునకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, దుబ్బాక పావని, శ్రీధర్ ఉపసర్పంచ్ చొప్పరి నరసింహ వార్డు మెంబర్లు నక్క రాణి, రాములు, నల్ల సైదులు. నాయకులు అనంతోజు రాజు, బీరం రాంరెడ్డి, రేముడాల వెంకన్న, మల్లెబోయిన కృష్ణ, ఎర్రబోయిన సత్తయ్య, చొప్పరి ఉప్పి, పోషబోయిన నాగరాజు, మల్లయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## కోహిర్ మున్సిపాలిటీలో వేగవంతంగా అభివృద్ధి పనులు

**- అన్ని వార్డుల్లో వీధి దీపాల ఏర్పాటు...**
**- ప్రజలకు మెరుగైన మౌలిక వసతులపై దృష్టి...**



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 27:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని కోహిర్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు జోరుగా కొనసాగుతున్నాయి. పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో మున్సిపల్ పాలకవర్గం పలు కార్యక్రమాలను చేపడుతోంది. తాజాగా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో వీధి దీపాల బిగింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ స్వయంగా ప్రతి గల్లీని పరిశీలిస్తూ, సిబ్బందితో కలిసి వీధి దీపాల ఏర్పాటు పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రజలకు రాత్రివేళల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా, భద్రతా పరమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని వీధి దీపాల ఏర్పాటు చేపట్టినట్లు తెలిపారు. దీని వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గడంతో పాటు దొంగతనాల నివారణకూ సహాయపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎం. అశోక్ మాట్లాడుతూ, రాబోయే ఐదు సంవత్సరాల్లో కోహిర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. ప్రతి వార్డులో ప్రజల సమస్యలను గుర్తించి వాటిని దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కొత్తగా మున్సిపాలిటీగా ఏర్పడిన నేపథ్యంలో కొన్ని సాంకేతిక మరియు సిబ్బంది సంబంధిత సమస్యలు సహజమని, అయినప్పటికీ వాటిని అధిగమించి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. మున్సిపాలిటీలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రజల సహకారంతో కోహిర్ పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హన్నాన్ జావీద్, మున్సిపల్ సిబ్బంది మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ రెండవ రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ 17, 18 జయప్రదం చేయండి

**హనుమకొండ వెలుతురు ఫిబ్రవరి 27:**
తెలంగాణ రాష్ట్రంలో దళితుల హక్కుల పరిరక్షణ, రాజ్యాంగ విలువల కాపాడటం, సామాజిక న్యాయం సాధన లక్ష్యంగా దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) రెండవ రాష్ట్ర మహాసభలను 2026 ఏప్రిల్ 17, 18 తేదీలలో వరంగల్ నగరంలో నిర్వహించనుందని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మా రుపాక అనిల్ కుమార్ తెలిపారు. డి హెచ్ పి ఎస్ హనుమకొండ, వరంగల్ జిల్లాల సంయుక్త సమావేశం నిమ్మల మనోహర్ అధ్యక్షతన సమావేశం సీపీఐ జిల్లా జిల్లా కార్యాలయము బాలసముద్రంలో జరిగింది. ఈ సమావేశం కు ముఖ్యఅతిథిగా హాజరై మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రూపుదిద్దుకుంది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, రాజ్యాంగ పునాదులుగా ప్రతిపాదించారు. అయితే ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో రాజ్యాంగ సంస్థలు బలహీనపరచబడుతున్నాయనే ఆందోళనలు పెరుగుతున్నాయి. దళితులపై దాడులు, కులవివక్ష, భూమి సమస్యలు, విద్యా హక్కుల వంటి ఘటనలు రాజ్యాంగ




ఆత్మకు విరుద్ధంగా జరుగుతున్నాయి. రాజ్యాంగ పరిరక్షణ కేవలం న్యాయపరమైన అంశం కాదు; అది సామాజిక ఉద్యమం. దళితులపై జరిగే ప్రతి అన్యాయానికి వ్యతిరేకంగా సమిష్టిగా పోరాడటమే రాజ్యాంగ పరిరక్షణకు కోసం. ఈ మహాసభల్లో రాజ్యాంగ రక్షణకు రాష్ట్ర స్థాయి కార్యాచరణ ప్రణాళిక రూపొందించబడుతుంది. సామాజిక న్యాయం అంటే వనరుల సమాన పంపిణీ, విద్యఉపాధిలో సమాన భాగస్వామ్యం, గౌరవప్రద జీవన హక్కు. ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో దళితులపై అగ్రకుల పెత్తందారుల దౌర్జన్యాలు కొనసాగుతూనే ఉన్నాయి. భూమి ఆక్రమణలు, సామాజిక బహిష్కరణలు, అఘాయిత్యాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ పరిస్థితుల్లో సామాజిక న్యాయం సాధన కోసం బలమైన సంఘటిత ఉద్యమం అవసరం. దళిత బడ్జెట్ కేటాయింపులు పూర్తి స్థాయిలో ఖర్చు కావడం లేదు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ఇతర అవసరాలకు మళ్లించడం ఆపాలి. విద్య, ఆరోగ్యం, గృహ నిర్మాణం, స్వయం ఉపాధి రంగాల్లో ప్రత్యేక పథకాలు సమర్థవంతంగా అమలు చేయాలి. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వేగంగా జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్య తగ్గుతోంది. దాంతో రాజ్యాంగబద్ధ రిజర్వేషన్ హక్కులు క్రమంగా క్షీణిస్తున్నాయి. ఈ పరిస్థితిలో ప్రైవేటు రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయడం అత్యవసరం. పెద్ద కార్పొరేట్ సంస్థలు, పరిశ్రమలు, విద్యా సంస్థల్లో సామాజిక న్యాయం సూత్రం అమలు కావాలి. దళిత యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి హామీ ప్రోత్సాహం వంటి అంశాల్లో ప్రభుత్వాలు స్పష్టమైన విధానాలు ప్రకటించాలి. ఏప్రిల్ 17 18న వరంగల్ నగరంలో జరిగే డి హెచ్ పి ఎస్ రాష్ట్ర రెండవ మహాసభలకు వ్యాపార, వాణిజ్య రంగాలకు చెందిన ప్రముఖులు సహాయ సహకారా లు ఈ మహాసభల విజయవంతలకు సహకరించవలసిందిగా తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్యల మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మునగాల బిక్షపతి, కొట్టేపాక రవి, రెంటాల దేవా, జన్ను రవి, జాన్ పాల్, బత్తుల సుప్రియ, రత్నం, దేవన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల యొక్క కన్నీటి చదువులను చూసి మహాత్మా గాంధీ ఆత్మకు శోభిస్తుంది

**- మహాత్మ జ్యోతిబా పూలే విదేశీ విద్యా పథకం బకాయిలు మరియు పెండింగ్ స్కాలర్షిప్‌లు తక్షణం విడుదల చేయాలి**
**- తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణ రావు ని కోరిన బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 27:**
బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ ఒక ప్రకటనలో తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతూ తెలిపారు మహాత్మ జ్యోతిబా పూలే విదేశీ విద్యా పథకం ద్వారా రాష్ట్రంలోని అనేక మంది ప్రతిభావంతులైన విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్టైపెండ్ తదితర బకాయిలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉండటంతో వారు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొంతమంది విద్యార్థులు యూనివర్సిటీల ఫీజులు చెల్లించలేక అకడమిక్ ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ఇక రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సుమారు ₹,000 కోట్లకు పైగా పేరుకుపోయినట్లు సమాచారం ఉందని పేర్కొన్నారు. ఈ కారణంగా ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు పేద విద్యార్థులపై కర్కశంగా వ్యవహరిస్తూ హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణం క్రింది చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం తరపున డిమాండ్ చేశారు: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్టైపెండ్ మొత్తాలను వెంటనే విడుదల చేయాలి. మహాత్మ జ్యోతిరావు పూలే ఓవర్సీస్ స్కాలర్షిప్ బకాయిలను అత్యవసరంగా చెల్లించాలి. భవిష్యత్తులో బకాయిలు పేరుకుపోకుండా నిర్దిష్ట టైమ్‌లైన్ ఏర్పాటు చేయాలి. విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలి. విదేశాల్లో ఉన్న విద్యార్థులకు అత్యవసర పరిస్థితుల్లో అడ్వాన్స్ సహాయం అందించే విధానం అమలు చేయాలి.

హాల్ టికెట్లు నిలిపివేస్తున్న ప్రైవేట్ కాలేజీలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. విద్యార్థులు పూర్తిస్థాయిలో ప్రభుత్వాన్ని నమ్ముకొని విదేశాలకు వెళ్లినప్పటికీ, బకాయిలు విడుదల కాక యూనివర్సిటీల ఫీజులు చెల్లించలేని పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాబట్టి ఈ అంశాన్ని ప్రత్యేక కేసుగా పరిగణించి అత్యవసరంగా పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఈ అంశంపై వెంటనే సానుకూల నిర్ణయం తీసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని బీసీ విద్యార్థి సంఘం తరపున కోరారు కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యాంకుర్మ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగయ్య, బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ తాండూర్ శ్రీనివాస్, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గౌడుగు మహేష్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రం రజక, విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు బొలెపల్లి స్వామి గౌడ్ పాల్గొన్నారు

# తమిళనాట ఒకే విడతలో ఎన్నికలు

**- పరిశీలనలో ఉందన్న ఎన్నికల సంఘం చైర్మన్**




**చెన్నై, ఫిబ్రవరి27( వెలుతురు):**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఒకే విడతలో నిర్వహించాలని పలు పార్టీలు సూచించినట్టు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. వారి విజ్ఞప్తులను వివిధ కోణాల నుంచి పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పుడే దీనిపై ఒక స్పష్టత ఇస్తామని అన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై జ్ఞానేశ్ కుమార్ శుక్రవారంనాడు సమీక్ష జరిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్రంలో జరిపిన ఎస్ఐఆర్ పక్రియ దేశానికే ఒక మోడల్‌గా నిలిచిందని, విజయవంతంగా ఈ పక్రియ పూర్తయిందని చెప్పారు. ఎస్ఐఆర్‌తో పెద్ద ఎత్తున ఓటర్లను జాబితా నుంచి తొలగించనున్నట్టు కొన్ని రాజకీయల పార్టీలు విమర్శించినప్పటికీ, ఓటర్ల జాబితా ప్రక్షాళన విషయంలో ఈసీ అధికారులు ఎంతో ప్రొఫెషనలిజం కనబరిచారని ప్రశంసించారు. ఇటీవల కాలంలో ఏమాత్రం పొరపాట్లకు తావీయకుండా బీహార్ ఎన్నికలు జరిగాయని, అంతకు మించి మరింత మెరుగ్గా తమిళనాడులో ఎన్నికలు నిర్వహిస్తామని, సరికొత్త రికార్డు సృష్టిస్తామని తెలిపారు. ఓట్ల లెక్కింపు పక్రియ పూర్తయిన ఏడు రోజుల వరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో నమోదైన ఓట్లతో వీవీపాట్ల స్లిప్పులను వెర్ఫి÷ చేసుకోవడానికి అభ్యర్థులను అనుమతిస్తామని సీఈసీ తెలిపారు. అయితే ఇందుకు కొంత మొత్తం చెల్లించాలని అన్నారు. ఈవీఎం రౌండ్లకు ముందు పోస్టల్ బ్యాలెట్లను రెండు రౌండ్లు కౌంటింగ్ జరుపుతామని చెప్పారు.

# దర్యాప్తు సంస్థల ముసుగులో రాజకీయ కుట్రలు

**- లిక్కర్ కేసులో కోర్టు తీర్పే నిదర్శనం: దేశపతి**




**హైదరాబాద్, ఫిబ్రవరి27( వెలుతురు):**

రాజకీయ ప్రయోజనాల కోసం, ప్రత్యర్థులను అణచివేయడమే లక్ష్యంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అల్లిన కుట్రలు ఒక్కొక్కటిగా వీగిపోతుండటం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. మద్యం కేసులో ఢిల్లీ కోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన స్పందించారు. మద్యం కేసులో అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవిత వంటి నాయకులపై మోపిన అక్రమ కేసులు కేవలం రాజకీయ కక్షతో కూడుకున్నవని కోర్టు తీర్పుల ద్వారా స్పష్టమవుతోందని పేర్కొన్నారు. ఎటువంటి సాక్ష్యాధారాలు లేకుండా కేవలం రాజకీయంగా బద్నాం చేయడమే ధ్యేయంగా ఈ కేసులు బనాయించబడ్డాయని నిరూపితమయ్యిందని అన్నారు. దర్యాప్తు సంస్థలను అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన నాయకులను ఇబ్బంది పెట్టాలని చూసిన శక్తులకు ఇది గొడ్డలిపెట్టని స్పష్టం చేశారు. ఎన్ని కుట్రలు చేసినా, ఎంతటి దుష్ప్రచారం చేసినా చివరికి సత్యమే జయించిందని,ఇది కేవలం వ్యక్తుల విజయం కాదు, భారత రాజ్యాంగం పట్ల నమ్మకాన్ని పెంచే న్యాయ విజయమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీని, ఆ పార్టీ నాయకత్వాన్ని అభాసుపాలు చేయాలని చూసిన కుతంత్రాలన్నీ నేటితో పటాపంచలయ్యాయని తెలిపారు.

# చిలకూరు పూర్వ ప్రధానార్చకులు సౌందర్ రాజన్ కన్నుమూత

**- మృతికి పలువురు ప్రముఖులు సంతాపం**



**హైదరాబాద్, ఫిబ్రవరి27( వెలుతురు):**

చిలుకూరు బాలాజీ ఆలయ పూర్వ ప్రధాన అర్చకుడు సౌందర్ రాజన్ (90) కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా వృద్ధాప్య సమస్యల కారణంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. శుక్రవారం చిలుకూరులోని నివాసంలో కన్నుమూశారు. ఈ మేరకు ఆయన తనయుడు, ఆలయ ప్రస్తుత ప్రధాన అర్చకుడు రంగరాజన్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఈ ప్రసిద్ధ ఆలయాన్ని సౌందర్ రాజన్ ఎంతో కాలం క్రమశిక్షణతో, సేవానిరతితో నిర్వహించారు. భక్తులతో మమేకమై స్వామి వారి ప్రసాదాన్ని, సేవా విధానాన్ని ఎంతో ప్రశాంతంగా వివరించేవారు. వీసా దేవుడిగా చిలుకూరి ఆలయాన్ని ఆయన ప్రసిద్ధి పొందేలా చేశారు. ఇక్కడ భక్తులందరికీ ఒకేతరహా దర్శనంతో అవకాశ కల్పించారు. హుండీ లేకుండా చేశారు. భక్తులు నేరుగా దర్శనం కలిగించుకునేలా ఆలయాన్ని తీర్చిదిద్దారు. అలాగే ఆలయాన్ని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం ప్రయత్నించినా కోర్టుల ద్వారా దివంగత సౌందర్ రాజన్ పోరాడి అడ్డుకున్నారు. ఇకపోతే సౌందర్ రాజన్ ఉస్మానియా విశ్వవిద్యాలంయంలో కామర్స్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. సుదీర్ఘ కాలం ప్రొఫెసర్‌గా, తరవాత ఆయన ఉస్మానియా వర్సిటీ రిజిస్ట్రార్‌గా కూడా పనిచేసి రిటైర్ అయ్యారు. తరవాత వంశపారంపర్య ఆలయ అర్చకవృత్తిలో స్థిరపడ్డారు. ఆయన మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు. సమాచారశాఖ మాజీ కమిషనర్ కెవి రమణాచారి, తెలంగాణ శ్రీవైష్ణవసంఘం ప్రతినిధులు కూడా సంతాపం తెలిపారు.

# వరంగల్ ఆస్పత్రి నిర్మాణంలో నిర్లక్ష్యం

**- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్**

**హైదరాబాద్, ఫిబ్రవరి27( వెలుతురు):**

వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనుల్లో జాప్యంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ప్రజారోగ్యంపై ఎందుకంత నిర్లక్ష్య ధోరణి అని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. 2021 జూన్ 21వ తేదీన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్‌లో దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. 24 అంతస్తులతో రెండు వేలకు పైగా పడకల సామర్థ్యంతో పలు జిల్లాల ప్రజలకు సేవలు అందించేలా ఈ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి రూపకల్పన చేశామని తెలిపారు. రెండేళ్లలో 75 శాతం నిర్మాణ పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. 2023 వరకు కూడా ఈ ప్రాజెక్టు వేగంగా సాగిందని.. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పనులు నెమ్మదించాయని చెప్పారు. కావాలనే ఈ ఆస్పత్రి నిర్మాణ పనులను ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు.

# విద్య ద్వారానే బీసీలను శక్తివంతులను చేయవచ్చు అని భావించింది కాంగ్రెస్ ప్రభుత్వం



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 27:**

విద్య ద్వారానే బీసీలను శక్తివంతం చేయాలని ఉక్కు సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శుక్రవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన పథకాలు బిసి వర్గాల పిల్లలకు జీవితంలో ఎవరితోనైనా పోటీపడే అవకాశాలు కల్పిస్తున్నాయని, కులం ఎవరి కలలకు అడ్డు రాకూడదని ఈ ప్రభుత్వ అభిమతం అని అన్నారు.

వెయ్యి సంవత్సరాల చీకటిని ఒక దీపం పార దోలి వేయగలదు, అని సత్యాన్ని నమ్మి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ మట్టిలో శతాబ్దాలు అణగారిన వర్గాలు పై మాటనే నమ్మి బతుకుతున్నాయని అన్నారు. ఆ దీపం పేరే "విద్య" అని అన్నారు. కానీ ఆ వెలుగును అందుకోవడం ఎంత కఠినమో మన సామాజిక చరిత్ర చెబుతుందని కులం పేరుతో అణచికవేత, వివక్ష, పేదరికం, ఇవన్నీ తరతరాలుగా బలహీన వర్గాల జీవితాలలో చెప్పలేనంతగా గాయాలు మిగిల్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నిటికీ విరుగుడు మార్గమే "ఎడ్యుకేషన్ ఈస్ ది ఓన్లీ లిబరేషన్" అని ప్రజా పాలన ప్రభుత్వం నమ్మింది అన్నారు.

### వివక్షులు

ఒక సమాజంలో కొందరు ఆకాశాన్ని అందుకునే అవకాశాలతో జీవిస్తూ ఉంటే మరికొందరు కులం అనే కటకటాల్లో చిక్కుకొని వెనుకబాటు గోడలు మధ్య జీవితాన్ని గడిపేస్తున్నారని శతాబ్దాలుగా బీసీలకు జరిగిన అన్యాయంపై పోరాటం చేసేందుకు అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను బిసి బిడ్డల కోసం ఈ ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. కుల అణిచివేతను చెరిపి వేసే దిశగా విద్యా వెలుగులతో బీసీ సంక్షేమానికి కొత్త దశ దిశ చూపిస్తుందని అన్నారు. ఇవి కేవలం మాటలు కాదు ఒక సామాజిక విప్లవానికి నాంది ఈ సందేశం చదివిన ప్రతి ఒక్కరూ వారిలోనే అసమానత్వాలపై ఆలోచించకుండా ఉండలేరు ఎందుకంటే ఇది మన సమాజంలో దాగిన గాయాలను తెరిచి విద్య అనే మందు పూస్తుంది.

తరతరాలుగా కులం పేరుతో బడుగు బలహీన వర్గాలు అణిచివేతకు గురి అవుతున్నాయని వెనకబాటు వివక్ష వారి జీవితాలలో చేదు అనుభవాలుగా మారిపోయాయని ఈ వర్గాల శ్రమతో దేశం ముందుకు దూసుకు వెళుతుంటే అభివృద్ధి ఫలాలు మాత్రం వారి దరి చేరడం లేదని అన్నారు. ప్రతి వెనకబడిన కుటుంబానికి గౌరవం, అవకాశాలు,హక్కులు, ముఖ్యంగా విద్య అందేలా చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ఆదర్శ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు

### బీసీ పిల్లలకు సమగ్ర విద్య అవకాశాలు

కులం ఆధారంగా శతాబ్దాలుగా జరిగిన అణిచివేతను తుడిచి పెట్టే శక్తి ఒక విద్యకు మాత్రమే ఉంది అని ప్రభుత్వం గ్రహించిందని, బీసీ వర్గాల పిల్లలకు సమగ్ర విద్య అవకాశాలు కల్పించేందుకు కీలక నిర్ణయం తీసుకుందని ఎవరైనా తమ జీవితాన్ని మార్చుకునే తలుపు చదువు అనే ఆలోచనతో పేదవారి పిల్లలు వెనకడుగు వేయకుండా నాణ్యమైన విద్యను అందుకునేలా వసతి గృహాలు ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా చదువు ఒక ఆయుధంగా మారుతుందని అందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలంగాణలో బీసీ విద్యార్థుల కోసం రూపకల్పన చేస్తున్న పథకాలు కేవలం సంక్షేమ కార్యక్రమాలు కావు, అవి సామాజిక మార్పుకు పునాదులు అన్నారు. మోడల్ బీసీ రెసిడెన్షియల్ స్కూళ్ళు, ఆధునిక ప్రయోగశాలలు, డిజిటల్ తరగతి గదులు, అంతర్జాతీయ ప్రమాణాలతో హాస్టళ్లు, ఉచిత కౌన్సిలింగ్ కెరియర్ గైడెన్స్ ఇవన్నీ బీసీ పిల్లలకు సమాన పోటీ సామర్థ్యాన్ని అందజేస్తాయని అన్నారు.

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాలు బిసి వర్గాల పిల్లలు జీవితంలో ఎవరితోనైనా సమానంగా పోటీ చేసే అవకాశాన్ని కల్పిస్తాయని ఆయన పేర్కొన్నారు. కులం ఎవరి కలలకు అడ్డు రాకూడదు అని మా ప్రభుత్వ అభిమతం అని అన్నారు. పిల్లలకు కూడా ప్రతిభను ప్రదర్శించేందుకు సరియైన వేదికలు కల్పించడం కాంగ్రెస్ తన బాధ్యతగా భావిస్తుందని అన్నారు కుటుంబాల పేదరికం సామాజిక వెనక బాటు పిల్లల భవిష్యత్తును నిర్ణయించే పరిస్థితి ఉండకూడదని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో బీసీలు శ్రమజీవులు ఉత్పత్తిదారులు సేవలను అలాంటి వర్గాలు అణగారిపోవడం సమాజానికే నష్టం కాబట్టి బీసీ వర్గాల గౌరవాన్ని హక్కులను అవకాశాలను కాపాడడం కేవలం పరిపాలనా నిర్ణయం కాదని అది సామాజిక న్యాయం అని అన్నారు.

విద్య ద్వారా బీసీలను శక్తివంతులుగా చేయడం కులానికి అణచి వేతను వ్యవస్థనుండి తొలగించడం ప్రతి బీసీ కుటుంబంలో కనీసం ఒక ఉన్నత విద్యావంతుని తయారు చేయడం ఉద్యోగాలు, వ్యాపారాలు, నైపుణ్య అభివృద్ధి ద్వారా ఆర్థిక స్థిరత్వం కల్పించడం బీసీ పిల్లలు దేశాన్ని నడిపే స్థాయికి చేరేలా చేయడం సమానత్వం కోసం పోరాటం ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యాలని బీసీల వెలుగుల భవిష్యత్తు కోసం ప్రణాళికలు రూపొందుతున్నాయని ప్రతి పేదవాడి ఇంట్లో చదువు వెలిగే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని, చదువుకోలేని అజ్ఞానం పెద్ద శత్రువు అని ఈ అజ్ఞానాన్ని మట్టు పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తుందని నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు . తెలంగాణ బీసీల ఆత్మవిశ్వాసం నిండిన రేపటి పునాది విద్య. ఆ పునాదిని బలపరచడం కోసం సమాజంలో కొత్త ఉత్సాహాన్ని నింపడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలంగాణను సమానత్వపు సమాజంగా మార్చే దిశలో ముందడుగు వేస్తున్నామని ఇలాంటి కార్యక్రమాలు మాత్రమే కుల వివక్షను తుడిచిపెట్టి ఒక ఏకీకృత సమాజాన్ని నిర్మిస్తాయని విద్యా విజ్ఞానాన్ని అందిస్తుందని విజ్ఞానం విచక్షణను అందిస్తుందని తద్వారా సామాజిక సమానత్వం, రాజ్యాధికారం లభిస్తాయని నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.

# ప్రజల భద్రతే మా ధర్మం.. సురక్షిత ప్రయాణమే మా లక్ష్యం

**- ట్రాఫిక్ సిగ్నల్స్, మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్...**







**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 27:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో "అరైవ్ అలైవ్ 2026" రోడ్డు భద్రతా వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఆదర్శనగర్ కాలనీ, పస్తాపూర్ చౌరస్తాలలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్‌ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ప్రారంభించారు. అనంతరం ఎస్.వి. ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మెగా ఐ-చెక్అప్ మెడికల్ క్యాంప్‌కు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడడమే "అరైవ్ అలైవ్ 2026" ప్రధాన లక్ష్యమని తెలిపారు. జహీరాబాద్ పట్టణం జాతీయ రహదారులతో అనుసంధానమై ఉండటంతో ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉంటుందని, ప్రమాదాల నివారణకు కీలక కూడళ్లలో సిగ్నల్స్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ సబ్-డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఆర్టీసీ, స్కూల్ బస్సులు, లారీలు, ఆటోలు నడిపే డ్రైవర్లకు కంటి చూపు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చూపులో లోపాలు ఉన్న వారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేస్తున్నామని చెప్పారు. సురక్షిత డ్రైవింగ్‌కు స్పష్టమైన చూపు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, వాహనాలను పరిమిత వేగంతో నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. వాహనాల స్థితిని తరచూ తనిఖీ చేసుకోవాలని సూచిస్తూ, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలనే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సైదా నాయక్, ఇన్‌స్పెక్టర్లు శివలింగం, హనుమంతు, మున్సిపల్ చైర్మన్ యూనస్, వైస్ చైర్మన్ శిరిషాసురేందర్ రెడ్డి, కమిషనర్ జైత్రం, ఆర్టీసీ డిపో మేనేజర్ స్వామి, మోటర్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, టౌన్, రూరల్ ఎస్ఐలు వినయ్ కుమార్, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య పాఠశాల వార్షికోత్సవంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు

**- సీనియర్ సివిల్ జడ్జి జి. కవిత దేవి మార్గదర్శనం...**



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 27:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఆచార్య పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవిత దేవి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తన ప్రసంగంలో ఆమె విద్యార్థులు క్రమశిక్షణతో ఉండడం, పెద్దలను గౌరవించడం, విద్యపై పూర్తి దృష్టి పెట్టడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. చదువు మాత్రమే కాకుండా, ప్రాథమిక చట్టాలపై అవగాహన కలిగి ఉండటం కూడా ప్రతి విద్యార్థి బాధ్యత అని అన్నారు. సమాజంలో చట్టాలు మన హక్కులను రక్షించడమే కాకుండా, కర్తవ్యాలను గుర్తు చేస్తాయని వివరించారు. నిత్యజీవితంలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను చట్టపరమైన మార్గాల ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా బాలికల భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ, తోటి విద్యార్థినుల పట్ల ఎవరైనా అసభ్యంగా లేదా దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థినులు అప్రమత్తంగా ఉండి, ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పెద్దలకు తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు, మోటార్ వాహనాల చట్టం, బాల కార్మిక నిరోధక చట్టం, బాల్య వివాహ నిర్మూలన చట్టం, అలాగే ఉచిత న్యాయ సహాయం వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, వ్యక్తిగత సమాచారం పంచుకునేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చుట్టుపక్కల బాల్య వివాహాలు లేదా బాల కార్మికుల సమస్యలు ఎక్కడైనా గమనించిన పక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులకు లేదా 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు. మరిన్ని వివరాలు లేదా న్యాయ సహాయం కోసం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు, అధ్యాపకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యా కమిషన్‌లో విద్యావేత్తలేరీ ?

- **విద్యావేత్తలే లేని కమిటీ నివేదికతో సాధించేదేమిటి**
- **బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు**

**హైదారాబాద్,ఫిబ్రవరి27 వెలుతురు:**

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యా కమిషన్‌లో అనుభవమున్న విద్యావేత్తలు లేరని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అన్నారు. తెలంగాణ విద్యా కమిషన్‌లో స్కూల్ పిల్లలకు గానీ, కాలేజీ లేదా యూనివర్సిటీ స్థాయిలో బేసిక్ పాఠాలు చెప్పిన అనుభవం ఉన్న విద్యావేత్త ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు. కమిషన్ ఇచ్చిన నివేదికపై హరీష్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. అసలు విద్యావేత్తలే లేని కమిటీని వేసి, వారితో విద్యా విధానంపై నివేదిక ఇప్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. విద్యా కమిషన్‌లో అసలైన విద్యావేత్తలు ఎక్కడ అని ప్రశ్నించారు. జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న ఇద్దరు ప్రొఫెసర్లు మినహా, ఎడ్యుకేషన్ లో పీహెచ్‌డీ చేసిన వాళ్లు కానీ, స్కూల్ సిలబస్ తయారీలో, కోర్ సైన్స్ సబ్జెక్టుల్లో పట్టున్న వాళ్లు కానీ ఈ కమిటీలో ఒక్కరైనా లేరని పేర్కొన్నారు. ఈ కమిటీ చైర్మన్ ఒక రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అని పైగా ఆయనొక ఇంజనీర్ అని అన్నారు.



ఆఫీసులు నడపడం వేరు. చదువులు చెప్పడం వేరు. పరిపాలనలో అనుభవం ఉన్నంత మాత్రాన. పిల్లల సైకాలజీ, పాఠాలు చెప్పే పద్ధతుల మీద పూర్తి అవగాహన ఉన్నట్టా. తెలంగాణ విద్యా భవిష్యత్తును మార్చేంత అర్హత, నైపుణ్యం ఈ కమిటీకి ఉందని మీరు నిజంగానే నమ్ముతున్నారా అంటూ ప్రశ్నించారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే అత్యంత కీలకమైన విద్యా కమిషన్‌లో విద్యావేత్తలు, అనుభవం ఉన్న టీచర్లు, పిల్లల మనస్తత్వం తెలిసిన చైల్డ్ సైకాలజిస్టులు, సబ్జెక్ట్ నిపుణులు లేకుండానే రాష్ట్రానికి ఏకంగా ఒక కొత్త విద్యా విధానాన్ని తయారు చేయొచ్చనే గొప్ప ఆలోచన మీకే దక్కుతుందని పేర్కొన్నారు.సిలబస్ ఎలా ఉండాలి, బోధనా పద్ధతులు ఎలా ఉండాలి అనేది గ్రౌండ్ లెవెల్లో పాఠాలు చెబుతున్న సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్ కు తెలుస్తుంది కానీ.. అసలు ఆ సంబంధమే లేని అధికారులకు, వేరే రంగాల వారికి ఎలా తెలుస్తుందని నిలదీశారు. విద్యావ్యవస్థ మీద కనీస అవగాహన లేకుండా, అర్హత లేని వారితో ప్రయోగాలు చేయడం అంటే తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటమేనని అన్నారు. విద్యాశాఖను ముఖ్యమంత్రి ఎంత నిర్లక్ష్యంగా గాలికి వదిలేశారో చెప్పడానికి ఈ కమిటీ ఏర్పాటే ఒక ఉదాహరణ అని విమర్శించారు. కొత్త విద్యా విధానం విషయంలో తెలంగాణలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లు పారదర్శకతను కోరుకుంటున్నారని తెలిపారు. గడిచిన రెండేండ్లుగా విద్యాశాఖను గాలికి వదిలేసి, సబ్జెక్ట్ తెలిసిన విద్యావేత్తలకు ఈ బాధ్యత అప్పగించకుండా, సంబంధం లేని వారితో కమిటీ వేసి కాలయాపన చేసి ఏం సాధించినట్లని ఆరోపించారు. వేసిన కమిటీ ఎంత గొప్పగా ఉంటే, వారిచ్చిన నివేదిక ఇంకెంత గొప్పగా ఉంటుందో అర్థమవుతున్నదని, విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించే నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు.


# విరోష్ జంట పోస్టులకు మిలియన్లకొద్దీ వ్యూస్




టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ-రష్మికలు మూడు ముళ్ల బంధంతో ఒక్కటయిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26, గురువారం ఉదయం 10 గంటల 10 నిమిషాలకు విజయ్, రష్మిక మెడలో తాళి కట్టడంతో వీరి వివాహం సంప్రదాయబద్ధంగా పూర్తయ్యింది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరైన ఈ వేడుక రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో హిందూ సాంప్రదాయాల ప్రకారం ఘనంగా జరిగింది. పెళ్లి అనంతరం నూతన దంపతులు తమ ఆనందాన్ని అభిమానులతో పంచుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వివాహ వేడుక ఫోటోలను షేర్ చేస్తూ రష్మిక హృదయాన్ని తాకే సందేశాన్ని పోస్ట్ చేశారు. హాయ్ మై లవ్స్.. నా భర్త విజయ్ దేవరకొండని పరిచయం చేస్తున్నాను అంటూ ప్రారంభించిన ఆమె, విజయ్ తన జీవితంలో ఎంత ప్రత్యేకమో భావోద్వేగంగా వివరించారు. నిజమైన ప్రేమ అంటే ఏమిటో చూపించిన వ్యక్తి విజయ్ అని, ప్రతిరోజూ పెద్ద కలలు కనమని ప్రోత్సహించిన వ్యక్తి ఆయనేనని చెప్పారు. తనలోని పాజిటివిటీని వెలికితీసిన వ్యక్తి విజయ్ అంటూ, 'నేను ఈ వ్యక్తి గురించి ఒక పుస్తకం రాయగలను' అని రష్మిక పలు ఫోటోలు షేర్ చేశారు. అలానే విజయ్ దేవరకొండ కూడా భావోద్వేగ పోస్టుతో అభిమానులను ఆకట్టుకున్నారు. ఒక రోజు ఆమెను చాలా మిస్ అయ్యాను. ఆమె ఉంటే నా రోజు ఇంకా బాగుండేదని అనిపించింది. ఆమెతో ఉంటే ఎక్కడైనా ఇంటి అనుభూతి కలుగుతుందని భావించాను. అందుకే నా బెస్ట్ ఫ్రెండ్‌ను నా భార్యగా చేసుకున్నాను. 26.02.2026' అంటూ తన ప్రేమను వ్యక్తం చేస్తూ పిక్స్ షేర్ చేశారు. అయితే విజయ్ దేవరకొండ పెట్టిన పోస్ట్‌కి కొద్ది గంటలలోనే 13 మిలియన్స్‌కి పైగా వ్యూస్ రాగా, రష్మిక పోస్ట్‌కి 15 మిలియన్స్‌కి పైగా వ్యూస్ వచ్చినట్టు తెలుస్తుంది. అంటే ఇద్దరికి కలిపి 28 మిలియన్స్‌కి పైగానే వ్యూస్ వచ్చాయి. ఇది సరికొత్త రికార్డ్ అంటున్నారు. భారతీయ సెలబ్రిటీల వివాహ జీవితాలలో ఇదో సరికొత్త రికార్డ్ అని చెబుతున్నారు. ఇక వీరి రిసెప్షన్ మార్చి 4న హైదరాబాద్ వేదికగా అట్టహాసంగా జరగనున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ నూతన దంపతులు కలిసి రణబాలి అనే పీరియడ్ యాక్షన్ డ్రామాలో నటిస్తున్నారు. భార్యాభర్తలుగా మారిన తర్వాత వీరిద్దరూ కలిసి నటిస్తున్న తొలి చిత్రం ఇదే కావడం విశేషం.

# ఉదయపూర్ ఎయిర్‌పోర్టులో కొత్త జంట సందడి

టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో అత్యంత వైభవంగా వీరి వివాహం జరిగింది. అయితే పెళ్లయిన మరుసటి రోజు ఈ నూతన వధూవరులు ఉదయ్‌పూర్ ఎయిర్‌పోర్ట్‌లో ప్రత్యక్షమవడంతో అక్కడ ఒక్కసారిగా సందడి నెలకొంది. కొత్త పెళ్లికూతురు రష్మిక ఎరుపు రంగు సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోగా, విజయ్ స్టైలిష్ ఇండో-వెస్ట్రన్ అవుట్‌ఫిట్‌లో రాజసం ఉట్టిపడేలా కనిపించారు. తమ అభిమాన జంటను చూడటానికి ఎయిర్‌పోర్ట్‌కు భారీగా చేరుకున్న అభిమానులకు విజయ్, రష్మిక చిరునవ్వుతో అభివాదం చేస్తూ, ఫ్లయింగ్ కిసెస్ ఇస్తూ ఉత్సాహపరిచారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. వీరు నేరుగా ఢిల్లీ వెళ్లి ప్రధాని మోడీని, కేంద్రమంత్రి అమిత్ షాను కలిశారు.







# ప్రాణస్నేహితులిద్దరూ వివాహంతో ఒక్కటయ్యారు

## కళ్యాణి ప్రియదర్శన్ పోస్ట్

క్యూట్ కపుల్ విజయ్ దేవరకొండ-రష్మిక మందన్నా వివాహ బంధంతో ఒక్కటైన విషయం తెలిసిందే. పెళ్లి అనంతరం విజయ్?రష్మిక తమ వివాహ వేడుక ఫోటోలను సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. దీంతో 'విరోష్' జంటకు అభిమానుల నుంచి శుభాకాంక్షల వెల్లువ కురుస్తోంది.ఇదిలా ఉండగా, రష్మికకు స్నేహితురాలైన కళ్యాణి ప్రియదర్శన్ సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. విజయ్-రష్మికల పెళ్లి ఫోటోను షేర్ చేస్తూ ఆమె భావోద్వేగంగా రాసుకొచ్చారు. అత్యంత దయగల అమ్మాయి తన ప్రాణ స్నేహితుడిని వివాహం చేసుకోవడం నేను చూశాను. ఆమె అతడి వైపు అడుగులు వేస్తూ వస్తున్నప్పుడు ఇద్దరి కళ్లలో కనిపించిన ఆనందభాష్పాలు వారి ప్రేమకు గుర్తులుగా మారాయి అంటూ పేర్కొన్నారు. అలాగే, ఆమె ప్రతి అడుగు ఎన్నో భావోద్వేగ క్షణాలను మోసుకువస్తున్నట్టుగా అనిపించింది. వారి మౌనమే ప్రతిదానికి సమాధానంగా నిలిచింది. స్నేహంగా మొదలై ప్రేమగా మారిన ఈ జంటను ఇలా చూడటం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. వీరికి ఇది మరో అందమైన ప్రారంభం అని కళ్యాణి తన పోస్ట్‌లో తెలిపారు. కళ్యాణి ప్రియదర్శన్ చేసిన ఈ ఎమోషనల్ పోస్ట్ సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది. అభిమానులు ఆమె పోస్ట్‌ని షేర్ చేస్తూ, నూతన దంపతులకు మరోసారి శుభాకాంక్షలు తెలుపుతున్నారు.గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ చిత్రాలలో కలిసి నటించిన ఈ జంట ఇప్పుడు భార్య భర్తలుగా మారారు. స్నేహం ప్రేమగా మారి ఇప్పుడు వివాహ బంధంతో ఒకటవ్వడం అభిమానులను ఆనందంలో ముంచెత్తుతోంది.టాలీవుడ్‌లో ఈ పెళ్లి వేడుక హాట్ టాపిక్‌గా మారగా, సెలబ్రిటీలు, ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా కొత్త జంటకి ఆశీస్సులు అందిస్తున్నారు.

# దీపిక అవకాశాలు చేజార్జుకుంటోందా ?

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణెళి ఇటీవల వరుస వార్తలతో ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారుతున్నారు. ఆమె కండీషన్స్ కారణంగా ఇప్పటికే ఒప్పుకున్న ప్రాజెక్టులు చేజారిపోతున్నాయనే ప్రచారం గత కొద్ది రోజులుగా నడుస్తోంది. ముఖ్యంగా టాలీవుడ్‌లో భారీ స్థాయిలో తెరకెక్కుతున్న స్పిరిట్, కల్కి 2 చిత్రాల నుంచి ఆమె బయటకు వచ్చినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా మరో హాలీవుడ్ అవకాశం కూడా చేజారిందనే టాక్ వినిపిస్తోంది. హాలీవుడ్‌లో పాపులర్ సిరీస్‌గా రూపొందిన ది వైట్ లోటస్ నాలుగవ సీజన్ కోసం దీపికా పదుకొనే పేరును మేకర్స్ పరిశీలించినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గ్లోబల్ రీచ్ ఉన్న ఈ సిరీస్‌లో నటించే అవకాశం దక్కింది అంటే అంతర్జాతీయంగా మంచి గుర్తింపు దక్కే అవకాశం ఉంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్ కోసం మేకర్స్ ఆమెను ఆడిషన్‌కు రావాలని కోరినట్లు సమాచారం. కానీ, తాను ఆడిషన్‌కు హాజరు కాలేనని దీపికా స్పష్టం చేసినట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో ఆమె స్థానంలో మరో నటిని ఎంపిక చేసుకునే దిశగా 'ది వైట్ లోటస్' టీమ్ ముందుకు సాగిందని తెలుస్తోంది. ప్రముఖ అంతర్జాతీయ సిరీస్‌లో నటించే అవకాశం కోల్పోయిందనే వార్తలతో దీపికా అభిమానులు నిరాశకు గురవుతున్నారు. ఇప్పటికే కొన్ని పెద్ద ప్రాజెక్టుల నుంచి బయటకు వచ్చిన నేపథ్యంలో, హాలీవుడ్ కమ్‌బ్యాక్‌కు ఇది మంచి అవకాశంలా భావించకుండా ఇలా ఎందుకు బయటకు వచ్చిందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.






# కామెడీలో కథాత్మక జోడింపు.. విష్ణు విన్యాసం మూవీ..

శ్రీవిష్ణుని మ్యాన్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ అనే పేరుంది. దానికి తగ్గట్టే 'విష్ణు విన్యాసం' సినిమాను మొదట్నుంచీ పూర్తి వినోదాత్మక చిత్రంగా ప్రచారం చేశారు. శ్రీవిష్ణు కామెడీ మూవీ అనగానే ఆడియన్స్‌లో అంచనాలు కామన్. దాంతో నిర్మాణంలో ఉండగానే సినిమాపై హైప్ మొదలైంది. దానికి తగ్గట్టు ప్రచార చిత్రాలు కూడా సినిమాపై అంచనాలు పెంచాయి. 'విష్ణు విన్యాసం' అనే టైటిల్ పెట్టి తొలి అడుగులోనే ఆడియన్స్‌లో మార్కులు కొట్టేశాడు దర్శకుడు యదునాథ్ మారుతీరావు. విష్ణు(శ్రీవిష్ణు) ఓ కాలేజ్‌లో ట్రైనీ లెక్చరర్‌గా పని చేస్తుంటాడు. తను పర్మినెంట్ అవ్వాలంటే అల్రెడీ అక్కడ పనిచేస్తున్న లెక్చరర్స్‌లో ఎవరో ఒకరి దగ్గర అసిస్టెంట్‌గా కొన్నాళ్లు పనిచేయాలి. తనెవరి దగ్గరైతే పనిచేశాడో.. వాళ్లకు విష్ణు ప్రవర్తన, కేపబులిటీ నచ్చితే.. వాళ్లు కాలేజ్ హై కమాండ్‌కి రిఫర్ చేస్తే అప్పుడు అతను పర్మినెంట్ లెక్చరర్ అవుతాడు. దీనికోసం సర్వవిధాలా ప్రయత్నిస్తుంటాడు విష్ణు. అయితే.. విష్ణుని ఎలాగైనా కాలేజ్ నుంచి పంపించేయాలని కొందరు లెక్చరర్స్ ప్రయత్నిస్తుంటారు. విష్ణుని ఎవరి దగ్గరా చేరనీయకంపడా పావులు కదుపుతుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో అదే కాలేజ్‌లో పనిచేస్తున్న లేడీ లెక్చరర్ మనీషా(నయన్‌సారిక) విష్ణుని తన అసిస్టెంట్‌గా చేర్చుకుంటుంది. మనీషా అదొక టైప్. అన్ని వ్యసనాలూ ఉన్నట్టు కనిపిస్తున్న మనీషా దగ్గర తప్పక పనిచేస్తుంటాడు విష్ణు. కొన్ని నాటకీయ పరిణామాల కారణంగా మనీషా, విష్ణు ప్రేమలో పడతారు. పెళ్లి కూడా చేసుకోవాలనుకుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో విష్ణుకు మనీషాకు సంబంధించిన ఓ నిజం తెలుస్తుంది. ఇంతకీ ఏవిటా నిజం? అసలు అన్ని వ్యసనాలూ ఉన్న అమ్మాయిలా మనీషా ఎందుకు కనిపించింది? అసలు శ్రీవిష్ణుకు మనీషా ఎందుకు దగ్గరైంది? మనీషాకూ, విష్ణుకీ పెళ్లి జరిగిందా? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ. కథలోని కాంప్లిట్టే వైరైటీగా ఉంది.

ప్రారంభం నుంచి ప్రశ్నలతోనే కథను మొదలుపెట్టాడు దర్శకుడు యదునాథ్ మారుతీరావు. జాతకాలను అతిగా విశ్వసించే హీరో.. జాతకంలో ఉండకూడని లోపం ఉన్న హీరోయిన్. ఇలాంటి ఇద్దరూ ప్రేమలో పడితే?.. అనేది ఈ కథలో కొత్తపాయింట్. దాన్ని దర్శకుడు మారుతీరావు వినోదాత్మకంగా చెప్పాడు. ఒకానొక దశలో హీరోయిన్ క్యారెక్టర్‌పైనే ఆడియన్స్‌కి అనుమానం కలిగేలా చేశాడు. ఈ క్రమంలో బాగా నవ్వించాడు కూడా. ఇంట్రవెల్ బ్యాంగ్‌లో అసలు విషయం రివీల్ చేసి, అందరికీ షాక్ ఇచ్చాడు. సెకాండాఫ్ అంతా అసలు కథను నడిపించాడు. చివరకు వినోదాత్మకంగా ముగింపు పలికాడు. ఓ విధంగా ఇది హీరోయిన్ కథ. ఆమె జీవితంలోకి హీరో రావడం, ఆమె జీవితానికి ఓ అర్థాన్నివ్వడంతో కథ ముగిసింది. మొత్తంగా ప్రథమార్ధం కామెడీగా, ద్వితీయార్ధం కాస్తంత కామెడీ, కాస్తంత ఎమోషన్స్‌తో సరదాగా సినిమా గడిచిపోయింది..ఎప్పటిలాగే మంచి జోష్‌తో తెరపై శ్రీవిష్ణు సందడి చేశారు. మ్యాన్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ అనే బిరుదుని సార్థకం చేశాడు. ఇక ఇందులో కీలక పాత్ర పోషించిన నయన్‌సారిక కూడా చాలా బాగా నటించింది. నిజానికి ఆ అమ్మాయిది చాలా బరువైన పాత్ర. అతి తక్కువ పిరియడ్‌లో ఇంత మంచి పాత్ర దొరకడం నిజంగా తన అదృష్టమే. ఇక కమెడియన్ సత్య ఎప్పటిలాగే అందర్నీ నవ్వించాడు. ఇక మిగతా నటీనటులంతా తమతమ పాత్రలకు న్యాయం చేశారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

## - బకాయల కోసం రూ.745 కోట్లు విడుదల

**హైదరాబాద్, ఫిబ్రవరి27( వెలుతురు):**
తెలంగాణ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పెండింగ్ బకాయిలు రూ.745 కోట్లు విడుదల చేసింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో అధికారులు ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. విడతల వారీగా బకాయిలు విడుదల చేస్తామని గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు తాజాగా బకాయిలు విడుదలయ్యాయి. మరోవైపు గ్రామ పంచాయతీలకు సైతం రూ.389 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల ఆర్థిక బకాయిల విషయంలో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం నాడు ఆయన ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు రూ.745 కోట్ల పెండింగ్ బిల్లులను విడుదల చేశారు. గతంలో ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపిన తర్వాత పెండింగ్ బిల్లులను విడతల వారీగా క్లియర్ చేస్తామన్న హామీని ప్రభుత్వం నిలబెట్టుకుంది. ప్రభుత్వం విడుదల చేసిన రూ.745 కోట్లతో ఉద్యోగులకు పెద్ద ఊరట లభించినట్లయింది. కేవలం ఉద్యోగులకే కాకుండా, గ్రామాల్లో అభివృద్ధి పనులు, పెండింగ్ బిల్లుల కోసం ప్రభుత్వం అదనంగా రూ389 కోట్లను ఆర్థిక శాఖ విడుదల చేసింది. ఈ నిధుల విడుదల ద్వారా గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులు వేగవంతం కావడంతో పాటు, ఎంతోమంది ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయని అంటున్నారు.

# సౌత్ గ్రూప్ అంటూ పేర్కొనడాన్ని తప్పపట్టిన కోర్టు

## - ప్రాంతాల వారీగా నేరాన్ని నిర్ధారించలేమని వ్యాఖ్య



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి27( వెలుతురు):**
ఢిల్లీ లిక్కర్ కేసులో 'సౌత్ గ్రూప్' పేరుపై సీబీఐ కోర్టు తీవ్ర అభ్యంతరం తెలిపింది. లిక్కర్ కేసులో కొంతమంది నిందితులను వారి ప్రాంతాన్ని ఆధారంగా చేసుకుని 'సౌత్ గ్రూప్' అని పిలవడం సరైన పద్ధతి కాదని న్యాయస్థానం హెచ్చరించింది. 'సౌత్ గ్రూప్' అనే పదానికి చట్టంలో ఎలాంటి ఆధారం లేదని స్పష్టం చేసింది. నేరం నిరూపించడానికి ప్రాంతం లేదా వారు ఎక్కడి వాళ్లు అన్నది సంబంధం లేదని తేల్చిచెప్పింది. మరి మిగతా నిందితులను 'నార్త్ గ్రూప్' అని ఎందుకు పేరు పెట్టలేదని... ఇది ఒకపక్షపాతంగా కనిపిస్తోందని మందలించింది. ప్రాంతం ఆధారంగా ఇలా పిలవడం వల్ల ప్రజల్లో, కోర్టులో కూడా ఒక తప్పుడు భావన కలుగుతుందని సీబీఐ కోర్టు అభిప్రాయపడింది. క్రిమినల్ కేసులు వ్యక్తి చేసిన పనిపై ఆధారపడి ఉండాలని, అతను ఎవరు..?, ఎక్కడి వాళ్లు,? అన్నవిషయంపై కాదని స్పష్టం చేసింది. నిందితుడిని అతని చర్యల ఆధారంగా మాత్రమే విచారించాలని సూచించింది. అతని జాతి, ప్రాంతం, జాతీయత వంటి అంశాలను ఈ కేసులోకి లాగడం తగదని పేర్కొంది. ఇలా చేయడం న్యాయమైన విచారణ హక్కుకు విరుద్ధమని తెలిపింది. అమెరికా కోర్టు ఇచ్చిన ఒక తీర్పును కూడా ఉదాహరణగా సీబీఐ కోర్టు ప్రస్తావించింది. జాతి లేదా జాతీయత ఆధారంగా నిందితులను పిలవడం తప్పని అక్కడ కూడా చెప్పారని న్యాయస్థానం గుర్తు చేసింది. ఇకపై చార్జ్‌షీట్లు తయారు చేసే సమయంలో దర్యాప్తు సంస్థ చాలా జాగ్రత్తగా ఉండాలని సీబీఐ కోర్టు హెచ్చరికలు జారీ చేసింది. నిందితుల గురించి తటస్థంగా, సాక్ష్యాల ఆధారంగా మాత్రమే రాయాలని సూచించింది. ప్రాంతం, గుర్తింపు వంటి అంశాలను ఉపయోగించడం మానుకోవాలని మందలించింది. నిందితుడు చేసిన నేరాన్ని మాత్రమే చూడాలని.. అతను ఎక్కడి వారన్నది కాదని సీబీఐ కోర్టు స్పష్టం చేసింది.

# అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి కార్యకర్త

## - సిఎం సహాయనిధి నుంచి చెక్కును అందించిన ఎమ్మెల్యే



**నెల్లూరు, ఫిబ్రవరి27( వెలుతురు):**
కోవూరు మండలం గంగవరం గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ కార్యకర్త గొర్రెపాటి శ్రీనివాసులు రెడ్డికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.3,74,585 ఆర్థిక సాయం మంజూరైంది. శుక్రవారం ఆ చెక్కును కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా పాటూరు నీటి సంఘాల ఉపాధ్యక్షుడు శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి మాట్లాడుతూ గంగవరం తెదేపా కార్యకర్త గొర్రపాటి శ్రీనివాసులు రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి తెలియజేయగానే.. ఆమె నేరుగా ఆయన ఇంటికి వచ్చి పరామర్శించారు. అనంతరం సీఎం సహాయ నిధి ద్వారా రూ.3,74,585 ఆర్థిక సహాయం మంజూరయ్యేలా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. కార్యకర్తల సంక్షేమానికి తెదేపా చేస్తున్న కృషిని కొనియాడారు. ఎమ్మెల్యే వెంట గంగవరం తెదేపా అధ్యక్షులు తలారి ఏడుకొండలు తదితరులు ఉన్నారు.

# రైలు పట్టాలపై యువకుడి మృతదేహం

**నాయుడుపేట ఫిబ్రవరి27( వెలుతురు):**
పండ్లూరు రైల్వే లైన్ పై హుస్సేన్ తల లేని డెడ్ బాడీ కలకలం రేపింది. మృతుడు ముస్లిం వీధికి చెందిన ఉస్మాన్ అనే యువడితో ఓ హిజ్రాతో సంబంధాలు వున్నాయి. ఉస్మాన్ సోదరుడు హుస్సేన్ హిజ్రా వద్ద కొంత బంగారాన్ని తీసుకుని కొదవ పెట్టి వాడుకున్న వైనం. హిజ్రా మరి కొంత మందితో కలిసి ఆటోలో వచ్చి హుస్సేన్ ను కిడ్నాప్ చేసినట్టు సమాచారం. పండ్లూరు రైల్వే ట్రాక్ పై తలలేని హుస్సేన్ డెడ్ బాడీ దొరకడంతో స్థానికులలో కలవరపాటు రేపింది. విషయం తెలుసుకున్న నాయుడుపేట పోలీసులు ఘటనపై విచారిస్తున్నట్లు తెలుస్తోంది.

# సమాజ వికాసానికి సైన్స్ ఉపయోగాలు విస్తృత విశ్లేషణ



డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

**మానవ సమాజం అభివృద్ధి చెందాలంటే ఆలోచనా పరిపక్వత అవసరం. ఆ పరిపక్వతకు ప్రధాన ప్రేరణగా నిలిచింది సైన్స్. ప్రకృతిని అర్థం చేసుకునే ప్రయత్నంలో ప్రారంభమైన శాస్త్రీయ అన్వేషణ క్రమంగా మానవ జీవన విధానాన్ని పూర్తిగా మార్చే స్థాయికి చేరింది. సైన్స్ ప్రయోగశాలలకే పరిమితమైన జ్ఞానం కాదు. అది ప్రతి వ్యక్తి నిత్య జీవితంలో కనిపించే శక్తి. ఆహార వినియోగం నుంచి ఆరోగ్య సంరక్షణ వరకూ, సమాచార మార్పిడి నుంచి అంతరిక్ష అన్వేషణ వరకూ సైన్స్ సమాజానికి దిశానిర్దేశకంగా మారింది.**

20వ శతాబ్దం ప్రారంభంలో ప్రపంచ సగటు జీవిత కాలం 32 సంవత్సరాలు మాత్రమే ఉండేది. 2024 నాటికి అది 73 సంవత్సరాలకు చేరింది. ఈ పెరుగుదల వెనుక శాస్త్రీయ వైద్య పరిశోధనల పాత్ర కీలకం. టీకాల అభివృద్ధి వల్ల శిశు మరణాల రేటు గణనీయంగా తగ్గింది. 1950కు ముందు ప్రతి 1000 జననాలకు 150 మరణాలు నమోదయ్యేవి. 2020 తర్వాత ఈ సంఖ్య 28కు తగ్గింది. ఈ మార్పు సైన్స్ మానవ జీవనానికి ఎంత ప్రాధాన్యం ఇస్తుందో స్పష్టంగా చూపిస్తుంది.

ఒకప్పుడు అంటువ్యాధులు సమాజాన్ని భయాందోళనకు గురిచేసేవి. 1980లో ప్రపంచవ్యాప్తంగా పోలియో కేసులు 350000గా నమోదయ్యాయి. 2023 నాటికి ఈ సంఖ్య 99% తగ్గింది. శుభ్రతపై శాస్త్రీయ అవగాహన పెరగడం వల్ల ప్రజారోగ్యం బలపడింది. 1990 నుంచి 2020 మధ్య శుభ్రమైన తాగునీరు అందుబాటులో ఉన్న జనాభా శాతం 76 నుంచి 90కు పెరిగింది. ఈ గణాంకాలు సైన్స్ సమాజ ఆరోగ్యాన్ని ఎలా కాపాడుతోందో వివరిస్తాయి.

వైద్య రంగంలో సాంకేతిక పురోగతి వ్యాధి నిర్ధారణలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. 1990కు ముందు క్యాన్సర్ ప్రారంభ దశలో గుర్తించే అవకాశం 25% మాత్రమే ఉండేది. 2022 నాటికి ఈ శాతం 70కు చేరింది. ఆధునిక స్కానింగ్ పద్ధతులు చికిత్స ఫలితాలను మెరుగుపరిచాయి. 2015 తర్వాత టెలిమెడిసిన్ వినియోగం గ్రామీణ ప్రాంతాల్లో 40% పెరిగింది. ఈ పరిణామం వైద్య సేవలు నగరాలకు మాత్రమే పరిమితమయ్యే పరిస్థితిని తగ్గించింది.

పర్యావరణ రంగంలో సైన్స్ పాత్ర మరింత కీలకంగా మారింది. 1880 నుంచి 2023 వరకు ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 1.2 డిగ్రీలు పెరిగింది. ఈ పెరుగుదల వాతావరణ అస్థిరతకు కారణమైంది. సముద్ర మట్టం ప్రతి దశాబ్దానికి 3.4 మిల్లీమీటర్లు పెరుగుతున్నట్లు పరిశోధనలు సూచిస్తున్నాయి. ఈ సమస్యలను గుర్తించడం మాత్రమే కాదు, పరిష్కార మార్గాలను సూచించడంలో కూడా సైన్స్ ముందుంది.

పునరుత్పాదక శక్తి అభివృద్ధి ఈ దిశగా కీలకమైన అడుగు. 2010లో ప్రపంచ విద్యుత్ ఉత్పత్తిలో పునరుత్పాదక శక్తి వాటా 18% మాత్రమే ఉండేది. 2023 నాటికి ఇది 30%కు చేరింది. సౌర విద్యుత్ ఉత్పత్తి వ్యయం 2010 నుంచి 2022 మధ్య 80% తగ్గింది. ఈ మార్పు శక్తి ఉత్పత్తిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చింది.

సాంకేతిక రంగంలో సైన్స్ ప్రభావం సంఖ్యల రూపంలో స్పష్టంగా కనిపిస్తుంది. 1995లో ప్రపంచ ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 16000000 మాత్రమే ఉండేది. 2024 నాటికి ఈ సంఖ్య 5200000000కు చేరింది. సమాచార ప్రసార వేగం గణనీయంగా పెరిగింది. 5+ సాంకేతికత ద్వారా డేటా ప్రసార వేగం 4+తో పోలిస్తే 10 రెట్లు అధికంగా ఉంది. ఈ వేగం పరిశోధన రంగాన్ని మరింత చురుకుగా మార్చింది.

కృత్రిమ మేధస్సు వినియోగం పరిశోధన విధానాన్ని పూర్తిగా మార్చింది. డేటా విశ్లేషణలో 50% సమయం ఆదా అయినట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి. అంతరిక్ష రంగంలో శాస్త్రీయ పురోగతి మానవ జ్ఞాన పరిమితులను విస్తరించింది. 1969లో మానవుడు చంద్రునిపై అడుగు పెట్టాడు. 2023 నాటికి మంగళ గ్రహంపై 5 రోవర్లు పరిశోధన నిర్వహిస్తున్నాయి.

ఆర్థిక రంగంలో సైన్స్ ఆధారిత అభివృద్ధి సమాజ నిర్మాణాన్నే మార్చింది. 2000 సంవత్సరంలో ప్రపంచ స్థూల దేశీయోత్పత్తిలో సాంకేతిక రంగం వాటా 8%గా ఉండేది. 2024 నాటికి ఇది 22%కు పెరిగింది. పరిశోధనాభివృద్ధిపై జిడిపిలో 2%కు పైగా ఖర్చు చేసే దేశాలు వేగవంతమైన ఆర్థిక వృద్ధిని నమోదు చేస్తున్నాయి. బయోటెక్నాలజీ రంగంలో 2010 నుంచి 2023 మధ్య 12000000 కొత్త ఉద్యోగాలు ఏర్పడ్డాయి.

వ్యవసాయ రంగంలో శాస్త్రీయ విధానాల వినియోగం ఆహార భద్రతను బలపరిచింది. 1960లో హెక్టారుకు సగటు ధాన్య దిగుబడి 1.4 టన్నులు మాత్రమే ఉండేది. 2022 నాటికి ఇది 4.5 టన్నులకు చేరింది. ప్రెసిషన్ వ్యవసాయం ద్వారా నీటి వినియోగం 30% తగ్గింది. వ్యాధి నిరోధక విత్తనాల వాడకం వల్ల పంట నష్టం 25% తగ్గింది. పోషక లోపంతో బాధపడే జనాభా శాతం 1990లో 23గా ఉండగా, 2020 నాటికి 9కు తగ్గింది.

విద్య రంగంలో సైన్స్ ఆధారిత సాంకేతికతలు అభ్యాస విధానాన్ని మార్చాయి. 2012లో ఆన్‌లైన్ విద్యలో పాల్గొన్న విద్యార్థుల సంఖ్య 30000000గా ఉండేది. 2024 నాటికి ఇది 220000000కు చేరింది. డిజిటల్ సాధనాల వినియోగం వల్ల అభ్యాస ఫలితాలు 35% మెరుగైనట్లు పరిశోధనలు సూచిస్తున్నాయి. శాస్త్రీయ దృక్పథం పెరగడంతో మూఢనమ్మకాల ప్రభావం కొన్ని ప్రాంతాల్లో 20% తగ్గింది.

ఈ అన్ని అంశాలు ఒకే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. సైన్స్ సమాజానికి సిద్ధాంతం కాదు. అది కొలిచేలా కనిపించే ఫలితాలను ఇచ్చే శక్తి. సంఖ్యల రూపంలో కనిపిస్తున్న ఈ మార్పులు మానవ జీవన ప్రమాణాలను మెరుగుపరిచిన ప్రత్యక్ష ఆధారాలు. సైన్స్‌లో పెట్టుబడి పెట్టడం అంటే భవిష్యత్తు భద్రతలో పెట్టుబడి పెట్టడమే. సమాజం శాస్త్రీయ దృక్పథాన్ని స్వీకరించినప్పుడే అభివృద్ధి దీర్ఘకాలికంగా కొనసాగుతుంది.

2.మానవ సమాజం అభివృద్ధి చెందాలంటే ఆలోచనా పరిపక్వత తప్పనిసరి. ఆ పరిపక్వతకు మూలాధారంగా నిలిచింది సైన్స్. ప్రకృతిని అర్థం చేసుకోవాలనే మానవ ప్రయత్నంలో పుట్టిన శాస్త్రీయ దృక్పథం కాలక్రమేణా జీవన విధానాన్నే మార్చేసింది. ఒకప్పుడు అనుభవాలపై ఆధారపడి నిర్ణయాలు తీసుకున్న సమాజం, ఇప్పుడు పరిశోధనల ఆధారంగా ముందుకు సాగుతోంది. సైన్స్ ప్రయోగశాలలకే పరిమితమైన జ్ఞానం కాదు. అది మన నిత్య జీవితంలో ప్రతి అడుగులో కనిపించే శక్తి. ఆహార వినియోగం, ఆరోగ్య సంరక్షణ, సమాచార మార్పిడి, వ్యవసాయ విధానాలు, అంతరిక్ష అన్వేషణ వంటి అన్ని రంగాల్లో సైన్స్ సమాజానికి దిశానిర్దేశకంగా మారింది.

20వ శతాబ్దం ప్రారంభంలో ప్రపంచ సగటు జీవిత కాలం 32 సంవత్సరాలు మాత్రమే ఉండేది. 2024 నాటికి అది 73 సంవత్సరాలకు చేరింది. ఈ పెరుగుదల వెనుక ప్రధానంగా వైద్య శాస్త్రం చేసిన కృషి ఉంది. టీకాల అభివృద్ధి మానవ చరిత్రలోనే అత్యంత ప్రభావవంతమైన మార్పుగా నిలిచింది. 1950కు ముందు ప్రతి 1000 జననాలకు 150 శిశు మరణాలు నమోదయ్యేవి. 2020 తర్వాత ఈ సంఖ్య 28కు తగ్గింది. ఈ గణాంకం ఒక్కటే సైన్స్ మానవ జీవితాన్ని ఎంతగా కాపాడిందో స్పష్టంగా చూపిస్తుంది.

ఒకప్పుడు అంటువ్యాధులు గ్రామాలు, పట్టణాలను శూన్యంగా మార్చేవి. 1980లో ప్రపంచవ్యాప్తంగా పోలియో కేసులు 350000గా నమోదయ్యాయి. 2023 నాటికి ఈ సంఖ్య 99% తగ్గింది. పరిశుభ్రతపై శాస్త్రీయ అవగాహన పెరగడం వల్ల ప్రజారోగ్య పరిస్థితులు మెరుగయ్యాయి. 1990 నుంచి 2020 మధ్య శుభ్రమైన తాగునీరు లభించిన జనాభా శాతం 76 నుంచి 90కు పెరిగింది. ఈ మార్పు వెనుక ఉన్న శక్తి శాస్త్రీయ ఆలోచన మాత్రమే.

వైద్య రంగంలో సాంకేతిక పురోగతి వ్యాధి నిర్ధారణలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. 1990కు ముందు క్యాన్సర్ ప్రారంభ దశలో గుర్తించే అవకాశం 25% మాత్రమే ఉండేది. 2022 నాటికి ఈ శాతం 70కు చేరింది. ఆధునిక స్కానింగ్ పద్ధతుల వల్ల చికిత్స ఫలితాలు మెరుగయ్యాయి. 2015 తర్వాత టెలిమెడిసిన్ వినియోగం గ్రామీణ ప్రాంతాల్లో 40% పెరిగింది. ఈ పరిణామం వైద్య సేవలు నగరాలకు మాత్రమే పరిమితమయ్యే పరిస్థితిని తగ్గించింది.

పర్యావరణ రంగంలో సైన్స్ పాత్ర మరింత కీలకంగా మారింది. 1880 నుంచి 2023 వరకు ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 1.2 డిగ్రీలు పెరిగింది. ఈ పెరుగుదల వాతావరణ అస్థిరతకు కారణమైంది. సముద్ర మట్టం ప్రతి దశాబ్దానికి 3.4 మిల్లీమీటర్లు పెరుగుతున్నట్లు శాస్త్రీయ అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ సమస్యలను గుర్తించడమే కాకుండా, పరిష్కార మార్గాలను సూచించడంలో కూడా సైన్స్ ముందుంది.

పునరుత్పాదక శక్తి అభివృద్ధి ఈ దిశగా ఒక కీలక మలుపు. 2010లో ప్రపంచ విద్యుత్ ఉత్పత్తిలో పునరుత్పాదక శక్తి వాటా 18% మాత్రమే ఉండేది. 2023 నాటికి ఇది 30%కు చేరింది. సౌర విద్యుత్ ఉత్పత్తి వ్యయం 2010 నుంచి 2022 మధ్య 80% తగ్గింది. ఈ మార్పు శక్తి ఉత్పత్తిని సామాన్య ప్రజలకు మరింత చేరువ చేసింది.

సాంకేతిక రంగంలో సైన్స్ ప్రభావం సంఖ్యల రూపంలో స్పష్టంగా కనిపిస్తుంది. 1995లో ప్రపంచ ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 16000000 మాత్రమే ఉండేది. 2024 నాటికి ఈ సంఖ్య 5200000000కు చేరింది. సమాచార ప్రసార వేగం అపూర్వంగా పెరిగింది. 5+ సాంకేతికత ద్వారా డేటా ప్రసార వేగం 4+తో పోలిస్తే 10 రెట్లు అధికంగా ఉంది. ఈ వేగం పరిశోధన రంగాన్ని మరింత చురుకుగా మార్చింది.

కృత్రిమ మేధస్సు వినియోగం పరిశోధన విధానాన్ని పూర్తిగా మార్చేసింది. డేటా విశ్లేషణలో 50% సమయం ఆదా అయినట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి. అంతరిక్ష పరిశోధనలో శాస్త్రీయ పురోగతి మానవ జ్ఞాన పరిధిని విస్తరించింది. 1969లో మానవుడు చంద్రునిపై అడుగు పెట్టాడు. 2023 నాటికి మంగళ గ్రహంపై 5 రోవర్లు శాస్త్రీయ సమాచారం సేకరిస్తున్నాయి.

ఆర్థిక రంగంలో సైన్స్ ఆధారిత అభివృద్ధి సమాజ నిర్మాణాన్నే మార్చింది. 2000 సంవత్సరంలో ప్రపంచ స్థూల దేశీయోత్పత్తిలో సాంకేతిక రంగం వాటా 8%గా ఉండేది. 2024 నాటికి ఇది 22%కు పెరిగింది. పరిశోధనాభివృద్ధిపై జిడిపిలో 2%కు పైగా ఖర్చు చేసే దేశాలు వేగవంతమైన ఆర్థిక వృద్ధిని నమోదు చేస్తున్నాయి. బయోటెక్నాలజీ రంగంలో 2010 నుంచి 2023 మధ్య 12000000 కొత్త ఉద్యోగాలు ఏర్పడ్డాయి.

వ్యవసాయ రంగంలో శాస్త్రీయ విధానాల వినియోగం ఆహార భద్రతను బలపరిచింది. 1960లో హెక్టారుకు సగటు ధాన్య దిగుబడి 1.4 టన్నులు మాత్రమే ఉండేది. 2022 నాటికి ఇది 4.5 టన్నులకు చేరింది. ప్రెసిషన్ వ్యవసాయం ద్వారా నీటి వినియోగం 30% తగ్గింది. వ్యాధి నిరోధక విత్తనాల వాడకం వల్ల పంట నష్టం 25% తగ్గింది. పోషక లోపంతో బాధపడే జనాభా శాతం 1990లో 23గా ఉండగా, 2020 నాటికి 9కు తగ్గింది.

విద్య రంగంలో సైన్స్ ఆధారిత సాంకేతికతలు అభ్యాస విధానాన్ని మార్చాయి. 2012లో ఆన్‌లైన్ విద్యలో పాల్గొన్న విద్యార్థుల సంఖ్య 30000000గా ఉండేది. 2024 నాటికి ఇది 220000000కు చేరింది. డిజిటల్ సాధనాల వినియోగం వల్ల అభ్యాస ఫలితాలు 35% మెరుగైనట్లు పరిశోధనలు సూచిస్తున్నాయి. శాస్త్రీయ దృక్పథం పెరగడంతో మూఢనమ్మకాల ప్రభావం కొన్ని ప్రాంతాల్లో 20% తగ్గింది.

ఈ సమగ్ర విశ్లేషణ ఒక విషయాన్ని స్పష్టంగా చెబుతోంది. సైన్స్ అనేది సిద్ధాంతం కాదు. అది కొలిచేలా కనిపించే ఫలితాలను అందించే శక్తి. సంఖ్యల రూపంలో కనిపిస్తున్న ఈ మార్పులు మానవ జీవన ప్రమాణాలను మెరుగుపరిచిన ప్రత్యక్ష ఆధారాలు. సైన్స్‌లో పెట్టుబడి పెట్టడం అంటే భవిష్యత్తు భద్రతలో పెట్టుబడి పెట్టడమే. సమాజం శాస్త్రీయ దృక్పథాన్ని స్వీకరించినప్పుడే అభివృద్ధి దీర్ఘకాలికంగా నిలుస్తుంది. నేషనల్ సైన్స్ డే సందర్భంలో ఈ అవగాహన ప్రతి పౌరునిలో బలపడాల్సిన అవసరం ఉంది.

# జూబ్లీహిల్స్ ఫ్లై ఓవర్ పనులు ప్రారంభం

**● ట్రాఫిక్ మళ్లింపు చేపట్టిన పోలీసులు, ● పనులు పరిశీలించిన సిపి సజ్జన్నార్**

**హైదరాబాద్,ఫిబ్రవరి27 వెలుతురు:**
బంజారాహిల్స్ రోడ్ నెంబర్-2లో పార్క్ హయత్ వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నిర్మాణ పనులని మేఘా నిర్మాణ సంస్థ ప్రారంభించింది. వంతెన నిర్మాణ పనులు ప్రారంభమైన ప్రాంతాన్ని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పరిశీలించారు. సీపీ సజ్జనార్‌తో పాటు ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు పరిశీలించారు. ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమైన సందర్భంగా శుక్రవారం నుంచి పలుమార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. ఇందులో భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టూ ఏడు్గ÷÷-లఓల్గ÷వర్లు, ఏడు అండర్ పాసుల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ రోజు పనులు మొదలయ్యాయని పేర్కొన్నారు. ఇవాళ నుంచి నిర్మాణ పనుల కారణంగా ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని సీపీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. ఇప్పటికే వాహనదారులకు పలు సూచనలు చేశామని అన్నారు. రెండు సంవత్సరాల్లో నిర్మాణ పనులు పూర్తి చేయాలని ప్లాన్ చేశామని తెలిపారు. నిర్మాణ సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎ÷-లాన్ చేశామని చెప్పుకొచ్చారు.్గ÷÷-లఓల్గ÷వర్ నిర్మాణ సమయంలో ప్రజలు సహకరించాలని కోరారు. వివిధ ప్రాంతాల్లో నిర్మాణ పనులు దశల వారీగా జరుగుతాయని



వెల్లడించారు. రాత్రి వేళ ఎక్కువగా పనులు చేయాలని నిర్మాణ సంస్థలను కోరామని అన్నారు. బేస్‌మెంట్ పూర్తి అయితే తర్వాత ట్రాఫిక్ ఆంక్షలు సవరించే అవకాశం ఉంటుందని తెలిపారు. 7 అండర్ పాసులు, 7్గ÷÷-ల ఓవర్లు అందుబాటులోకి వస్తే ఆయా రోడ్లు సిగ్నల్ ఫ్రీగా మారుతాయని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. బీఆర్ పార్కు చుట్టూ 7 ఫ్లై ఓవర్లు, ఏడు అండర్ పాసుల నిర్మాణం ప్రారంభమైందని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ తెలిపారు. ఈ సందర్భంగా జోయల్ డేవిస్ మాట్లాడుతూ నిర్మాణ పనులను దృష్టిలో ఉంచుకొని వాహనదారులకు ట్రాఫిక్ అడ్వైజరీ జారీ చేశామని అన్నారు. పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపు వెళ్లే వాహనాలు శ్రీనగర్ కాలనీ, ఇంద్రానగర్ బస్తీ మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వెళ్లాలని జోయల్ డేవిస్ సూచించారు. మాసబ్ ట్యాంక్ నుంచి కేబీఆర్ పార్కు మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వెళ్లే వాహనాలు రోడ్ నెంబర్- 45 మీదుగా వెళ్లాలని అన్నారు. రెండున్నర నెలలపాటు బంజారాహిల్స్ రోడ్ నెంబర్-2లో పిల్లర్స్ పనులు కొనసాగుతాయిని వివరించారు. రెండున్నర నెలలపాటు కొంత ట్రాఫిక్ సమస్య ఉంటుందని.. పరిస్థితులను బట్టి ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని వెల్లడించారు. పీక్ అవర్స్‌లో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని తెలిపారు. నిర్మాణ పనులు ప్రారంభమైనందున వాహనదారులు పోలీసులకు సహకరించాలని జోయల్ డేవిస్ కోరారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com